# లోకానికి నేనే వెలుగు



## క్రీస్తు తత్త్వం - సువార్తా సత్యం

సంపుటి - 42 జనవరి - మార్చి 2019 సంచిక - 1

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.

## సంపాదక వర్గం

ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్
ఫాదర్ కొమ్మారెడ్డి లూర్దు మర్రెడ్డి
ఫాదర్ పిల్లి అంతోని దాస్
ఫాదర్ దాసి సురేష్ కుమార్

## గురువిద్యార్థుల బృందం

బ్రదర్ కత్తుల సునీల్ బాబు
బ్రదర్ అల్లం సాగర్ మనోజ్ కుమార్
బ్రదర్ మానూరి మార్కో
బ్రదర్ కల్లేపల్లి యేసుబాబు
బ్రదర్ సిగినం ప్రకాశ్
బ్రదర్ యానాద్రి బాలయేసు
బ్రదర్ కొప్పర డేవిడ్
బ్రదర్ గోన పీటర్
బ్రదర్ కంకిపాటి అనిల్

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ. 100/- యం.ఓ., డి.డి..ల ద్వారా St. John’s Regional Seminary Society, Hyderabad పేరున పంపించి మమ్మల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్ :

**St. John’s Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013.
Ph : 040-27201427, 27200370, Fax : 27209505
e-mail : stjohnshyd2@gmail.com

Printed at : holycrossprinters 9848145417

# లోకానికి నేనే వెలుగు

సంపుటి-42 జనవరి - మార్చి 2019 సంచిక-1

## క్రీస్తుతత్త్వం - సువార్తా సత్యం

**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**
**ప్రధాన సంపాదకులు**

**ఫాదర్ పిల్లి అంతోని దాస్**
**సంచిక సంపాదకులు**

భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ : 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
website : stjohnseminaryhyd.org

# విషయసూచిక


**సంపాదకీయం**

**మొదటి అధ్యాయము: క్రీస్తుతత్త్వం - స్వీయ అవగాహనం ................. 09**

1. తండ్రితో తన బాంధవ్యం - యేసుని స్వీయ అవగాహన ............. 11
2. తన రక్షణకార్యము - యేసుని స్వీయ అవగాహన..................... 13
3. శ్రీసభ ఆవశ్యకత - యేసుని స్వీయ అవగాహన...................... 16
4. రక్షణార్థం తన స్వీయ సమర్పణం - యేసుని స్వీయ అవగాహన......... 19

**రెండవ అధ్యాయము: క్రీస్తుతత్త్వం - సువార్తాసత్యం ....................... 22**

1. సువార్తా సత్యం - దాని ప్రబోధం.................................... 23
2. యేసుని ఆలోచనా సరళి - దాని ప్రభావం ........................... 27
3. యేసుని అంతిమ లక్ష్యం - దాని పర్యవసానం........................ 42

**మూడవ అధ్యాయము: క్రీస్తుతత్త్వం - క్రైస్తవత్వం ......................... 61**

1. సంస్కృతితో - విశ్వాస సంభాషణ ..................................... 61
2. క్రీస్తుశాస్త్రం - మూడు సవాళ్లు......................................... 62
3. క్రీస్తుశాస్త్రం - గ్రీకు తర్కశాస్త్ర సవాళ్లు................................ 63
4. క్రీస్తుశాస్త్రం - మూడు మతవిరోధ సిద్ధాంతాలు....................... 64
5. క్రీస్తుశాస్త్ర క్రమము - మొదటి అధ్యయనము ......................... 65
6. అలెగ్జాండ్రియా - క్రీస్తుశాస్త్రము ......................................... 71
7. అంతియోకియా - క్రీస్తుశాస్త్రము......................................... 77
8. ఎఫెసులో మొదటిసభ ....................................................... 81
9. చాల్సెడన్ మొదటి మహాసభ .............................................. 83
10. రెండవ కాన్‌స్టంట్‌నోపుల్ సభ ........................................... 89
11. మూడవ కాన్‌స్టంట్‌నోపుల్ సభ ........................................... 90
12. సంగ్రహమైన ముగింపు ...................................................... 92

# సంపాదకీయం

క్రీస్తుశాస్త్రము – నజరేయుడైన యేసు దేవుని క్రీస్తుగా అవతరించి మానవ రక్షణార్థం ఆయన పలికిన మాటను, ఆయన చూపిన బాటను, మానవజీవితంపై వాటి ప్రభావమును తెలియజేస్తుంది. యేసుక్రీస్తు జననం–జీవితం, అయన వ్యక్తిత్వం–మనస్తత్వం, అయన మాటలు–క్రియలు, అయన ఆలోచనలు–ఆచరణీయ సూత్రాలు – వీటిగురించి చేయు విశ్వాసధ్యానమే, శాస్త్రీయ అధ్యయనమే క్రీస్తుశాస్త్రము. ఒక్కమాటలో చెప్పాలంటే, అగోచరమైన క్రీస్తునితత్త్వమును ఒక క్రమపద్ధతిలో, శాస్త్రీయపరంగా, చారిత్రక ఆధారాలతో బోధించు ఒక విశ్వాసపాఠమే – క్రిస్టోలజీ లేదా క్రీస్తుశాస్త్రము.

ఈ అధ్యయన ప్రక్రియలో యేసుని గురించిన అనేక ప్రశ్నలకు సమాధానం అన్వేషింపబడుతుంది. క్రీస్తు ఎవరు? అయన కర్తవ్యంఏంటి? అయన దైవస్వభావము మానవ స్వభావముల మర్మం ఏంటి? అయన ఏకకాలంలో 'ఆద్యంతములు లేని ప్రభువుగాను', 'కాలగర్భంలో జీవించిన మానవునిగాను' ఎలా ఉండగలడు, ఇది పరస్పర విరుద్ధమైన విషయం కాదా? తనను విశ్వసించిన వారిపై ఆయన ప్రభావం ఏంటి? ఆయనను విశ్వసింపని వారి సంగతి ఏంటి? క్రీస్తుని దేవుని కుమారుడు అని పిలవడంలో అంతరార్థం ఏంటి? నిజముగా దేవుడు మానవునిగా మారగలడా? మానవాళిపై, సృష్టిసమస్తంపై ప్రభావం చూపుతున్న అయన రక్షణ కార్య విశ్వజనీన సారంశం ఏంటి? క్రీస్తుశాస్త్ర అధ్యయనంలో భాషాపరమైన, తర్కపరమైన, చారిత్రాత్మక పరమైన, వేదాంతపరమైన సమస్యలు వాటి ఫలితాలు ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానము ఈ 'క్రీస్తుశాస్త్రం' లో దొరుకుతుంది.

## 'యేసుక్రీస్తు' నామము

యేసు క్రీస్తు నామములోనే క్రీస్తుశాస్త్రము గురించిన అన్ని అంశాలు నిగుప్తమై ఉన్నాయి. ఇది కేవలం 'పిలువబడు' నామము కాదు. ఇది ఒక 'ప్రకటింపబడు' నామము. 'వ్యకిగత అనుభవము – విశ్వాస సాక్షము – సువార్తా ప్రభోదము' అను త్రివిధ కర్తవ్యము ద్వారా ప్రపంచానికి 'ప్రకటింపబడు' నామము – యేసు క్రీస్తునామము. 'నజరేయుడైన యేసు' అను వ్యక్తి ఒక ఊహ కాదు, ఒక కల్పితకథ కాదు. ఆ వ్యక్తి ఒక 'చారిత్రాత్మక సత్యం': అయన ఒక యూదునిగా క్రీస్తు పూర్వము 3వ సంవత్సరంలో జన్మించి, క్రీస్తు శకము 30వ సంవత్సరంలో సిలువమరణమును పొందిన ఒక వ్యక్తి. ఇది వాస్తవం. ఇది యధార్ధంగా చోటుచేసుకున్న సంఘటన. అందువలన, యేసుక్రీస్తు అనబడు నామము – ఒక చరిత్రను మరియు ఒక విశ్వాసాన్ని – తనలో ఇమిడింపజేసుకున్న ఒక పవిత్ర నామము, ఒక ప్రభావిత నామము. అందుకే, చరిత్రలేని క్రీస్తుశాస్త్రము ఒక కల్పితకథ అవుతుంది, క్రీస్తులేని యేసుశాస్త్రము విశ్వాసలోపంగా మిగిలిపోతుంది. అందుకే క్రీస్తుశాస్త్రానికి – చరిత్ర, విశ్వాసం – రెండూ మూల స్తంభాలు.

## క్రీస్తుశాస్త్రము ఎందుకు?

నజరేయుడైన యేసు ఒక చారిత్రాత్మక వ్యక్తిగా అనేకమందిని ప్రేరేపించాడు, అనేకమందిని కదిలించాడు, అనేకమందిని ప్రశ్నించాడు. విశ్వాసమా? విశ్వాసరాహిత్యమా? ఆయనతో ఉండడమా? ఆయనను వీడిపోవడమా? అనేకమంది జీవితాలను ప్రభావితం చేసి – ఆయనకు అనుకూలురుగా లేదా ప్రతికూలురుగా నిలబెట్టాడు. ఆయనకు సంభందించిన అనేక విషయాలు వినుటకు వింపుగానో లేదా కర్ణకఠోరముగానో మానవునిలో ప్రేరకమును కలిగిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో క్రీస్తుని గురించి తెలుసుకోవడం, ఆ జ్ఞానమునుబట్టి ఆయనను అనుసరించాలా వద్దా అని నిర్ణయించుకోవడం మానవుని తక్షణ కర్తవ్యం. అయన జీవిత విశేషాలు లోకమంతటా ప్రబోధింపబడుతున్నాయి. వాటి రక్షణ ప్రసాదిత అనుగ్రహాలను అనేకమంది చవిచూస్తున్నారు. ఆయనను తెలుసుకోడానికి అనేకమంది ఆసక్తి చూపుతున్నారు. ప్రపంచాన్ని ప్రభావితం

చేసిన ఆయన పాస్కాపరమరహస్యాన్ని అసంఖ్యాకప్రజలు విశ్వసిస్తున్నారు. అంతేకాదు, ఆ విశ్వాసం కొరకు 'ప్రాణాన్ని సహితం' అర్పిస్తున్నారు. అందువలన, క్రీస్తుశాస్త్రము దాని అధ్యయనం ఒక తప్పనిసరి అనుదినపాఠముగా మారిపోయింది.

**క్రీస్తు – శ్రీసభ ప్రబోధము:**

క్రీస్తుశాస్త్రమును పరిశీలించాలంటే కేవలం పరిశుద్ధగ్రంథ అధ్యయనం సరిపోదు. యేసు శిష్యులను ఎన్నుకున్నాడు. వారిని శ్రీసభ – ఒక సంఘంగా – లేదా ఆధ్యాత్మికభవనంగా – తన పవిత్రదేహంగా స్థిరపరచాడు. వారి విశ్వాస ప్రకటనము ద్వారానే క్రీస్తుజీవిత సంగ్రహం లోకానికి అందించబడింది. కావున, శిష్యుల ఆలోచనలు, వారి పవిత్ర జీవనము, వారి విశ్వాస ప్రబోధమును అర్థం చేసుకోవాలి. క్రీస్తుని ప్రకటించడానికి వారిని సిద్ధము చేసిన పరిస్థితులు, వారు జీవించిన కాలంలోని సాంఘీక, చారిత్రక స్థితిగతులు, ఆదరణ నిరాకరణల నడుమ వారు చేసిన ప్రాణత్యాగాలు, 'క్రీస్తు అను వ్యక్తి' గురించి వారు సాక్షమిచ్చిన విశ్వాసము – వీటినన్నిటిని పరిగణలోనికి తీసుకుంటేనే 'యేసుక్రీస్తు' ఎవరో మనకు అర్థం అవుతాడు. ఒక మాట ద్వారా వ్యాప్తిచెందిన శిష్యుల ప్రబోధము కొంతకాలానికి ఒక సువార్తగా లిఖించబడి తర్వాతి తరాలకు అందించబడినది. దానిని ఆదిశ్రీసభ బహుశ్రద్ధతో 'భద్రపరచి' సురక్షితంగా తదుపరి తరానికి సంక్రమింపజేయడంలో 'శ్రీసభ సాంప్రదాయం' ప్రధాన పాత్ర పోషించినది. వివిధ ప్రాంతాలలో, పలువిధాల సంస్కృతులలో ఈ క్రీస్తు జీవితాన్ని అందించుటలో ఎదురైన సమస్యలు, సవాళ్లు, వాటిని శ్రీసభ 'విశ్వాసఅధ్యయనంతో' ఎదుర్కొని, 'నిజమైన క్రీస్తును' – ఆయన రక్షణ సందేశమును ప్రపంచ జాతులకు అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో క్రీస్తుశాస్త్రము వేదాంత శాస్త్రజ్ఞుల నిరంతర కృషిద్వారా, వారి నిర్మలమైన అన్వేషణద్వారా, వివిధ కోణాలలో పరిశీలింపబడి నేడు ఒక 'పవిత్రశాస్త్రం' గా మన హస్తాలలోకి వచ్చింది.

**మన భాగ్యము:** పవిత్రగ్రంథం ద్వారా, శ్రీసభ సాంప్రదాయం ద్వారా మనం 'క్రీస్తుని' పొందియున్నాము.

**మన బాధ్యత:** ఈ క్రీస్తుశాస్త్రాన్ని పరిపూర్ణంగా విశ్వసించాలి. అవిచ్ఛిన్నం కావించే అనేక అవిశ్వాస శక్తులనుండి దానిని మనం కాపాడుకోవాలి. పొందిన రక్షణ బహుమానమైన క్రీస్తుశాస్త్రమును రానున్న తరానికి అందించాలి.

ఈ బాధ్యతను గుర్తెరుగుదాం. మన గురుతర బాధ్యతను నిర్వహించుదాం. ఈ బాధ్యతను ఈ 'క్రీస్తుశాస్త్రము' ను పఠించి, పాటించి, ప్రకటించడంద్వారా పరిపూర్తి చేద్దాం.

క్రీస్తుకు సంబంధించిన ఈ అధ్యయనమును రెండు భాగాలుగా విభజించి రెండు సంచికలలో పొందుపరచుటకు ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుత సంచికలో "క్రీస్తుతత్త్వం – సువార్తాసత్యం" అను అధ్యయనమును అందిస్తున్నాం. రెండవ సంచికలో "క్రీస్తు కార్యం మానవ రక్షణ కారణం" అను అధ్యయనమును అందిస్తున్నాం.

**ఈ అధ్యయనంలో భాగంగా ఈ క్రింది విషయాలను పరిశీలిద్దాం:**
మొదటి అధ్యాయం: క్రీస్తుతత్త్వం – స్వీయ అవగాహనం
రెండవ అధ్యాయం: క్రీస్తుతత్త్వం – సువార్తసత్యం
మూడవ అధ్యాయం: క్రీస్తుతత్త్వం – క్రైస్తవత్వం

ఈ సంచికను సిద్ధం చేయడానికి తమ అమూల్యమైన అనువాదములతో సహకరించిన ద్వితీయ సంవత్సరపు గురువిద్యార్థులకు కృతజ్ఞతలు. అనువాద క్రమములో చోటుచేసుకున్న పొరపాట్లను అర్థం చేసుకొనగలరు. ఈ సంచికలోని అనేక విశ్వాస అంశాలను అధ్యయనం చేయడం ద్వారా చదువరులు క్రీస్తుని జ్ఞానమును ఆర్జించి ఆధ్యాత్మిక మేలులను, పురోగతిని అందుకొనగలరని ఆశిస్తున్నాము.

ప్రేమతో, ప్రార్థనతో..
**ఫాదర్ పిల్లి అంతోని దాస్**
సంచిక సంపాదకులు

మొదటి అధ్యాయము

# క్రీస్తుతత్త్వం - స్వీయ అవగాహనం

**(తన గురించి, తన కర్తవ్యం గురించి క్రీస్తుని స్వీయ జ్ఞానం)**

**- ఫాదర్ పిల్లి అంతోని దాస్**



సువార్తలు యేసు మాటలు, క్రియలు అయన సిలువ మరణం ఉత్థానం గురించి ప్రస్తావించాయి. నూతన నిబంధనలోని ఇతర గ్రంధాలు, వివిధ లేఖలు యేసుని రక్షణ కార్యమును గురించి అపోస్తులుల ప్రబోధమును పొందుపరచాయి. ఈ విధంగా యేసుని ఉనికిని, అయన ప్రేషిత కార్యమును మనం గ్రహించగలుగుతున్నాము. 'యేసు రక్షకుడని, అయన ప్రతి మాటలో, క్రియలో దైవ ప్రేమతో కూడిన విమోచన ఇమిడియుంది' అను శిష్యుల సాక్షము క్రైస్తవ జీవితానికి పునాది. ఆ తదుపరి తరములలో యేసుని స్వభావతీరు తెన్నులను - ప్రత్యేక విధంగా అయన దైవ మానవ స్వభావములను సంపూర్ణంగా కలిగియున్నాడు అను సత్యమును - అనేక వేదాంత పండితులు పరిశోధించి, పరిశీలించి శ్రీసభ సాంప్రదాయము ద్వారా బహిరంగపరచారు. ఆధునిక మరియు ప్రస్తుత ప్రపంచంలో యేసుక్రీస్తు పాత్రను, ప్రభావమును, ఇతర మతాలతో పోలికాతీతమైన ఆయన రక్షణ క్రియను, అసంఖ్యాకులను కదిలించి నడిపించిన అయన వ్యక్తిత్వ కర్తవ్య లక్షణములను, ఆయన రక్షణలోని సార్వజనీన సూత్రమును నేటి శ్రీసభ తన ప్రబోధంలో ఎప్పటికప్పుడు సజీవంగా అందిస్తూనే ఉంది. దీని మూలముగా 'యేసుక్రీస్తు శాస్త్రము' ఒక సమగ్ర స్థాయిని చేరుకుంది.

యేసు గురించి ఇతరులు బోధించినవి, అన్వేషించి ప్రకటించినవి ఒక ఎత్తు అయితే, అసలు క్రీస్తు తనను తాను ఎలా ఎరిగియున్నాడు, తన కర్తవ్యం యెడల ఎటువంటి జ్ఞానం కలిగియున్నాడు అని తెలుసుకోవడం 'క్రీస్తుశాస్త్రం' లో అంతర్లీనంగా ప్రవహించే ఒక ప్రధానపాయ. అనగా క్రీస్తుని ఆంతరంగిక స్వభావమును అర్థం చేసుకోవడం, యేసుక్రీస్తుని 'గోప్య గుణములను' వెలికితీయడం ఎంతో ఆవశ్యకతతో నిండిన అంశం. ఎందుకన, అందరూ విశ్వసించే ఒక రక్షకుడు – యేసుక్రీస్తు – తన గురించి తాను సంపూర్ణ తెలివిని కలిగియుండకపోతే, తన కర్తవ్యం గురించి తాను పరిపూర్ణంగా యెరిగియుండక పోతే – తాను ఎవరు, తన పని ఏంటి, తన గమ్యం ఏంటి అను స్వీయ జ్ఞానము ఆయనలో లోపిస్తే, ఆయన సమస్త రక్షణకార్య పరమార్థము, ప్రభావము, ప్రతిఫలము కేవలం ప్రశ్నలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. "క్రీస్తుని స్వీయ అవగాహన" క్షుణ్ణంగా అధ్యయనం చేయడం ఒక ఉత్తమమైన, ఉన్నతమైన అవసరం. ఈ అవసరత అధికంగా గోచరమవుతున్న ఈ తరుణంలో పలువిధములైన చరిత్రకారుల, తత్వవేత్తల, వేదాంతశాస్త్రజ్ఞుల పరిశోధనలను పరిగణలోనికి తీసుకొని క్రీస్తుని ఉనికికి, పనికి ప్రచార రథంగా ప్రభవిస్తున్న శ్రీసభ 'తన గురించి తన పని గురించి క్రీస్తుని స్వీయ అవగాహన' అను అంశమును లోతుగా అర్థం చేసుకొని, అందులోని సత్యమును ప్రకటించడానికి సిద్ధపడింది. దాని సానుకూల ఫలితమే ఈ పత్రము (*International Theological Commission*, 1985 – on "The Consciousness of Christ Concerning Himself and His Mission"). ఈ పత్రములోని ముఖ్యమైన అంశాలను క్లుప్తంగా అందించుటకు మాత్రమే నేను ప్రయత్నిస్తున్నాను.

**ఈ పత్రములో నాలుగు సూత్రాలు పొందుపరచబడి యున్నాయి:**

1. తన తండ్రితో తనకు ఉన్న పుత్రబాంధవ్యాన్ని యేసు స్వయంగా ఎరిగియున్నాడు
2. తన ప్రేషిత కార్య ఉద్దేశ్యమును స్వయంగా ఎరిగియున్నాడు
3. తన రక్షణకార్యమును ప్రకటించుటకు ఒక బృందము – ఒక సంఘము – అవసరమై ఉందని యేసు స్వయంగా ఎరిగియున్నాడు
4. లోక రక్షణార్థం తనను తాను సమర్పించుకోవాలని యేసు స్వయంగా ఎరిగియున్నాడు

యేసు తన వ్యక్తిగత కార్యము గురించి తానే స్వయంగా కొన్ని ప్రకటనలు చేయడం సువార్తలో కనిపిస్తుంది. క్రీస్తుని గురించి విశ్వాసమును పెంపొందించుకోడానికి పైన పేర్కొనబడిన యేసుని స్వీయ ప్రకటనలలోని నాలుగు సూత్రములు ఉపయోగపడతాయి. వీటిని అర్ధం చేసుకోడానికి త్రివిధ స్థాయి పరిశోధన జరుగుతుంది. మొదటిది: అపోస్తులుల ప్రబోధము యేసుని స్వీయ ప్రకటన గురించి యేమని చెబుతుంది. రెండవది: సారూప్యసువార్తలు యేసుని స్వీయ అవగాహన గురించి యేమని చెబుతున్నాయి. మూడవది: నాలుగవ సువార్త అనగా యోహాను సువార్త యేసుని స్వీయ పరిజ్ఞానంగురించి యేమని బోధిస్తుంది. దీని ద్వారా యేసు తన మానవత్వంలో తన గురించి తాను ఎటువంటి 'జ్ఞానము'ను కలిగియున్నాడో అవగతం అవుతుంది.

**1. తండ్రితో తన బాంధవ్యం – యేసుని స్వీయ అవగాహన**

తండ్రితో తనకు గల పుత్ర బంధమునకు సంబంధించిన జ్ఞానమును యేసు కలిగియున్నాడని యేసుని జీవితం తెలియజేస్తుంది. అయన పలుకులు, ప్రవర్తన – అందులో కనిపించే అయన 'సేవాతత్వం' – ప్రవక్తలకు మించిన ఒక అధికారికతను ఆధిపత్యమును, అయన 'దేవునికి చెందిన' స్థాయిని సూచిస్తున్నాయి. ఈ ప్రత్యేకమైన అధికారమును యేసు 'తన తండ్రిగా' పిలుచుకునే దేవునితో తనకుగల బంధమునుండి పొందుతున్నాడు. తాను 'తండ్రి కుమారుడు', కాబట్టి స్వయంగా తాను దేవుడు అను ఒక స్వీయ అవగాహన కలిగియున్నాడు.

పాస్కానంతర అపోస్తోలిక బోధనలో 'యేసు దేవుని కుమారుడు' అని ప్రకటింపబడింది. ఇది తొలి శ్రీసభలోనే కనిపించే సత్యము. 'కెరిగ్మా' లేదా విశ్వాసప్రమాణంలో మరియు కీర్తనలలో (రోమీ 1:3 నుండి ఫిలిప్పీ 2:6 నుండి) ఈ సత్యము ఒక అతిప్రాముఖ్య ప్రబోధముగా కనిపిస్తుంది. పునీత పౌలు తన ప్రభోదననంతా "తన కుమారుని గురించి దేవుని సువార్త" అని సంబోధిస్తున్నాడు (రోమీ 1:3,9, 2 కోరింతీ 1:19, గలతీ 1:16). యేసు గురించి 'పంపబడినవాడు' అను వాక్యములలోని అర్ధం ఇదే: "దేవుడు తన కుమారుని పంపెను" (రోమీ 8:3, గలతీ 4:4). యేసుని గురించి ఈ 'దైవపుత్రత్వము' అపోస్తులుల ప్రభోదనలో

ఒక ప్రధాన అంశం. ఈ పుత్రత్వం 'సిలువ మరణం – పునరుత్థానము'లో, యేసుని 'అబ్బా' అను తన తండ్రితోగల సంబంధంలో కనిపిస్తుంది.

ఈనాడు క్రైస్తవ వాడుకలో కనిపించే 'తండ్రి' అని దేవుని పిలిచే పిలుపు, ఆనాడు యేసుతోనే ఆరంభం అయ్యింది. యేసుని గురించి చేసే ఒక చారిత్రక–విమర్శనాత్మక అధ్యయనంలో ఈ 'దైవ పుత్రత్వ ప్రస్తావన' ప్రధాన పాత్ర పోషిస్తుంది. యేసు దేవుని 'తండ్రి' అని, 'నా తండ్రి' అని సాధారణ భాషలో సంబోధించడం మాత్రమే కాదు, అంతకు మించి తన ప్రార్ధనలలో దేవుని 'అబ్బా' అని పిలుస్తున్నాడు (మార్కు 14:36, రోమీ 8:15, గలతీ 4:6). ఇది ఒక నూతన ఒరవడి. తన ప్రార్ధనలోను (మత్తయి 11:25), తన శిష్యులకు ప్రార్థించుటను నేర్పడంలోనూ (లూకా 11:2) యేసు "నా తండ్రి", "మీ తండ్రి" అంటూ ఒక వ్యత్యాసమును చూపించడంలో ఈ పుత్రత్వం లోని గాఢత దాగియుంది. ఇది కుమారునికి తండ్రికి మధ్య గల ఒక ప్రత్యేకమైన, నిర్దిష్టమైన, ఎవరికిని ఆపాదించలేని ఒక 'బాంధవ్య లక్షణమును' సూచిస్తుంది. తండ్రితో తనకు గల బంధమును తన మాటలలో వ్యక్తపరచక పూర్వమే 'తండ్రితో తనకున్న సన్నిహిత సంబంధం గురించి యేసు ఎరిగి యున్నాడు. ఇది అయన 'దైవాధికారము' లోను, అయన 'దైవరాజ్య కార్యము' లోను అయన స్వీయ అవగాహన కలిగియున్నాడు అనడానికి నిదర్శనం. తనను తాను తండ్రికి 'కుమారుని' గా పిలుచుకొని (మార్కు 12:6బీ 13:22), తనకు 'దేవుడు నిజముగా' తెలుసు అని పలకడంలో, తానే దేవుని సంకల్పమునకు ప్రత్యక్షరూపము అని ప్రకటించడంలో ఈ 'పుత్రబాంధవ్యము' స్పష్టముగా బోధపడుతుంది.

ఈ స్వీయ అవగాహనా శక్తితోనే యేసు, దేవునికే చెందిన ఒక అధికారముతో మాట్లాడుతున్నాడు, తన క్రియలు చేస్తున్నాడు. మానవుని రక్షణ తాను యేసుతో కలిగిన బంధముపై ఆధారపడియుంది (లూకా 12:8, మార్కు 8:38, మత్తయి 10:32). ఈ అవగాహనతోనే యేసు తన శిష్యులను పిలుస్తున్నాడు (మార్కు 1:17). ఆయనను అనుసరించడం అంటే స్వంత తల్లిదండ్రులకంటే అధికంగా ఆయనను ప్రేమించడం (మత్తయి 10:37), ఈ భౌతికపరమైన ఆశలకంటే

ఆయనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం (మార్కు 10:29), అయన కొరకు మరణించదానికి సిద్ధంగా ఉండడం (మార్కు 8:35). యేసు తాను ఒక మహోన్నత ధర్మశాస్త్రబోధకునిగా ప్రభోదిస్తున్నాడు (మత్తయి 5:22-28), ఈ విధంగా ప్రవక్తలను, రాజులను అయన మించిపోతున్నాడు (మత్తయి 12:41-42). అయన ఒక్కడే బోధకుడు (మత్తయి 23:8). అయన మాట తప్ప అంతయూ గతించిపోతుంది (మార్కు 13:31).

యోహాను సువార్త మాత్రం యేసు ప్రదర్శించిన ఈ దైవీక అధికారమునకు గల మూలాలను బహిర్గతం చేస్తుంది: "నా తండ్రి నా యందును, నేను నా తండ్రి యందును ఉన్నాము" (యోహాను 10:38), "నా తండ్రియు నేనును ఏకమై ఉన్నాము" (యోహాను 10:30). "నేను" అని ఒక పరమోన్నత ధర్మశాస్త్రబోధకునిగా మాట్లాడుతూ, క్రియలు చేస్తున్నవాడు, "నేను" అని పలికిన యావే ప్రభువు (నిర్గమ 3:14) - ఇద్దరూ ఒకటే.

చారిత్రక కోణంలో చూసినప్పటికీ, తొలి అపోస్తోలిక బోధన నుండి యేసు దేవుని కుమారునిగా బోధింపబడిన సత్యము యేసుని స్వీయ అవగాహనమీద ఆధారపడి యుంది అని చెప్పడానికి హేతువులు మనకు కనిపిస్తాయి.

**2. తన రక్షణ కార్యము - యేసుని స్వీయ అవగాహన**

యేసు తన ప్రేషితకార్య లక్ష్యమును ఎరిగియున్నాడు. దేవుని రాజ్యమును ప్రకటించాలని, ఆ రాజ్యమును తనలోనే ప్రత్యక్షపరచాలని, దానిని తన పలుకులలో, పనులలో ప్రదర్శితం చేయాలని, ఈ విధంగా ఈ ప్రపంచం దేవునితో సఖ్యతపొంది, నూత్నీకరించబడాలని - యేసు స్వయంగా ఎరిగియున్నాడు. అందుకొరకే ఆయన తండ్రి సంకల్పమును స్వేచ్ఛతో అంగీకరిస్తున్నాడు: మానవాళి రక్షణార్థం తన ప్రాణమును సమర్పించడం. 'సేవించి' అనేకమంది కొరకు తన జీవితమును ధారపోయడానికి (మార్కు 14:24) తన తండ్రి తనను పంపియున్నాడని యేసు ఎరిగియున్నాడు.

అపోస్తోలిక ప్రబోధంలో ఈ యేసుని 'దైవపుత్రత్వము' రక్షణ సారంశమును కలిగియుంది, దానితో ముడిపడియుంది. క్రీస్తు పంపబడడం, మానవ శరీరంలో

అయన ప్రవేశం (రోమీ 8:3), ధర్మశాస్త్రము ప్రకారము అయన ఇలలో జన్మించడం (గలతీ 4:4), అయన తనను తాను సంపూర్ణ విధేయతతో తగ్గించుకొనడం (ఫిలిప్పీ 2:7) – ఇవన్నీ మనలను ఉన్నతులనుగా చేయుటకొరకే. ఇవన్నీ మనలను నీతిమంతులుగా చేయుటకే (2 కొరింతీ 5:21), మనలను భాగ్యవంతులను చేయుటకొరకే (2 కొరింతీ 8:9), అత్మద్వారా మనలను దైవబిడ్డలుగా చేయుటకొరకే (రోమీ 8:15 నుండి, గలతీ 4:5 నుండి, హెబ్రీ 2:10). విశ్వాసం ద్వార మనకు అందించబడిన ఈ 'దైవ పుత్రత్వము' క్రైస్తవులు చేయు ప్రార్ధనలో దేవుని 'తండ్రి' అని సంబోధించడంలో స్పష్టమవుతుంది, ఇది యేసుని తన దైవపుత్రత్వ అవగాహనను తేటతెల్లం చేస్తుంది. ఈ స్వీయ అవగాహన యేసు కలిగియున్నాడని విశ్వసించక పోతే, ఇక క్రీస్తు శాస్త్రము, రక్షణ శాస్త్రము నిరాధార అంశాలుగా మిగిలిపోతాయి. ఇది ఎరిగిన అపోస్తులులు తమ తొలి ప్రసంగం నుండే యేసు ఇటువంటి స్వీయ తెలివిని కలిగియున్నాడని బోధించారు.

దేవునితో తనకు గల 'పుత్రబాంధవ్యము'ను యేసు ఎరిగియున్నాడు అనునదే అయన రక్షణకార్యమునకు ఒక ఆధారము, పునాది. అయన స్వీయ అవగాహన నుండి ప్రేషిత కార్యము పుట్టింది. సారూప్య సువార్తలలో మనకు ఈ రక్షణకార్య బీజములు కనిపిస్తాయి: దేవుని రాజ్యపు సువార్తను గురించి ప్రకటించుటకు తాను వచ్చియున్నాడని యేసు ఎరిగియున్నాడు (లూకా 4:43, మత్తయి 15:24). ఇందుకొరకే అయన అరుదెంచియున్నాడు (మార్కు 1:38). తన మాటల ద్వారా క్రియల ద్వారా యేసు తాను వచ్చిన ఉద్దేశ్యం ఏమిటో తెలియజేస్తున్నాడు: పాపులను పిలుచుటకు (మార్కు 2:17), తప్పిపోయిన దానిని వెదకి రక్షించుటకు (లూకా 10:16), ధర్మశాస్త్రమును రద్దు చేయుటకు కాదు, పరిపూర్తి చేయుటకు (మత్తయి 5:17), విభజనల కత్తిని తెచ్చుటకు (మత్తయి 10:34), భూమిని నిప్పుతో రగిలించుటకు (లూకా 12:49). సేవింపబడుటకు కాదు, సేవించుటకు మరియు తన ప్రాణమును అనేకుల కొరకు ధారపోయుటకు (మార్కు 10:45) వచ్చియున్నాడని తాను స్వయముగా ఎరిగియున్నాడు.

యేసుని రాక దేవునినుండి ఆవిర్భవించింది. యోహాను సువార్తలో ఈ 'ప్రేషిత క్రీస్తు శాస్త్రము' కనిపిస్తుంది, అందులో సారూప్య సువార్తలను మించిన 'తన ప్రేషిత కార్యము గురించి' క్రీస్తు స్వీయ అవగాహన గోచరమవుతుంది. తాను

తండ్రి నుండి వచ్చియున్నాడని యేసు ఎరిగియున్నాడు (యోహాను 5:43, 8:12, 16:28). అయన పొందిన ప్రేషిత కార్యము ఇతరులెవరో ఆయనపై బలవంతంగా మోపిన భారం కాదు. అది అయన తండ్రి ఆయనకు ఇచ్చిన ఒక బాధ్యత. అది అయన ఆంతరంగిక జీవితమునకు సంబంధించినది. అది అయన జీవిత లక్ష్యము. అది అయన జీవితము (యోహాను 6:7). అది అయన ఆహారము (యోహాను 4:34), అది తప్ప ఆయనకు మరొకటి అవసరం లేదు (యోహాను 5:30). తండ్రి చిత్తముతో అయన చిత్తము నిండియుంది (యోహాను 6:38). అయన మాటలు ఆయనవి కావు, తండ్రివి (యోహాను 3:34, 12:49). అయన క్రియలు కూడా తండ్రివే (యోహాను 9:4). అందుమూలముననే అయన బలముగా చెప్పగలడు: నన్ను చూచినవాడు నా తండ్రిని చూచియున్నాడు (యోహాను 14:9). ఈ సత్యమును యేసు ఎరిగియున్నాడు. ఇవన్ని అయన స్వీయ అవగాహనలో భాగమే. ఈ ప్రేషితకార్యపు ఆనవాళ్ళు దేవునిలో ఉన్నాయి, అక్కడ నుండే జనించాయి, ఇది ఎరిగిన యేసు అందుకే అంటాడు: 'నేను దేవుని నుండి వచ్చాను' (యోహాను 8:42). అయన ఆది నుండి దేవునితో ఉన్నవాడు (యోహాను 1:1, 18).

ప్రేషిత కార్యమును గురించిన ఆయన స్వీయ అవగాహన, అయన 'పూర్వజన్మము' ను గురించిన అయన స్వీయ అవగాహనను సూచిస్తుంది. కాలగర్భములోని అయన ప్రేషిత కార్యము, కాలాతీతములోని అయన శాశ్వతజననము నుండి వేరుచేయబడదు. అది ఒక కొనసాగింపు. ప్రేషిత కార్యముగురించిన అయన మానవ అవగాహన, అయన తండ్రితో కలిగిన శాశ్వత బంధమును 'మానవజీవిత బాషలో' అందిస్తుంది.

తండ్రితో ఆయనకు గల ఈ శాశ్వత బంధము పవిత్రాత్మ మధ్యవర్తిత్వమును బహిర్గతం చేస్తుంది. ఒక కుమారునిగా యేసు ఈ విషయమును నిరంతరం ఎరిగియున్నాడు. అయన మానవ జీవితమే పవిత్రాత్మ క్రియాఫలితము: అయన బాప్తీస్మము నుండి, అయన పని మొత్తము – తండ్రితో ప్రార్ధనలో, ప్రజలతో ఆయన సేవలో – పవిత్రాత్మ నడిపింపులో జరుగుతుంది (లూకా 4:18;

అ.కా. 10:38; మార్కు 1:12; మత్తయి 12:28). యేసునకు తెలుసు: తాను తండ్రి చిత్తాన్ని పరిపూర్తి చేయు ప్రక్రియలో పవిత్రాత్మ తనను సిలువమార్గానికి నడిపిస్తుంది. ఈ భూలోక రక్షణ కార్యము పరిపూర్తి అవుతుంది: అయన తన ఆత్మను సమర్పించుకున్నాడు (యోహాను 19:30). ఉత్థానము, మోక్షారోహణం నుండి అయన మహిమగల వ్యక్తి మారుతున్నాడు. ఇక అయన జీవమును ఇచ్చు ఆత్మయై ఉన్నాడు (1 కొరింతీ 15:45; 2 కొరింతీ 3:17). ఇక అయన ఆత్మను ప్రసాదించి మనలను 'దైవపుత్రులు'గా చేయగల ప్రభువు.

మనుష్యవతారమెత్తిన కుమారునికి ఆయన తండ్రితో గల బంధము 'కేనోటిక్' – విరక్తత్వ జీవిత విధానంలో ప్రత్యక్షమవుతుంది. ఈ పరిపూర్ణ విధేయతలో యేసు తనను తాను స్వచ్ఛందంగా త్యజించుకుంటున్నాడు (ఫిలిప్పీ 2:6–9). తనను సేవించగల దూతల దళములను కూడా నిరాకరిస్తున్నాడు (మత్తయి 26:53). ఒక మానవునిలా 'జ్ఞానములోను, ప్రాయములోను, అనుగ్రహములోను' ఎదగాలని అయన చిత్తగించాడు (లూకా 2:52). నేర్చుకున్నాడు, విధేయత చూపించాడు (హెబ్రీ 5:8). శోధనలను చేధించాడు (మత్తయి 4:1–11). శ్రమలను మోసాడు. యేసునకు తన జీవిత విధానము గురించి స్వీయ అవగాహన ఉంది. అయన సమస్తమును ఎరిగియున్నాడు.

### 3. శ్రీసభ ఆవశ్యకత – యేసుని స్వీయ అవగాహన

తన రక్షణ కార్యమును సంపూర్ణం చేయు క్రమములో దైవరాజ్యమునకు అవసరమైన వ్యక్తులను యేసు తన చెంతకు పిలుచుకున్నాడు. వారిని తన చుట్టూ చేర్చుకున్నాడు. వారిని తనతో, తన ప్రేషితకార్యముతో ఐక్యం చేస్తున్నాడు. అయన కొందరిని తన శిష్యులుగా ఎన్నుకొనడం, వారికి బోధించడం, వారికి దైవరాజ్య సందేశాన్ని మాటలద్వారా అద్భుత క్రియల ద్వారా చూపించడం, వారిని తన కర్తవ్యంలో పాలుపంచుకొనుటకు సిద్ధం చేయడం – ఇవన్నీ ఒక దారంలో బంధిస్తే యేసు తన శ్రీసభను ఏర్పాటు చేసాడని అర్థం అవుతుంది. ఉత్థాన శక్తితో, పెంతెకోస్తు దినమున పవిత్రాత్మ రాకతో ఈ శ్రీసభ నిర్దిష్టంగా ఈ ప్రపంచంలో స్థాపించబడుతుంది. దీనివలన గ్రహించదగిన సత్యము: శ్రీసభ స్థాపనను యేసు సంకల్పించాడు.

అపోస్తోలిక సువార్తా సాక్షము ప్రకారము – క్రీస్తు మరియు శ్రీసభ – రెండు కూడా విడదీయలేనివి. సంఘములు క్రీస్తులో ఉన్నాయి (1 తెస్స 1:1, 2:14, 2 తెస్స 1:1, గలతీ 1:22), ఇవి క్రీస్తుని సంఘాలు (రోమీ 16:16) అని పునీత పౌలు ప్రకటిస్తున్నాడు. క్రైస్తవుడు అనగా 'క్రీస్తు నీలో ఉన్నాడు' (రోమీ 8:10; 2 కొరింతీ 13:5), 'క్రీస్తులో జీవించడం' (రోమీ 8:2), 'అందరు క్రీస్తులో ఐక్యం కావడం' (గలతీ 3:18) అని అర్ధం. ఈ ఐక్యత శరీర అవయవముల మధ్య గల ఐక్యతతో తరచుగా పోల్చబడుతూ ఉంది. ఈ శరీర ఐక్యత – అనగా 'క్రీస్తు శరీరము' (1 కొరింతీ 12:27) తో గల ఐక్యతకు ఆధారము పవితాత్మ. పరలోక క్రీస్తు శ్రీసభలో జీవానికి, శ్రీసభ పురోగతికి ఆధారము (కొలొస్సీ 2:19; ఎఫేసీ 4:11–16). ఆయన శ్రీసభకు శిరస్సు (కొలొస్సీ 1:18, 3:15). అయన శ్రీసభకు 'సంపూర్ణత' (ఎఫెసీ 1:22 నుండి).

క్రీస్తునకు, అయన శ్రీసభకు మధ్యగల ఈ విడదీయరాని బంధం అయన జీవనక్రమములో పాదుకొని యుంది: సిలువలో అయన తన జీవమును సమర్పించడం. ఆయన తన శ్రీసభను ప్రేమించాడు కాబట్టి 'దానికొరకు తన ప్రాణమును ఇచ్చాడు' (ఎఫేసీ 5:25), మహిమగల శ్రీసభగా దానిని తనకు అంకితం చేసుకున్నాడు (ఎఫేసీ 5:27; కొలొస్సీ 1:22). ఈ శ్రీసభ, ఈ క్రీస్తు శరీరము, సిలువలో అర్పించబడిన శరీరము నుండి, అయన పవిత్ర రక్తము (1 పేతురు 1:19) నుండి తన ఉనికిని అందుకుంటుంది. ఈ రక్తమే క్రీస్తు మనకై చెల్లించిన 'అమూల్య రక్షణ ధనము' (1 కొరింతీ 6:20). క్రీస్తుని రక్షణ క్రియ ప్రతిఫలమే ఈ శ్రీసభ.

యేసు దేవుని రాజ్యమును గురించి ప్రకటించినపుడు అది కేవలం రానున్న మహోన్నత మార్పు మాత్రమే కాదు. అయన మొదటగా ఈ రాజ్యములోనికి మానవాళిని ఆహ్వానిస్తున్నాడు. ఈ రాజ్యము యొక్క బీజము, ఆరంభం ఒక 'చిన్న మంద' (లూకా 12:32), వీరు ఆయనతో ఉండుటకు పిలువబడినవారు. వారికి ఆయనే కాపరియై ఉంటున్నాడు (మార్కు 14:27; యోహాను 10:1–29; మత్తయి 10:16). ఆయన తన మందను ఒకరిగా చేసి, దానిని కాపాడును

(మత్తయి 15:24; లూకా 15:4-7). ఈ సంఘము కూడికను ఆయన కొన్ని సారూప్యముగల పోలికలలో చూపిస్తున్నాడు: వివాహవిందునకు పిలువబడిన అతిథులు (మార్కు 2:19 నుండి), దేవునిచే వెదజల్లబడిన విత్తనము (మత్తయి 13:24, 15:13), జాలరుల వల (మత్తయి 13:47, మార్కు 1:17). యేసుని శిష్యులు కొండపై నిర్మింపబడిన నగరమునకు గుర్తుగా ఉంటున్నారు (మత్తయి 5:14). వారు దేవుని తండ్రిగా భావిస్తూ, వారు ఒకరికి ఒకరు సహోదరులుగా జీవిస్తూ ఒక నూతన దైవ కుటుంబమును స్థాపిస్తున్నారు (మత్తయి 23:9).

ఇటువంటి ఒక సంఘమును, శ్రీసభను యేసు సంకల్పించాడు. ఇది అయన స్వీయ అవగాహననుండి ఉదయించింది. శ్రీసభను స్థాపించడంలో యేసుని ఆలోచనను గ్రహించాలి. నాటి శ్రీసభ శతాబ్దాలుగా రూపాంతరం చెంది నేడు మన కళ్ళముందు కనిపించు శ్రీసభగా మారింది. అయితే ఈ శ్రీసభ స్థాపన యేసుని చిత్తంలో ప్రారంభం అయ్యింది. మొదటగా తన దగ్గరకు పిలుచుకున్న పన్నెండు మంది అనుచరులతో మొదలైన ఈ సంఘము దినదినము ఎదుగుతూ తన పరిపూర్ణత వైపు పరుగులు తీస్తూ ఉంది. ఇది పేతురు నాయకత్వంలో పన్నెండు మంది శిష్యులతో ప్రారంభం అయ్యింది (మార్కు 3:14నుండి). చిన్నదిగా మొదలైన ఈ రాజ్యము త్వరలో లోకమంతటా విస్తరించబడింది. పెన్నెండు మంది అపోస్తులులు (మార్కు 6:7), ఇతర శిష్యులు (లూకా 10:1 నుండి) క్రీస్తుని రక్షణ కార్యములో పాలుపంచుకున్నారు, అంతేకాక ఆయన శ్రమలలోనూ పాలుపంచుకున్నారు (మత్తయి 10:25; యోహాను 15:20). అయన ప్రార్థనయే శ్రీసభ ప్రార్థన కూడాను (లూకా 11:2-4). అన్నిటికంటే ముఖ్యముగా, శ్రీసభ యేసుని కడరా బోజనమును జ్ఞాపకం చేసుకుంటుంది: అది నూతన నిభందనకు కేంద్రంగా, రొట్టె విరచడంలో ఏకమైన సంఘముగా ఈ భోజమును కొనసాగిస్తుంది. ఆయన సంఘము ఆయన మార్గమును అనుసరించాలి, ఆయన విధానమును అవలంభించాలి.

యేసు నిజముగా శ్రీసభ స్థాపనను సంకల్పించాడా? అవును. అయితే ఇది దేవుని ప్రజలు ఒకటిగా గుమికూడిన సంఘము. ఇది ఇశ్రాయేలు జనావళితో

ప్రారంభమైంది. దీని ద్వారా అయన సకల మానవాళిని రక్షణ లోనికి నడిపిస్తున్నాడు. తప్పిపోయిన గొర్రెలవద్దకు ముందుగా తాను పంపించబడి యున్నాడు అని యేసు ఎరిగి యున్నాడు. ఇప్పుడు యేసు తన శిష్యులను ఒక శ్రీసభ పంపుతూ ఉన్నాడు. ఈ ప్రత్యేకమైన ప్రేషిత కార్యమును యేసు స్వయంగా ఎరిగియున్నాడు. ఈ స్వీయజ్ఞానమే శ్రీసభ స్థాపనకు నాంది అయింది.

పునీత యోహాను సువార్త ప్రకారం యేసుని జీవితమంతా ఉత్థాన మహిమతో ప్రకాశిస్తూ ఉంది. శిష్యులతో కూడిన ఈ శ్రీసభ 'అయన వాక్యమును విశ్వసించిన వారికి' (యోహాను 17:20) తెరువబడి ఉంది. వీరు – ఆయనతో ఉన్నవారు, తండ్రి తనకు ఇచ్చిన వారు (యోహాను 17:6), అయన సంరక్షించిన వారు, తనకై ఏర్పరచబడిన వారు (యోహాను 17:19). వీరందరూ ద్రాక్షావల్లిలో తీగలుగా ఆయనతో విశ్వాసంలో ఐక్యమై ఉన్నవారు. యేసునకు, అయన శిష్యులకు మధ్యగల ఈ సన్నిహిత సంభందం – "మీరు నాయందు, నేను మీయందు ఉందుము" (యోహాను 14:20) – ఒకవైపు తన తండ్రి ప్రణాళికలో ఆరంభమవుతుంది, మరోవైపు తన ప్రాణ సమర్పణలో అది పరిపూర్ణమవుతుంది. ఈ శ్రీసభకు శాశ్వత ఆధారము – పాస్కాపరమ రహస్యము.

## 4. రక్షణార్థం తన స్వీయ సమర్పణం – యేసుని స్వీయ అవగాహన

యేసు తాను తండ్రి నుండి పంపబడింది తన ప్రాణ సమర్పణ ద్వార ఈ లోకమును రక్షించి అందరిని దైవ ప్రజలుగా చేయుటకే అని స్వయంగా ఎరిగియున్నాడు. ఈ విశ్వాసం అనాదినుండి ఉంది. అపోస్తులల ప్రభోదంలో ఇది స్పష్టంగా తెలుస్తుంది: లేఖనములప్రకారము క్రీస్తు మన పాపములకై మరణించెను (1 కొరింతీ 15:3), ఆయన మన పాపముల కొరకై తనను తాను సమర్పించుకొనెను (గలతీ 1:4), దేవుడు తన కుమారుని మన పాపములకొరకు మరణమునకు అప్పగించెను (రోమీ 4:25, యెషయా 53:6), మనందరికొరకు (రోమీ 8:32), మనలను రక్షించుటకొరకు (గలతీ 4:4) యేసు మరణించాడు. ఇది దేవుని చిత్తము, 'ఆయన మానవులందరూ రక్షింపబడాలని చిత్తగించాడు' (1 తిమోతి 2:4). ఆయన ఎవరినీ రక్షణ మార్గంనుండి తృణీకరించడు. యేసుని

సమస్త జీవితం, 'ఈ లోకంలో అయన ప్రవేశం' (హెబ్రీ 10:5) కేవలం తన జీవితాన్ని ఒక ఉన్నతమైన రక్షణ బహుమానంగా మనకొరకు ఇవ్వడానికే. ఇదే సత్యమును శ్రీసభ తన ప్రభోదంలో పేర్కొంది (రోమీ 5:8; 1 తెస్స 1, 5:10, 2 కొరింతీ 5:15; 1 పేతురు 2:21, 3:18).

మనలను ప్రేమించాడు కాబట్టి అయన మనకొరకై మరణించాడు (ఎఫేసీ 5:2). 'మనము' అనేది అందరికి సంబంధించింది. ఈ ప్రేమ కేవలం ఒక సాధారణ ప్రవర్తనకు చెందినది కాక, ప్రతి వ్యక్తి శ్రేయస్సు కొరకు వ్యక్తిగత సమర్పణను సూచిస్తుంది. క్రీస్తులో విభజనలు లేవు. క్రీస్తులో అందరు సమానమే. అయన 'అందరికొరకు' మరణించాడు.

ఈ ప్రేమ తన వ్యక్తిగత స్వభావముగా యేసు ఎరిగియున్నాడు కాబట్టి ఆ ప్రేమను సరిహద్దులు లేకుండా చూపించాడు. ఈ ప్రేమ స్వభావమును యేసు తన మాటలలో చూపించాడు. అయన ఈ ప్రేమ లక్షణంగా తనను తాను 'అందరికి సేవకుని'గా చేసుకున్నాడు (మార్కు 9:35). ఇదే లక్షణమును శిష్యులు కూడా అలవరచుకోవాలని యేసు ఆహ్వానిస్తున్నాడు. ప్రేమే సేవ అను సత్యము కడరా భోజన సమయంలో పరిపూర్ణంగా వ్యక్తపరచబడింది. ఆ విందులో అయన తనను తాను విరుచుకొని, వారిని తనను తాను సమర్పించుకున్నాడు. సిలువపై ఆయన సేవా జీవితం అందరికొరకు 'సేవా మరణం' గా మారింది (మార్కు 10:45, 14:22-24). తన జీవితం ద్వారా, తన మరణం ద్వారా యేసు 'సేవను' దైవరాజ్య సేవగా - తన మాటలలో తన క్రియలలో వ్యక్తం చేసాడు. ఈ సేవ 'సహోదర ప్రేమలో' ప్రత్యక్షపరచబడాలని యేసు బోధించాడు.

ఈ ప్రేమ అందరికి అందించబడుతుంది. ఇది విశ్వజనీన ప్రేమగా మారింది. ఇది అందరిని తనలో బంధించుకుంటుంది. ఈ ప్రేమనుండి ఎవరూ త్రోసివేయబడరు. ఈ ప్రేమ చాలా దూరం నడుస్తుంది. ఇది తప్పిపోయిన వానిని వెదకి కాపాడుతుంది (లూకా 15:3-10, 11-32). ఇది సుంకరులను పాపులను చేరదీస్తుంది (మార్కు 2:17, లూకా 7:34, 36-50, మత్తయి 9:1-8). అది భాగ్యవంతులను పిలుస్తుంది (లూకా 19:1-10). అది పేదవారిని ఆదరిస్తుంది (లూకా 16:19-31). అది స్త్రీ పురుషులను ఆహ్వానిస్తుంది (లూకా 8:2-3,

7:11-17, 12:10-17). రోగులను (మార్కు 1:29-34), దయ్యము పట్టినవారు (మార్కు 1:21-28), వేదనలో ఉన్నవారు (లూకా 6:21), హింసింపబడినవారు (మత్తయి 11:28) - వీరందరూ ఆ ప్రేమలో నడిపించబడినారు.

సిలువపై తెరువబడిన అయన హృదయం అందరికీ తన రక్షణ కార్య వాగ్దానం, ఫలం ప్రవహింప జేస్తుంది. యేసు ప్రవేశపెట్టిన 'అష్టభాగ్యము'ల పట్టి ఆనాటి శ్రోతల ఆలోచనలను అధిగమించింది. ఇవి పేదలను, ఆకలి గొన్న వారిని తమలో కలుపుకున్నాయి. ఈ సహోదరులలో ఎవరిని స్వీకరించినా అది యేసుని స్వీకరించినట్లు అవుతుంది.

ఈ రహస్యము మన విశ్వాస ఆధారము: సమస్త మానవాళి దేవుని శాశ్వత ప్రేమలో లీనం కావాలి, ఎందుకన అయన లోకమును ఎంతో ప్రేమించి దానికొరకై తన కుమారుని ప్రసాదించెను (యోహాను 3:16). ఈ ప్రేమ ద్వారా 'క్రీస్తు మనకొరకు ప్రాణమును ఇచ్చెను' అని తెలుస్తుంది. నిజము. మంచి కాపరి తన గొర్రెల కొరకు తన ప్రాణమును సమర్పించును (యోహాను 10:11). అయన తన గొర్రెలను ఎరిగియున్నాడు (యోహాను 10:14). అయన వాటిని పేరుపెట్టి పిలుచును (యోహాను 10:3).

ఈ ప్రేమలోని మాధుర్యమును అనుభవించారు కాబట్టే, అసంఖ్యాక క్రైస్తవులు ఆ ప్రేమను పంచడానికి సిద్ధమయ్యారు. షరతులు లేని ప్రేమను, తారతమ్యాలు చూపని ప్రేమను, ప్రదర్శిస్తున్నారు. అందరిని ప్రేమతో యేసు రక్షణ కార్యములోనికి ఆహ్వానిస్తున్నారు. ఈ విధంగా వారు యేసు ప్రేమ సాక్షులుగా లోకంలో జీవిస్తున్నారు.

ఈ నాలుగు సూత్రాల పరిశీలన ద్వారా యేసు తన జీవితం, ప్రేషిత కార్యం గురించి స్వీయ అవగాహన కలిగియున్నాడని, సమస్తమును తన స్వీయ జ్ఞానముద్వారా నేరవేర్చాడని స్పష్టముగా తెలుస్తుంది. ఇక యేసుని స్వీయ జ్ఞానము గురించి, యేసుని మానవీయ విశ్వాసం గురించి అధ్యయనం చేద్దాం.

❋ ❋ ❋ ❋

## రెండవ అధ్యాయము

# క్రీస్తుతత్త్వం - సువార్తాసత్యం

రెండు వేల సంవత్సరాల క్రితం పాలస్తీనాలో ఏదో జరిగింది: ఎందుకంటే నేటికీ – మనం నజరేయుడగు యేసు పనులను వివరించే పత్రికలను చదువుతున్నాం. అతని జ్ఞాపకార్థం ప్రకారం జీవించే వ్యక్తులను చూస్తున్నాం.

– ఇంకా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో, "యేసుని" దేవుని కుమారుడుగా నమ్ముతూ, ఆయన కోసం జీవిస్తు, మరణిస్తున్నారు. ఆయన కోసం ప్రేమతో తాపత్రయ పడుతున్నారు.

ఈ సాధారణ పరిశీలన నుండి ఆ 'సంఘటన' కోసం దర్యాప్తు కొనసాగుతుంది. యేసు సంఘటన చరిత్రలో పాతుకుపోయినప్పటికీ విశ్వాసం ఒక సన్నటి ధారంగా మిగిలిపోయింది. యేసు సిలువపై మరణించినందున, మరణాన్ని జయించి ఉత్థానుడైనందున అది ఒక ఇతివృత్తంగా మారింది.

16వ బెనడిక్ట్ పాపుగారు ఈ విధంగా వ్రాసారు: "యేసుప్రభు చేసిన కార్యాలు గొప్పవి, ఒకవేళ అవి గొప్పవి కాకపోతే అతని బోధనలను, ఆశలను మరియు అతడ్ని ఎందుకు సిలువ వేసారో, ఆ గొప్ప స్థాయికి ప్రభువు ఎందుకు వచ్చాడో మనం వివరించలేకపోయే వాళ్లం". వాస్తవానికి, మనిషి, చనిపోయినప్పుడు, అతడు ఎంత మంచివాడైన, ఎంత జ్ఞానవంతుడైన అతడు మరొక రూపంలో రావాలని కోరుకోము, కానీ తాను జీవించిన విధానాన్ని, బోధించిన విషయాల్ని గుర్తుపెట్టుకుంటాం. చారిత్రాత్మక దృష్టి కోణంలో చూస్తే, క్రీస్తు యొక్క ప్రాముఖ్యత (అతని తరువాత వచ్చిన అపోస్తలుల) కదలికపై ఆధారపడి ఉంది.

**కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి:**

– ప్రతీదీ తన అనుచరులపై ఆధారపడి ఉంది అని అనడానికి ప్రాముఖ్యత ఏమిటి?

– యేసు పునరుత్థానం క్రైస్తవులకు మాత్రమేనా లేక దివ్యసంబంధంతో నిరాశకు గురియైన వారికి కూడానా?

– ప్రతి చారిత్రక సాక్ష్యం విలువైనదని, కేవలం ఆ ఆత్మకథ తిరిగి రాగలిగినప్పుడు మాత్రమే ఇది నిజం అని అంటామా?

మనము ఈ యొక్క పద్ధతి ద్వారా వెళ్లినట్లయితే ఆయన (వారి) బోధనలను, ఆయన పనులను, ఆయన సంఘటనలను పునర్నిర్మాణం చేయగలం కానీ ఆయన ఉద్దేశాలను, వాదనలను కాదు. తన వృత్తి యొక్క స్వభావంతో, ప్రతి చరిత్రకారుడు అతడు తనకు అందుబాటులో ఉన్న వస్తువులతో (వనరులతో) పనిచేయగలడు అని తెలుసు, అలాగే అతడు కొనసాగించే ప్రతిపాదిత ప్రమాణాలు కొంత అంచనను కలిగి ఉన్నాయని ఖచ్చితంగా తెల్పగలం. ఈ సందర్భంలో మనం "పవిత్ర సువార్త గ్రంథాల" మూలాలను కేవలం సాహిత్యపరంగా మాత్రమే చూడకూడదు. ఎందుకంటే అవి (సంఘ రచనలు) నజరేతుడగు యేసుక్రీస్తు యొక్క దైవిక గుర్తింపు అని సంఘ ప్రజల గట్టి నమ్మకం.

## 1. సువార్త సత్యం – దాని ప్రబోధం

మనం మొదటగ నజరేయుడైన యేసు యొక్క చారిత్రక నేపథ్యంపై ఆధారపడివున్న సంఘటనలను చూద్దాం.

### మార్కు

మార్కు సువార్త అన్ని సువార్తలలో చిన్నది మరియు అన్నింటికంటే పూర్వమైనది. బహుశ అది ప్రాత గ్రీకు భాషలో లిఖించబడింది. ఈ సువార్త రోమా పౌరులకు 40 సం॥లుగా మౌఖిక సంప్రదాయాల ద్వారా బోధించిన విషయాలను గూర్చి వ్రాయబడింది.

యేసుప్రభు యొక్క బహిరంగ జీవిత చిత్రం తాను యోర్దాను నదిలో బాప్తిస్మము తీసుకోవడంతో మొదలవుతుంది. మరియు దైవరాజ్య బోధన, అధికార బోధన, స్వస్థతలు, పిశాచులను వెళ్లగొట్టడం, ప్రజల పాపాలను మన్నించడం వంటి విషయాల ద్వారా ప్రభువు తనను తాను ఈ లోకానికి మరింతగ పరిచయం చేసుకున్నాడు (1-10 అధ్యాయాలు)

సువార్త రెండవ భాగంలో (11-16 అధ్యాయాలు) యేసు తనను తాను ఉద్దేశించే మరణం గురించి ప్రస్తావిస్తాడు. సమయమొచ్చినప్పుడు తానే 'మెస్సయ్య' అని తెలియజేస్తారు, అదే తాను మర్మమైన మనుష్య కుమారుడనీ, తాను మేఘారూఢుడై వస్తాడనీ తెలియజేస్తుంది.

మార్కు గారు యేసుని అనేక వైపుల నుండి చూపించాడు. కానీ ఆయన యొక్క పూర్తి శ్రావ్యమైన జీవితాన్ని గురించి వ్రాయలేదు. అంతిమంగా, అతని దైవత్వం "దేవుని కుమారుడుగా" తన పరిచర్యలో "మనుష్య కుమారునిగా" తనను తాను వెల్లడి చేసుకున్నాడు. తాను పొందిన బాధలతో మరియు తన మరణం ద్వారా తనకు దూరం అవుతున్న ప్రజలను తన వైపుకు మరల్చుకొని శక్తితో, మహిమతో మళ్ళీ రాబోయే వ్యక్తిగ (ప్రభువు)గా నిలిచాడు. పూర్తి పశ్చాత్తాపం మరణం ద్వారానే సాధ్యమవుతుంది. లేదా పునరుజ్జీవం తర్వాత సాధ్యమవుతుంది (9:9). చివరి విశ్లేషణలో యేసు పూర్తి గుర్తింపును కేవలం విశ్వాసం ద్వారానే తెలుసుకుంటాం... అది కేవలం మరణం యొక్క నీడ నుండి బయటపడుతుంది.

**మత్తయి**

85-90 సం॥ కాల పరిధిలో మత్తయి మరియు లూకా గార్లు బహుశ వారి సువార్తలను వ్రాసారు. మత్తయి గారు తన సువార్త సంశోధనములో యేసు ప్రభుని 'మెస్సయ్యగా', 'దావీదు కుమారుని'గా 'యిస్రాయేలు ప్రజలు ఆశించిన వ్యక్తి'గా చూపించాడు. పవిత్ర లేఖనముల ప్రకారం రచయిత తాను 'యూదా' మతం నుండి వచ్చిన వ్యక్తి. ఆ క్రైస్తవ సంఘం ఇప్పటికి యూదా మతానికి ముడిపడి ఉంది. ప్రాచీన వాగ్ధానాలలో చెప్పనటువంటి క్రీస్తు సంపూర్ణ సువార్తను, మరియు క్రొత్త విషయాలను అర్థం చేసుకొని మత్తయి తన సువార్తను ఐదు ఉపవర్గాలుగా నిర్మించాడు.

మత్తయి సువార్తలో యేసు రాబోయే 'దేవుని రాజ్యం' గురించి తనను నమ్మిన వ్యక్తులు ప్రవేశిస్తారనీ ప్రకటించాడు. కానీ ఆయన (యేసుప్రభు) రాకతోనే ఈ రాజ్యం ప్రారంభమయింది.

మత్తయి గారి ప్రకారంగా ప్రభువు తన బోధనలతో తన సమాజాన్ని ఆదేశిస్తాడు. ఎందుకంటే ఆయన మాటలు గతించిపోనివి అని వ్రాసాడు.

తనలో (యేసులో) మనకు దేవున్ని (తండ్రిని) చూపిస్తాడు. "అతడే ఇమ్మానుయేలు". తన ప్రజల మధ్యలో జీవితాంతం వరకు ఉంటాడు.

మత్తయి గారు దేవుని సమక్షంలో ఈ ప్రస్తుత పరిణామాన్ని వర్ణించినప్పటికినీ ఇంకా 'మరణోత్తర' విషయాన్ని గూర్చి నిర్వహిస్తాడు. యుగాంతం కూడ ప్రభువు నియంత్రణలో ఉంది; ఆయనే తనకు ప్రియమైన వారిని భూమి చివరంచుల నుండి ఎన్నుకుంటాడు.

**లూకా**

లూకా సువార్తలో క్రీస్తు కాలపు మరియు ఆది శ్రీసభ యొక్క అపోస్తుల కార్యాలు(ల) యొక్క వేదాంత అంశాలు మార్కు సువార్త కన్న మత్తయి సువార్తకు దగ్గర అనుసంధానము కలిగి ఉంది. పౌలు ప్రయాణపు సహచరుడైన లూకా అన్యమత సంతతికి చెందినవారు. కావున అతని సువార్తలో (హెలెనిస్టిక్ – గ్రీకు సాహిత్యము/ సంస్కృతి) సాహిత్యము యొక్క ప్రభావం చాలా ఉంది.

- లూకా గారు రక్షణ చరిత్రను యేసుక్రీస్తు యొక్క జీవిత సంఘటన ద్వారా వివరిస్తూ ఉత్థాన క్రీస్తు యెరూషలేము ప్రయాణమును, పాస్కా క్రియ లక్ష్యాన్ని, ప్రపంచ శ్రీసభ పరిచర్యవైపు వెళ్లిన విధమును గూర్చి తెలియజేస్తాడు.

- లూకా తన సువార్తలో కొన్ని ముఖ్యమైన అంశాలకు ప్రాముఖ్యత ఇచ్చారు అవి ఏమనగా: పవిత్రాత్మ యొక్క చురుకైన పాత్రను, దయ యొక్క శక్తి, యేసు మహిళల పట్ల చూపిన సంరక్షణ, విప్లవాత్మకమైన బోధన, దాని గమ్యం మరియు పేద ప్రజలపట్ల చూపిన ఆసక్తి.

- పవిత్రాత్మ శక్తి ద్వారా దేవుడు పంపిన క్రీస్తుని ఏక లక్షణాలను గూర్చి లూకా సువార్తీకుడు వివరిస్తాడు.
- యేసు మరణ పునరుత్థానం ద్వారా దేవుని కుడి ప్రక్కన కూర్చొనడానికి మోక్షారోహణమైయారు అనేది దేవుని కృప యొక్క అంతిమ లక్ష్యం.
- అవసరమైన ప్రణాళికలను నెరవేర్చడానికి, క్రీస్తు తనకు తాను పాస్కా లక్ష్యాన్ని చేరుకోడానికి శ్రమలు అనుభవించారు. యేసు తన మరణానికి తాను సంసిద్ధపరచుకోవడానికి ముందు నుండి క్రీస్తు ఉత్థానము ఫలమైన శ్రీసభ చివరి దశ వరకు క్రీస్తు తన ప్రయాణాన్ని కొనసాగించాడు.

**యోహాను**

యోహాను సువార్తీకుడు యేసు వ్యక్తిత్వం మీద మరియు దేవుని కుమారుడైన క్రీస్తును విశ్వసించడం మరియు అతని నామములో జీవించడం ద్వారా తన శైలి మరియు లోతైన అంశాలతో సమకాలీనత నుండి వ్యత్యాసముగ తన వేదాంత అంశాలను తెలియజేసాడు.

- మొదటి శతాబ్దం చివరిలో పాలస్తీన యూదుల యొక్క గ్రీకు సంస్కృతీ వాతావరణంలో, అప్పటికే 'సమదృక్పథ సువార్తలు' సంప్రదాయం ప్రకారం వ్రాయబడిన నాలుగవ సువార్త: చారిత్రక యేసు మరియు శ్రీసభ యొక్క క్రీస్తు మధ్య గుర్తింపును బహిర్గతం చేసేందుకు, లేదా తండ్రిని చేరుకొన్న మహిమపరచబడిన క్రీస్తుకు మరియు ఉత్థాన క్రీస్తు సంఘంలో ప్రత్యక్షమైన క్రీస్తు ఆత్మకు, మరియు మనుష్యావతారమెత్తిన వాక్కుయైన క్రీస్తు, దేవుని నుండి వచ్చిన సిలువ మీద మరణం పొందడానికి సిద్ధమైన యేసుప్రేమ మధ్య వున్న బాంధవ్యాన్ని సూచిస్తుంది.
- భూమిపై ఉన్న యేసు, అతని తండ్రితో సన్నిహితమైన, స్థిరమైన కలయిక కలిగి వున్నాడని సిలువలో మహిమపరచబడిన సమయం వరకు రక్షణ ప్రణాళికను నెరవేర్చడానికి తండ్రిని వెంబడించడానికి యేసు దిగివచ్చాడని నాలుగవ సువార్తికుడు తన ఉపోద్ఘాతంలో వెల్లడించాడు.

- యేసును విశ్వసించాలా? లేదా? అను నిర్ణయం చేయడమే. యోహాను సువార్తలో ముఖ్యమైన ప్రశ్నగా కనిపిస్తుంది. యేసు తన వ్యక్తిత్వాన్ని బయలుపరచు కోవడానికి అనేకమైన చిత్రాల ద్వారా, చిహ్నాల ద్వారా మరియు రూపకాలంకారం ద్వారా, ముఖ్యంగా "నేను" అనే భావం ద్వారా తెలియజేసు కున్నాడు అనడంలో ఆశ్చర్యం లేదు.
- మానవులతో అతనికి (యేసుకు) ఉన్న సంబంధము కన్నా అతని వ్యక్తిత్వం యొక్క రహస్యాలను చిత్రీకరించడంపై యోహాను సువార్తికుడు మిగిలిన ముగ్గురు సువార్తికుల కన్నా భిన్నంగా కనిపిస్తాడు.
- నాల్గవ సువార్తలో యేసు పనులు ప్రత్యేకంగా మార్కులో ఉన్న పరమ రహస్యాన్ని దైవీకంగా బయలుపరచువాడుగా అతని స్పష్టమైన స్వీయ జ్ఞానానికి అది ఒక నిదర్శనంగా గోచరమవుతుంది.
- సంక్షిప్తంగా, ప్రత్యేకమైన మరియు లోతైన యోహాను క్రీస్తుశాస్త్రం ద్వారా మనుష్యావతారమైన వాక్కు వాగ్దానం నుండి బయలుదేరి నప్పటికి, ఆదిమ క్రీసభ విశ్వాసం పరిధిలో సమకాలీనతలతో ఒక గణనీయమైన ఒప్పందాన్ని నిర్వహిస్తుంది.

ఇటువంటి ముఖ్యమైన ఆధారాల నుండి యేసుపై చారిత్రక పరిశోధన ప్రారంభమవుతుంది. చరిత్ర మరియు విశ్వాసం రెండు కూడా పరస్పరం ఇమిడిపోతాయి. రహస్యమైన సంఘాలు ప్రకటించే సువార్తా సత్యం: యేసు మరణం మరియు పునరుత్థానము. ఎందుకంటే యేసు తనను గూర్చి తాను వ్రాత పద్ధతిలో ఏమి వ్రాసి ఇవ్వలేదు. అతని చరిత్రకు సంబంధించిన ఒక ప్రాముఖ్యత ఉంది: తనను తాను సంపూర్ణంగా అర్పించుకుంటూ, సిలువ మీద మరణంకైనా వెనుకాడకుండా చరిత్ర, విశ్వాసం మరియు ప్రేమ అను సద్గుణాలు కలిగి పవిత్రాత్మ యొక్క మార్గదర్శకంలో తనను తాను చిత్రీకరించుకున్నాడు.

## 2. యేసుని ఆలోచనా సరళి – దాని ప్రభావం

నజరేతు నగరములో సుదీర్ఘమైన నిశ్శబ్దమైన సంవత్సరాల తరువాత, యేసు ప్రజల మధ్య తన పరిచర్యను ఏ విధంగా ప్రారంభించాడు? సువార్తా పఠనాలు మనకు యేసుప్రభువు మాటలను మరియు తన క్రియలను బట్టి తన సంబంధాలు

తన శిష్యులతో, సామాన్య ప్రజలతో, మత సమూహాల ప్రతినిధులతో, యిస్రాయేలు మరియు రోము నగర సంస్థాగత అధికారుల మధ్య నెలకొని ఉన్నాయని తెలియజేస్తున్నాయి. దేవుని రాజ్యాన్ని గూర్చి తెలియజేసే అధికారం అతనికి ఉందని వ్యక్తపరిచాడు. వాస్తవానికి ఇది రాజకీయం లేదా మతపరమైన ప్రణాళిక కాదు. ఖచ్చితంగా చెప్పాలంటే ఇది మనందరికి రక్షణను అందించడానికే. దీని ద్వారా యేసు తాను యిస్రాయేలు దేవునిచే పంపబడిన కుమారుడు అనే గుర్తింపును అంగీకరించడం ప్రారంభమవుతుంది, మరియు అతడు దేవుని అబ్బా – తండ్రి అని పిలవడం వ్యక్తమవుతుంది. ఈ అంగీకారము లేదా తిరస్కణ వలన అపనమ్మకాలు మరియు శతృత్వం బలపడతాయి,సులభంగా అర్ధానికి నోచుకోని యేసుప్రభువు యొక్క పాత్ర మరియు తరచుగా తాను పాల్గొనే విషాదకరమైన విధిలోనే వెల్లడవుతుంది. ఆయన తన జీవితములో విఫలం అయ్యాడని చెప్పడం సరి అయినది కాదు. అయితే ఎంతోమంది విరోధులు ఉన్నాగాని ప్రేమ ప్రణాళికను నెరవేర్చాడు.

యేసుప్రభువు భూలోక జీవితం చారిత్రాత్మకంగా రెండు ప్రత్యేక సంఘటనల ద్వారా నిర్వచించబడింది: యోర్ధాను నదిలో బాప్తిస్మం మరియు అతని మరణం. ఇదే తాను ప్రజల మధ్య జీవించిన జీవితం అని సాధారణంగా పిలువబడుతుంది. దీనిలో యేసుప్రభువు "దేవుని 'పరలోక రాజ్యము' గురించి అనగా తన సువార్త పరిచర్యను ప్రకటించడం జరిగింది. ఇప్పుడు మన దృష్టిని యేసుప్రభువు యొక్క మాటల మీద, అతని కార్యాల మీద, సంబంధాల మీద కేంద్రకరించుదాం.

**యేసు మాటలు**

మత్తయి సువార్తీకుడు కోరుకున్న విధంగా దేవుని యొక్క రాజ్యవ్యాప్తి లేదా పరలోక ప్రకటనము చిన్న తరహా వాక్యాలలో మరియు మరింత నిర్మాణాత్మక ఉపన్యాసాల ద్వారా, ఉపమాన రీతిలో ఇంతకు ముందు పాత నిబంధనలో ఉన్నట్లుగా ఒక కళా ప్రక్రియలో మనకు నివేదించబడింది. "కాలము సంపూర్ణమైనది. దేవుని రాజ్యము సమీపించింది. హృదయ పరివర్తనము చెంది, సువార్తను విశ్వసింపుడు" (మార్కు 1:15). ''హృదయ పరివర్తన చెందుడు. పరలోక రాజ్యము

సమీపించుచున్నది (మత్తయి 4:17) “నేను ఇతర పట్టణములలో కూడా దేవుని రాజ్యము గురించి బోధించవలసియున్నది” (లూకా 4:43); ‘ప్రభు ప్రార్థన’లో యేసు తన శిష్యులకు బోధించిన “దేవుని రాజ్యము వచ్చునుగాక” అనే విజ్ఞాపన ఉంది (మత్తయి 6:10; లూకా 11:12). “దేవుని రాజ్యము సమీపించుచున్నది” మరియు “నీ రాజ్యము వచ్చునుగాక” అనే రెండు వ్యక్తీకరణలు దైవరాజ్యము ద్విపరిణామము –అనగా ప్రస్తుతం మరియు భవిష్యత్తు, సమీపం మరియు రాబోవు అంశాలను స్పష్టంగా చూపిస్తున్నాయి. భవిష్యత్తు దృక్పథంతో పాటు, సమదృక్పథ సువార్తలలో ఉద్భవించినా, నాల్గవ సువార్త మాత్రం ఒక ప్రత్యేక దృష్టిని ఎంచుకుంది, అది ముందే గ్రహించబడిన మరో లోకం (మరణానంతర జీవితం – ఎస్కటోలజి) ద్వారా దైవరాజ్య ప్రకటన పరిపూర్ణతపై దృష్టిపెట్టడం జరిగింది. భూత మరియు భవిష్యత్తు చరిత్ర “పునరుత్థానమును, జీవమును” అయినటువంటి యేసు యొక్క ఉనికిపై కేంద్రీకృతమై ఉంది. నిజానికి, గత వర్తమాన మరియు భవిష్యత్తు మధ్య ఉద్రిక్తత యేసు మాటల మీద మరియు కార్యాల మీద ఆధారపడి ఉంది. దీని తండ్రితో ఉన్న సంబంధం వ్యక్తమవుతుంది. కాని అది ముందుగానే యేసు స్థితిలో ఉంది “నన్ను చూచినవాడు నా తండ్రిని చూచి ఉన్నాడు. తండ్రి నాకంటె గొప్పవాడు (యోహాను 14:9,28).

యేసుప్రభువు దైవరాజ్యపు అర్థాన్ని వివరిస్తున్న ‘వ్యక్తీకరణ విధానము’ ఉపమానము, దేవుడు ప్రవక్తకు తెలియజేసిన ఒక ప్రసంగ రూపాన్ని ఎంచుకున్నాడు: “నరపుత్రుడా! ఇస్రాయేలీయులకు ఒక పొడుపు కథను సామెత రూపమున చెప్పుము” (యెహె 17:12). ఒక ఉపమానము ఒక అలంకారిక వ్యక్తిలాంటిది, దానిలో దైవరాజ్యము, దేవుని క్రియలు లేదా అంచనాలు, ఈ ప్రపంచంలో ఏదో నిజమైన లేదా ఊహాతీతమైన విషయంతో పోల్చబడుతుంది. ఒక చిన్న కథ ద్వారా ఎవరైతే యేసుతో “తన సంభాషణలో పాల్గొంటారో వారు వినేవారైనా, లేదా చదివేవారైనా వారు ఇంకొక స్థాయికి బదిలీ అవుతారు. నిజానికి ఏమి చెప్పబడిందో అది వాస్తవానికి కథ చెప్పేవారికి మరియు వినేవారికి మధ్య జరిగినట్లుగా ఉంటుంది: దైవరాజ్యమును గూర్చిన ఉపమాన విషయంలో యేసు

ఏమి మాట్లాడుతున్నాడో అది అతను మాట్లాడే సందర్భాలలో ఖచ్చితంగా జరుగుతుంది, అందువలన అతనిలో దేవుని యొక్క కార్యము ఇమిడి ఉంది. ఉపమానము ఒక వస్తువునకు చెందిన చర్యలను, జోక్యములను ప్రకటిస్తున్నాయి. కావున, వారిని ఆశ్చర్యకరమైన మరియు అసంభవమైన లక్షణాలలో, తన ప్రవర్తనలో దైవకార్యము గూర్చి తనకు తాను తెలియజేసుకున్నాడు. ఈ విధముగా దేవుని పాలనము యొక్క ఆగమనము, మానవులను విశ్వాసంలో నడిపించడం సంభవిస్తాయి. అందువలన యేసుప్రభువు విశ్వాసానికి ప్రతీక (నమూనా) అయ్యాడు.

ఉపమానాల ద్వారా, యేసు విత్తనాల లాంటి వాక్యమును వెదజల్లడమే కాకుండా, ఆయన తనకు తానే విత్తనమై సిలువపై మరణిస్తాడు (యోహాను 12:24). ఉపమానంలో కొన్ని రూపాలు ఉన్నాయి: 1) "కథనం" ఈ ఉపమానాలు ప్రధానంగా అద్భుతమైన పాత్రలు కలిగి ఉంటాయి, దీనిలో గతంలో ఒక కథనంలో ఉన్న పోలికలు సంభవిస్తాయి మరియు 2) "పోలిక" పోలికలు వాటి రూపాల కొరకు వర్ణించబడిన విషయములో సాధాణంగా తీసుకోబడుతాయి. కొన్ని రూపకాలు ఆయనను ఆలకించువారి నేపథ్యాన్ని సూచిస్తున్నాయి. ఆ రూపకాలు ప్రకృతి నుండి గాని, చేపల నుండిగాని, వాణిజ్యం నుండిగాని, డబ్బు నుండి గాని, విందు నుండి గాని, రాజకీయాల నుండి గాని లేక క్లిష్టమైన ఉద్ఘాటన కలిగిన ఒక మతపరమైన అంశం నుండిగాని తీసుకోబడుతాయి (లూకా 10:30–37).

సాధారణంగా, ఉపమానాలు సృష్టిలో దాగి ఉన్న పూర్వపు శక్తిని, "ప్రపంచ పునాది నుండి దాచబడిన విషయాలను (మత్తయి 13:35)" అవి ఆలోచింప జేస్తాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే ఉపమానాలు దాచబడుతూ తెలుప బడుతాయి, మరియు మానవులను పశ్చాత్తాపానికి ఆహ్వానించి ఎవరైతే దేవుని చెంతకు చేరాలో వారికి సమర్ధవంతంగా యేసుపై విశ్వాసం ఉంచేలా ప్రేరేపిస్తాయి.

దైవరాజ్య ప్రకటన ద్వారా, యేసుప్రభువు యొక్క మాటలను విని దేవునికి సార్వభౌమత్వాన్ని కల్పించడం ద్వారా ఒక ధర్మం ఉద్భవిస్తుంది. యేసుప్రభువు

యొక్క బోధనలు మరియు అతని కార్యాలలో క్షమాపణ పశ్చాత్తాపం మరియు ఇతరుల పట్ల ఉండవలసిన ప్రేమను గూర్చి సందేశమిస్తాయి. పాత నిబంధనలో కూడా దీని గురించి తెలియజేయబడింది (సిరా 28:2,6; సామె 25:21). అయితే యేసుప్రభువు ఉనికి/స్వభావం ఈ ప్రేమ యొక్క లక్ష్యం మరియు వేదాంత పునాదిలో నెలకొని ఉంది: పరలోక తండ్రి అందరికి తండ్రి మరియు అతనే మనకు ప్రేమను అందించి, పరిపూర్ణ ప్రేమను మన నుండి కోరుతాడు (మత్తయి 5:45-48). మనుష్యుల సామర్థ్య పరిధికి దూరంగా ఉన్నాగాని, క్షమాపణ మరియు పశ్చాత్తాపం సాధ్యపడుతాయి. దేవుని నుండి క్షమాపణ కోరుకుని దానిని పొందిన జ్ఞాపకాలు మదిలో ఉంచుకొని ప్రవర్తించడం మనకు అవసరం (మత్తయి 18:21-35; లూకా 11:4). అందువల్లనే యేసుప్రభువు హింసకు ప్రతీకార హింసను కోరుకోవద్దని, అతనికి వ్యతిరేకంగా మాట్లాడినవారిని, తప్పుపట్టినవారిని, వారు అడుగకముందే క్షమిస్తూ తన జీవితం ద్వారా క్షమాపణకు ఒక నిజమైన ఉదాహరణను ఇస్తున్నారు. క్షమించే గుణం ఎంత కష్టమో యేసునకు తెలుసు, అందుచేతనే దానిని గురించి చాలా తరచుగా మాట్లాడేవారు క్షమించడం దైవికం అని, క్షమించడంలో దేవుని ప్రత్యక్షత ఉందని తెలియజేస్తున్నారు. ఈ కారణంగానే, సంగ్రహంగా, క్రీస్తుప్రభువు క్షమాగుణం ఎంత గొప్పదో తెలియజేయడానికి, ప్రభు జీవితమంతా ఇక్కడ వర్ణించబడింది.

దేవునితో స్థాపించబడిన నూతన ఒప్పందం అష్ట భాగ్యాలపై నిర్మించబడింది. కొండపై ఇచ్చిన ప్రసంగం (మత్తయి 5:3-10) మరియు మైదానంలో ఇచ్చిన అష్టభాగ్యాల ప్రసంగంలో రెండు తేడాలు ఉన్నాయి. ఇది ఒకవైపు భూమిపై బలహీనమైన వారికి దేవుని వాగ్దానాన్ని మరియు మరొక వైపు పేదవారిని, బాధపడుతున్నవారిని, మరియు దేవుని కొరకు వేదనలు పడుతున్న వారిని ఆదరణ. ఇదే ఆయన మార్గంగా కనిపిస్తుంది.

తత్ఫలితంగా, మానవ వాంఛలకు భిన్నంగా, నమ్మకాన్ని కలిగిన వారికి జీవనమును సంపూర్ణతను పొంద అభయం ఇస్తుంది. ముఖ్యముగా ఒకరికి తన సంపదలతో వున్న సంబంధములను బేరీజు వేసుకొన పిలుపునిస్తుంది. ఒక మనిషి కోరుకునే

వస్తువులు, కలిగి ఉండే వస్తువులు మరియు వాటిని రక్షించుకునే వస్తువులకు యేసుప్రభువు వ్యతిరేఖికి కాదు. కాని, వాటిని అన్నింటిని ఆశించడం వలన, 'వస్త్రం మరియు ఆహారం' (కూడు, గుడ్డ) కంటే ఎక్కువ విలువ గలది జీవితం అనే సత్యాన్ని వారు మరచిపోయే ప్రమాదం ఉంది (మత్తయి 6:25) మరియు ఇది కూడబెట్టిన దానిపై ఆధారపడి లేదు (లూకా 12:13-15). ఇక్కడ "స్వేచ్ఛతో క్రీస్తు అనుసరణ" అనేటువంటి విషయం ముఖ్యమైనది. పునరుద్ధరణ కలగడం అనేది, ఈ స్వేచ్ఛ స్థితి కంటే ఎక్కువ లక్షణం కలది. స్వేచ్ఛ లేక ఒక దు:ఖితుడైన యువకుడు, ధనవంతుల యొక్క ఆకర్షణలో చిక్కుకుపోవడం వంటిది (మార్కు 10:17-22). తన పిల్లల పట్ల, దేవుని శక్తి, వారి నమ్మకముపై ఆధారపడి ఉంది (మత్తయి 6:32). ఈ కోణాన్ని, అనగా ప్రార్థన చేయడం అనే విషయాన్ని తెలియజేస్తుంది. తెరువబడిన దేవుని యొక్క హృదయం వద్ద, ప్రార్థన ఆయన శిష్యుల హృదయాలను తెరువబడడానికి అనుమతిస్తుంది (మత్తయి 7:7-11) మరియు అది సంఘ ప్రార్థన అయినప్పుడు గొప్ప శక్తిని కూడా కలుగజేస్తుంది (మత్తయి 18:19-20).

ఇది అంత "దేవుని ప్రేమ మరియు పొరుగువాని ప్రేమ" అనే గొప్ప ఆజ్ఞలో సంగ్రహింపబడింది. కుటుంబ సంబంధాలు మొదలుకొని పుడమిపై వున్న ప్రతి వస్తువుతో సంబంధాలకు, ఒక బలమైన కారణము. మరియు వాటి నిర్మాణాత్మకమైన గుర్తింపుపై ఆధారపడుతుంది: అనగా అనుభవము నుండి బహుమానము వరకు, అధికారము నుండి సేవ వరకు, బానిసత్వం నుండి స్వేచ్ఛ వరకు. 'చెడును తొలగించే న్యాయము' 'మంచి చేయడం అనేవి', బంగారు వాక్యంగా అదనంగా పేర్కొంటున్నారు ప్రభువు. వాటిని ప్రభువు మంచి సమరయుని కథలో తెలుపబడే ప్రేమగా అభివర్ణిస్తున్నారు. ఈ విధంగా చేయడానికి ఇది ఒక ఆహ్వానమే కాదు నిజమైన దేవుని దర్శనము లేక నిదర్శనము.

యేసుక్రీస్తు దేవుని యొక్క మార్గాన్ని తెలియజేయడానికి, ఆయన గాయపబడిన వ్యక్తికి దగ్గరవ్వటం అన్నటువంటి పోలికల ద్వారా ఇతర వ్యక్తులతో ఏ విధంగా ప్రవర్తించాలో తెలియజేసే మార్గం గురించి వెల్లడి చేస్తున్నారు.

గాయపడిన వ్యక్తి సహాయం నిమిత్తం, ఆయన ప్రక్కన మోకరిస్తూ, ఆయన యొక్క ఆర్థనాదాన్ని వినడానికి సిద్ధమయ్యారు మంచి సమరీయుడు. గాయపడిన వ్యక్తిని శరణార్ధుల సత్రంలో చేర్చి, ఆయన మార్గం గుండా ప్రయాణించాడు. మరల ఆయన పని తర్వాత, గాయపడిన వ్యక్తి యొక్క పూర్వ స్థితికి తీసుకురావడానికి సిద్ధమయ్యాడు. కాబట్టి ఇద్దరు వారి వారి మార్గాల గుండా ప్రయాణం సాగించవచ్చు. ఈ ఉపమానం, "దేవుడు ఏ విధంగా మానవునికి చేరువయ్యాడో" తెలియజేస్తూ మరియు యేసుప్రభువు వాటి యొక్క చారిత్రక మరియు ప్రగాఢమైన వ్యక్తిగాని, మానవుడు కూడా ఏ విధముగా దేవునికి చేరువవుతున్నాడో కూడా తెలియజేస్తుంది. ఆయన గాయపరుపబడిన స్థితి యొక్క ఆవశ్యకతను, సిలువపై విడువబడిన మనుష్య కుమారునిగా కూడా తనను తాను వ్యక్తపరుస్తున్నాడు. మరొక విధంగా, "మంచి సమరీయుడు" అనేది దేవుని యొక్క దయను ప్రతిబింబిస్తుంది. ఒక వ్యక్తి ఏ విధంగా తోటి సహచరుడుగా ఉండాలో తెలుసుకొనేవాడే దీనిని పొందగలడు. దేవుని ప్రేమ–దేవుని నుండి వచ్చి, సహోదరుని ప్రేమలో కలుపబడుతుంది. ఇది ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తు, పంచుకుంటుంది. ఒకే ఒక ప్రేమ ప్రక్రియలో దేవుడు మరియు సహోదరుడు పరస్పర కలయిక కలిగి ఉంటారు. ఇదే యేసుక్రీస్తులో జరిగినది, ఆయన అడిగిన గొప్పప్రేమ ఒక ప్రేమగా మారిపోయాడు (యోహాను 13:34; 15:12–13).

### యేసు క్రియలు

యేసు చేసిన ఉపన్యాసాలు ఆచరణాత్మక జ్ఞానంను పెంపొందిస్తున్నాయి. వాక్కు క్రియకు దారితీస్తుంది. యేసు జీవితం మాటలతో ముగియలేదు, ప్రభోదాలతో పరిపూర్తి కాలేదు. అదే ఆచరణ రూపంలోనికి మారుతుంది. క్రియాశీలకంగా సాగుతుంది. ఒకవేళ యేసుప్రభువు తన యొక్క ఇహలోక జీవితాన్ని, మరణ పునరుత్థానాల ద్వారా ముగించక పోయినట్లయితే ఆయనను ఎవరు గుర్తుంచుకునేవారు కాదు. అందుకనే ఆయన యొక్క జీవితం మొత్తం బహిరంగంగా యోర్ధాను నదిలో బాప్తిస్మ యోహాను గారి చేతుల మీదుగా బప్తీస్మం పొందినప్పటి నుంచి మొదలయింది (మార్కు 1:9–11; మత్తయి 3:13–19;

లూకా 3:21-22; యోహాను 1:31-39). ఆది క్రైస్తవ సంఘాలకు ఈ సంఘటనను సమర్పించడం సులభమైన విషయం కాదు, ఎందుకంటే ఇక్కడ ఒక ప్రశ్నకు తావు ఇవ్వడం జరుగుతుంది. అది ఏమిటి అంటే? యేసుప్రభువు తన యొక్క పాపాల నుండి శుద్ధి పొందడం అవసరమా అని. వాస్తవానికి, ఈ సంఘటనకు కథనాలు, కారణాలు చాలా ఉన్నాయి. దేవుని యొక్క చొరవకై వేచియున్న సాధారణ ప్రజలు అనగా, చీకటి ముసుగులా ఉన్న నజరేతునకు తరలి వెళ్లటం. ఏది ఏమైన, పాప మన్నింపుకై ఆయన పొందిన జ్ఞానస్నానం ద్వారా, ఆయన ఒక నిజమైన ప్రవక్తగా ఆయన బోధనలు అంగీకరించదగినవిగా గుర్తింపును పొందాయి (మత్తయి 3:15). జ్ఞానస్నానం అనే సాంగ్యం ద్వారా, ఆయన యొక్క పాత్ర ఏమిటి అని చూపించాడు - అదే “లోకమును సకల పాపముల నుండి రక్షించే” (యోహాను 1:29). వానిగా సువార్త బోధించే విధంగా, ఏ విధంగా యేసు బోధించిన మరియు చేసిన క్రియల ద్వారా దేవుని యొక్క ప్రతిబింబం ఈ జ్ఞానస్నానంలో దాగియుంది. మనం స్పష్టంగా గ్రహించవచ్చు: దేవుని కుమారుడైన యేసు, ఆయన బలమైన తీర్పును లేదా పాప క్షమాపణలను ఇస్రాయేలీయుల నియమాలకు మరియు సంస్కృతికి భిన్నంగా చేయడం జరుగుతుంది. దేవుడు ఎప్పుడు కూడా నూతన రక్షణం కొరకు సిద్ధంగా ఉంటాడు, అదే విషయం మనం క్రీస్తులో కూడా చూడవచ్చు - దేవుడు ద్రాక్షతోటలోకి తన సేవకుడు పంపించిన తరువాత తన కుమారుని పంపించాడు (మత్తయి 12:1-12). అన్నిటికంటే ముఖ్యముగా సువార్తీకులు చాటు ఒక సత్యం: “జ్ఞానస్నానం రక్షకుడైన యేసుక్రీస్తుని ప్రాముఖ్యత తన తండ్రి ద్వారా పవిత్రాత్మ ద్వారా యోర్ధాను నదిలో ప్రకటింపబడింది”. యోర్దాను నది సంఘటనలో మూడు విషయాలు మిళితమై ఉన్నాయి. అవి, యేసు వినయం, ఇస్రాయేలీయులతో ఏకత్వం, ఆయనను ఆహ్వానించిన జ్ఞానస్నానం, అవి అన్ని కూడా ఆయన యొక్క గొప్పతనాన్ని చూపిస్తాయి అదే విధంగా తండ్రి మరియు పవిత్రాత్మ ఇరువురు కూడా ఏక స్వరముతో “రక్షకునిగా” ఆయనను అభిషేకించడం జరిగింది.

అందుకనే యేసు తన “రక్షణ ప్రయాణాన్ని” పరలోక రాజ్యం గురించి అయిన మాటలలో ప్రస్తావిస్తాడు. దానికి కొనసాగింపుగా కొన్ని కార్యాలు ఆవిష్కరిస్తాడు.

దైవరాజ్య ఆగమనమును స్వేచ్ఛ క్రియలు, స్వస్థతలు, అద్భుతాలు, భూత వైద్యం ద్వారా తెలియపరుస్తాడు. సువిశేషాలలో సుమారు 20 అద్భుతకార్యాలు, స్వస్థతలు కనిపిస్తాయి మార్కు సువార్తలో పేర్కొన్న అద్భుతాలు అన్ని, సైతానుకు వ్యతిరేకంగా చేసే సంజ్ఞలుగా మనం చూస్తాం. మత్తయి సువార్తలో యేసు తన యొక్క వాక్కు అధికారంతో, ప్రభావంతో అద్భుతాలు చేయటం చూస్తాము (మత్తయి 4:23, 9:35). లూకా గారి సువార్తలో ఆయనను అద్భుతాలు చేసేవానిగా, అంతిమ ప్రవక్తగా చూపించటం జరుగుతుంది (అపో 10:38). యోహాను గారి దృష్టిలో ఆయన అద్భుతాలు అనేవి "సంజ్ఞలుగా" మరియు 'దేవుని దర్శనం'గా గోచరమవుతాయి. అందుకనే యేసుప్రభు ఈ విధంగా హెచ్చరిస్తున్నాడు. గుర్తులను అద్భుతాలను చూస్తే తప్ప మీరు విశ్వసింపరు" (యోహాను 4:48) అని వారితో "రొట్టెలు తిని సంతృప్తులైనందున నన్ను వెదకుచున్నారు. నా అద్భుతకార్యాలు చూచికాదు అని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 6:26) అని కూడా వారికి తెలియజేస్తున్నాడు. స్వస్థతలు కాకుండా, సువిశేషంలోనే అద్భుతాలు విరణలు కాకుండా, యేసుప్రభువు చేసిన ఇతర క్రియలు: తుఫానును గద్దించుట (మార్కు 4:35-41) ఐదువేల మందికి ఆహారం (మార్కు 6:32-44), యేసు నీటిపై నడక (మార్కు 6:4-52).

యేసుప్రభువు చేసిన క్రియలు, వాటితో ముడిపడి వున్న అనేక విషయాలు మరియు వ్యక్తిగత విషయాలు అన్ని కూడా ప్రజాదరణ కోసం చేసినవి కాదు. దానికి పూర్తి విరుద్ధంగా చేసినవి. ముఖ్యంగా మార్కు సువార్తలో "రక్షకుని రహస్యం" గురించి చూడగలం. ఆయన అద్భుతాల వలన వచ్చు కీర్తికి దూరంగా ఉంటున్నాడు. దేవుని యొక్క మహిమను ప్రదర్శించునట్లుగా, దేవునికి ప్రాముఖ్యత ఇచ్చుట మనకు ఈ అద్భుతాల ఉద్దేశ్యంగా కనిపిస్తుంది. ఇవి అన్ని కూడా చూపించిన అద్భుతాలు విశ్వాసాన్ని గుర్తు చేయడానికి మరియు వివరంగా చెప్పడానికి (లూకా 17:6; మార్కు 11:23; మత్తయి 21:21). కొన్ని సందర్భాలలో చెప్పడానికి మరియు కొన్ని సందర్భాలలో అనుసరించడానికి ఈ అద్భుతాలు ఉపకరిస్తాయి. ఏది ఏమైన ఈ రకమైన విశ్వాసం పూర్తిగల విశ్వాసం కాదు, అవి విశ్వాసానికి ప్రారంభం. అవి దేవునితో కలిసి ఉండటానికి సహకరిస్తాయి. వాటి

ద్వారా యేసుప్రభువు తనను తాను తెలియపరచుటయే కాక, తండ్రిదేవుని ప్రజలలో లోకంలో చూపించాడు. ఇవి అన్ని కూడా దేవునితో దృఢత్వం చెందడానికి యేసు చేసిన క్రియలు. ఆయన కేవలం సత్యంను మాత్రమే ఆశ్రయిస్తాడు. ఆయన మనల్ని చేయమనేది ఒక్కటే: 'ఆయన్ని అనుసరించి, ఆ మార్గంలో వచ్చే ఇబ్బందులను ఎదుర్కొంటు, మనల్ని మనం త్యజించుకొని సిలువను మోయాలి'. ఎవరైతే ఆయనను అనుసరిస్తారో మరియు బాధలను అధిగమిస్తారో వారు రక్షింపబడతారు. అందుకే నిత్యజీవం పొందాలంటే ఆయన ద్వారానే సాధ్యమౌతుందా. అందువలన అద్భుతాలు అనేవి సృష్టిని రక్షించేవి కాదు కాని అవి నీతిపరమైన భవిష్యత్తును క్రీస్తులో చూపించడానికి మాత్రమే దోహదపడతాయి.

## యేసు సంబంధ బాంధవ్యాలు

యేసుప్రభువు జీవితంలో అతని సంబంధాలన్నీ నిర్మాణాత్మకమైనవి. అతని పుట్టుక, పెంపకము, గమ్యమూ అన్నీ సంబంధాల మీదనే ఆధారపడి నిర్ణయించబడినాయి. అందువలననే ఈ సంబంధాల నుండి ఎవరూ మినహాయింపబడరు. ఇది యేసుక్రీస్తు యొక్క ప్రణాళిక. ఈలాంటి బాంధవ్యాలతో యేసు తనలో తాను ఒక మానవునిగా ఎరుకపరచుకుంటూ, తనకు ఎదురయ్యే విబేధాలకు భయపడని వ్యక్తిగా కనిపిస్తాడు.

ఒకవేళ యేసుప్రభువుకే దైవలక్షణాలన్నీ వర్తింప చేస్తే, తండ్రిదేవుడు కుమారుని ద్వారా తన దైవత్వమును ఎరుకపరిచాడనే సంతిని మరచిపోయే ప్రమాదముంది. అందువల్ల తన పూర్తి గుర్తింపును తిరస్కరించకుండా ఉంటే, అంటే దైవత్వంతోపాటు మానవత్వమును కూడా అంగీకరించినప్పుడే అతని పెరుగుదలను, జ్ఞానమును, దయను, ప్రాయమును అభినందించవచ్చు. ఫలితంగా పైనుండి (దైవత్వం) ఒక దృష్టిని, క్రింద నుండి (మానవత్వం) ఒక దృక్పథం ప్రభుని రహస్యంతో పరస్పరం విభేదించుకోకుండా వాటి మధ్య సంబంధం తేటతెల్లమవుతాయి.

తన చిన్న వయస్సు నుండే మరియ యోసేపుల నుండి మాట్లాడటం, తినటం, తన బట్టలను తాను ధరించడం, మోషే చట్ట ప్రకారం ప్రవర్తించడం నేర్చుకున్నాడు. మరియమ్మగారి నుండి సాధు స్వభావమును, ధైర్యమును, యోసేపు నుండి బాధ్యతగా

ఉండటం మరియు ఆయన మనస్తత్వమును నేర్చుకున్నాడు. అతడు మానవ చేతులతో పని చేసాడు, మానవ మనస్సుతో ఆలోచించాడు, మానవ సంకల్పము నెరవేర్చడానికి మానవ హృదయంతో ప్రేమించాడు. అతడు ఒక్క పాపములో తప్ప అన్ని విషయాల్లో మనలో ఒకడుగా కన్య మరియమ్మ ద్వారా జన్మించారు. దేవుడై ఉండి కూడా ఒక మానవుని వలె దేవుని కృపా అనుగ్రహము వలన అన్నింటినీ తెలుసుకున్నాడు. అందుకే హెబ్రీయులకు వ్రాసిన లేఖలో ఆయన గురించి ఈ భూలోక అనుబంధాల గురించి ఈ విధంగా వ్రాయబడింది. 'తాను దేవుని పుత్రుడై ఉండి కూడా తాను పొందిన బాధల ద్వారా విధేయుడై ఉండుట ఆయన అభ్యసించెను (5:8). తన విద్యా బోధలకు ముందే తనను తాను విశ్వసించడం, మరియ యోసేపుల నుండి పొందిన అపార ప్రేమకు కృతజ్ఞతను కలిగి ఉండడం నేర్చుకున్నాడు.

బాల్యంలో ఉండే సంబంధాలే కాకుండా సువార్తలు తెలియజేస్తున్నట్లు యోర్దాను నదిలో బాప్తిస్మ యోహానుతో తన అనుబంధం – తన తన బహిరంగ కాలానికి మొదటి అడుగుగా మారింది. తనను అనుసరించడానికి పిలుపునిచ్చినప్పుడు వచ్చిన కొంతమంది అనుచరులతో కూడా పరిచయాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. నాలుగు సువార్తల ప్రకారము యేసు తన శిష్యులను వెంబడించమని పిలవడం ద్వారా తన బహిరంగ కార్యక్రమాలను ప్రారంభించారు (మార్కు 1:16–20; మత్తయి 4:18–22; లూకా 5:1–11; యోహాను 1:35–51). వాళ్లు రోజూ చేసుకునే పని స్థలం నుండే వారిని ఎన్నుకొని ఒక నూతన కార్యాన్ని చేపట్టడానికి వారి కుటుంబమునకు వీడ్కోలు చెబుతూ తనను అనుసరించడానికి వారికి పిలుపునిచ్చారు. యూదా సాంప్రదాయంలో కనిపించే క్రీస్తు శిష్యరికం 'రబ్బీ శిష్యుల' వంటిది కాదు. ఆ శిష్యరికానికి ఇది భిన్నంగా క్రీస్తుప్రభుని పిలుపు ఉంటుంది. తమ జీవితాలనే ఫణంగా పెట్టి ఆయనను అనుసరించడానికి సిద్ధపడని వారికి, 'ఇది ఒక సాధారణ ప్రయాణం' కాదని, ఈ ప్రయాణంలో వారు సిలువను ఆలింగనం చేయవలసి ఉందని' కూడా హెచ్చరిక (మత్తయి 10:38, లూకా 14:27). ప్రజలు ఆయన అనుచరులుగా మారడం, అసాధారణ రీతిలో ప్రజలు ఆయన సభలో పాల్గొనడం మనకు ఆశ్చర్యంగా ఉండవచ్చును. సువార్తకారులు

నొక్కి ఒక్కానించేది ఏమిటంటే: ప్రభువుని శక్తివంతమైన బాణం ఎవరినో ఒప్పించాలనో, ఏదో చేయించాలని కాదు కానీ ఆయనను విశ్వసించి ఆయనతో సంబంధాన్ని పెంచుకోవడమే.

తన శిష్యులు విస్తారమైన పరిధిలో ఉండుటకు యేసు పన్నెండుమందిని సాంఘిక మతపరమైన తారతమ్యాలు లేకుండా ఎన్నుకున్నారు (మార్కు 3:13–19; మత్తయి 10:1–4; లూకా 6:12–16) వీరందరినీ 'తనతో ఉండుటకు పిలిచి సువార్త ప్రకటనను పంపుటకు మరియు దయ్యములను వెళ్ళగొట్టుటకు వారికి అధికారమిచ్చెను (మార్కు 3:14–15). యోనా పుత్రుడవగు సీమోనుకు పేతురు అని పేరుపెట్టి, సోదరులలో మొదటి స్థానంలో ఉండే ప్రాముఖ్యత కలిగించాడు. ఈ ప్రాముఖ్యత అధికారము, గౌరవాన్ని పొందే వ్యక్తిగా కాకుండా విశ్వాసం ప్రేమకు దృఢమైన సాక్షిగా ఉండడానికి ఇవ్వబడింది (మత్తయి 16:16–18; యోహాను 21:5–17). ఈ 'పన్నెండు' అనే సంఖ్య నూతన ఇశ్రాయేలు పన్నెండు గోత్రాలకు నమూనాగా ప్రాతినిధ్యం వహిస్తుంది. దైవప్రేరితమైన ఎంతో విలువైన ఈ సంఘము నూతన దేహాన్ని (క్రీస్తును) సూచిస్తుంది.

ఆయన సేకరించిన ఈ సంఘము అనేకమంది సోదరులతో ఒకే యజమానిగా తండ్రిదేవుని మాత్రమే గుర్తించే విధంగా ఉంటుంది (మత్తయి 23:8–12; యోహాను 13:13) వారి అంతర్గత సంబంధాలు ఒకరినొకరు సేవ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చేవిగా మారాలి (మార్కు 10:42–44; మత్తయి 20:20–28; లూకా 22:25–27). పురుషులు స్త్రీలు అనే బేధంలేక వారు ఒక కూటమి కావాలి (లూకా 8:1–3). యూదా శిష్యుల విషయంలో ఇది వేరే విధంగా ఉంటుంది. వీరందరూ యేసుని సువార్తా ప్రచారంలో (మత్తయి 5:27–28; 19:3–9) తోడుగా, ఆయన కార్యక్రమాలలో (లూకా 7:36–50) సహాయంగా, చివరకు ఆయన మరణం సమయంలో ప్రక్కనే ఉంటూ (మత్తయి 27:55; యోహాను 19:25), క్రీస్తు పునరుత్థానములో మొట్టమొదటి సాక్షులుగా నిలిచారు (యోహాను 20:11–18). ఇలాంటి ప్రజల సహవాసంలో ఆయన ప్రయాణిస్తూ, మాట్లాడుతూ, ఆలకిస్తూ తన జీవనం కొనసాగించాడు. వీరే ఆయన

స్నేహితులు. 'వారు ఆయనను ఎన్నుకొనలేదు. కానీ ఆయనయే వారిని ఎన్నుకొని వారి కోసం తన ప్రాణములను ఇచ్చే ప్రేమను కనబరిచాడు (యోహాను 15:13-16). అందుచేత యేసుకు స్నేహితులు అవసరమా అంటే? ఖచ్చితంగా సేవకుల కంటే స్నేహితులే ఎక్కువ కావాలి. అందువలన వారితో ఉన్న ఆయన సంబంధము వారిలో నమ్మకము, సత్యమైన ప్రియమైన ప్రేమను అందిస్తూ భయాన్ని తొలగించేటటువంటి ముద్రను వేస్తుంది (యోహాను 6:67). ఆయన వారి ప్రభువుగా, యజమానిగా వారికి మార్గం చూపించడం వాస్తవం, అంతేకాదు ఆయన తనను తాను వారి పాదాల వద్ద సేవకుడిగా ఉండడం వలన వారు కూడా సేవాపూరితమైన ఆత్మను కలిగి జీవించేటట్లు ప్రేరేపించాడు (యోహాను 13:13-14). వారిని ఐక్యంగా ఉంచడం ద్వారా వారి చుట్టూ ఉన్న ఇశ్రాయేలులు తిరిగి కలిసి ఉండాలనే భావన కలిగించి, మంచి గొర్రెల కాపరి తన గొర్రెల కొరకు ప్రాణమును ధారపోయునట్లు ఆయన కూడా తన ప్రాణము ధారపోస్తాడు (యోహాను 10:11) అని తెలియ జేస్తున్నాడు.

శిష్యులు ప్రభువుతో ఉంటూ ఆయన దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాడో చూచి నేర్చుకోవడం ద్వారా, విశ్వాసం, పరిత్యాగం, వినయం స్వాతంత్ర్యము అనే గుణాలను అలవరచుకొని, ఆయనను అనుకరించేలా వారు ఆయనకు ఆకర్షితులయ్యారు. యేసుప్రభువు తనను పంపిన తండ్రి చిత్తానికి లోబడి ఉండడం చూపించాడు (లూకా 2:49; యోహాను 4:34, 8:29). ఆయన జీవితం నిరాడంబరమైనది ఎందుకంటే జీవితము ఆహారము దుస్తులు ధరించటం కంటే విలువైనదని గ్రహించినవాడు (మత్తయి 6:25). ఆయనకు సొంత కుటుంబాన్ని నిర్మింపడు, ఎందుకంటే ఆయనకు తలదాచుకొనుటకు కూడా స్థలం లేదు (లూకా 9:58).

ఆ కాలంలో క్రీస్తుప్రభుని గొప్ప సవాలు: పురుషాధిక్యతను త్యజించుట. పురాతన పురుషత్వమునకు ఇది ఒక వ్యతిరేక క్రియ. ఇలాంటి సవాళ్లు యేసుకు ఎన్నో వచ్చాయి. ఒకరు తమ ఇంటిని కుటుంబాన్ని విడిచిపెట్టి పరలోకరాజ్యం కోసం నపుంసకులు కావడం గొప్ప సవాలు (మత్తయి 19:12). ఇటువంటి జీవితానికి

మహిళలకు కూడా ఆహ్వానము కలదు. ఈ విధంగా పరలోక రాజ్యం విస్తరణ కొరకు యేసుప్రభువు ఆయన శిష్యులు బ్రహ్మచర్యమును ఎంపిక చేసుకున్నారు.

మనము కాని స్త్రీలను ధర్మశాస్త్రము చదవకుండా, దేవాలయాలలోని ఆరాధనలో పాల్గొనకుండా, పాస్కా భోజనంలో పాల్గొనకుండా నిషేధిస్తే యేసు ప్రవర్తనను అర్ధం చేసుకోలేని మరియు యూదా చట్టమును అవలంబించేవారి వలె ఉంటాము.

సువార్తలలో కొందరు స్త్రీలు కనిపిస్తారు: ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన మగ్ధలా మరియమ్మ, స్వస్థత పొందిన పేతురు అత్త (మార్కు 1:29–33), మృత్యువు నుండి తిరిగి లేపబడిన యాయిరు కుమార్తె (మార్కు 5:21–24), యాకోబు బావి వద్ద సమరయ స్త్రీ (యోహాను 4), వ్యభిచారంలో పట్టబడిన స్త్రీ, క్షమింపబడిన పాపాత్మురాలు (లూకా 7:36–50) యేసును అనుసరించిన కొందరు స్త్రీలు (లూకా 8:1–3), బేతనియా గ్రామంలో పరిమళ ద్రవ్యంతో అభిషేకించిన మరియ (యోహాను 12:1–11), క్రీస్తు కొరకు విలపించిన యెరూషలేము స్త్రీలు (లూకా 23:27–31) యేసు భౌతిక దేహముకు సుగంధ ద్రవ్యమును అభిషేకించుటకై వెళ్ళిన కొందరు స్త్రీలు (మార్కు 16). ప్రతీ సందర్భములో యేసు తన వ్యక్తిగత అనుభవము నుండి స్వతహాగా ప్రేమను పంచడం ద్వారా పరస్పర అన్యోన్యతను పెంచుతున్నాడు, ఇతరులు తన ప్రేమ మార్గం వైపు మరలే విధంగా ఆయన సంజ్ఞలు వారిని ఆహ్వానిస్తాయి. స్త్రీలు ఎప్పుడూ యేసును 'పరిమళ ద్రవ్యముతో' అభిషేకించేవారు. ఈ చిహ్నం ఆయన మరణమునకు పునరుత్థానమును సూచిస్తుంది (యోహాను 12:1–8).

సాధారణంగా స్త్రీలతోపాటు యేసు చిన్న పిల్లలతో ప్రత్యేకమైన సంబంధం కలిగి ఉన్నాడు. 'నిరాడంబర జీవితం', నిర్మలమైన మనస్సు వారి నుండే నేర్చుకోవాలి (మార్కు 10:13–16, మత్తయి 18:3) వారి స్వభావము కలిగి ఉండాలి. (మత్తయి 9:36–37; మత్తయి 18:2,5) వారిని చెడు త్రోవకు మరల్చరాదు (మార్కు 8:42). సంపూర్ణంగా దేవుని మీద ఆధారపడి ఉండాలి (మార్కు 10:13–14). సమాజంలో తక్కువ వారిగా పరిగణించే వారికి అనారోగ్యులకు పాపులకు, స్త్రీలకు, చిన్న బిడ్డలకు ఆయన సాన్నిహిత్యం ఎప్పుడూ ఉంటుంది. దేవుడు వారికి మంచి

భవిష్యత్తును ఏర్పరుస్తారు అను నమ్మకాన్ని విశ్వాసాన్ని యేసు అందిస్తున్నాడు. ఆయన ప్రత్యేక శ్రద్ధ, ప్రేమ, అనారోగ్యముతో ఉన్న ప్రజలకు, బాధపడుతున్న వారికి, చెవిటి మూగ వారికి (మార్కు 7:31-37), గ్రుడ్డివారికి (యోహాను 9:1-4), మూర్ఛతో ఉన్నవారు (లూకా 9:38), మశూచి కలిగినవారు (లూకా 14:2), రక్తస్రావంతో ఉన్న వారికి (మత్తయి 9:20-22) ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు "యేసు గలిలీయ ప్రాంతమంతటా పర్యటించుచు పరలోకరాజ్యపు సువార్తను గూర్చి ప్రసంగించుచు ప్రజల వ్యాధి బాధలను పోగొట్టుచుండెను" (మత్తయి 4:23). ఎవరైతే బాధలతో సతమతమవు చున్నారో వారికి యేసుని సాన్నిహిత్యం, ఓదార్పు, స్వస్థత ఉంటాయి. అదే విధంగా పాప బలహీనతతో వున్న మనిషిని లేపటానికి ఆయన ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాడు (మత్తయి 9:5-6).

ఆయనకు వ్యతిరేకంగా ఉన్న వారితో, తిరస్కరించు వారితో శత్రువులతో కూడా యేసు సంబంధంలోకి ప్రవేశిస్తాడు. ఆయన మాటలతో, కార్యములతో ఒక క్రొత్త మార్గంలోకి తెరవబడుతుంది. క్షమించడం అనేది అత్యున్నతమైన గుణమని యేసు తన శిష్యులకు బోధించినాడు (మత్తయి 5:43-48; 6-14; 18:21-22,35, లూకా 6:36, 15:11-32, 17:3).

పేతురు తిరస్కారం (యోహాను 21:15-19). శిలువ మీద ఉన్నపుడు  (మార్కు 23:34). వ్యక్తిగత అనుభవంలోకి నడిపిస్తాయి (మత్తయి 2652). అందువలననే యేసుకు సంబంధించినంత వరకు యేసుకు ఎవరూ శత్రువులులేరు కానీ వారు చేస్తున్న దుష్ట క్రియలకు క్షమాపణలు ప్రజలు కోరి, వారి తప్పులను వారు తెలుసుకోవాలని ఆయన తన శిష్యులకు బోధింప ప్రయత్నించారు. ఇది కేవలము దేవుని అనుగ్రహం వల్ల మాత్రమే సాధ్యమని ఒక మానవునిగా అవగాహన కలిగి దాని కొరకై వెదకాలి (లూకా 11:4).

ఈ స్థిరమైన పరస్ప సంబంధాలకు కారణం ఆయన ప్రేమ. యేసుకు ఎదురుపడిన వారందరితో ఈ సంబంధాలను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ విధంగా తనను తాను నిలదొక్కుకొని జీవించడానికి ప్రేరణను శక్తిని తన తండ్రియైన దేవుని

మీదే ఆధారపడి ఆయన దృష్టినంతటిని ఆయన మీద నిలిపేవాడు. యేసుని ఉనికికి ఎటువంటి సమాధానం వెంటనే లేకపోయినా ప్రార్థనను మాత్రము అంటిపెట్టుకొని జీవించెను (మార్కు 15:34). ప్రార్థనలో ఉన్న ఈ సన్నిహిత్యం వల్ల కుమారుడైన క్రీస్తు ప్రభువును అర్థం చేసుకోగలము, ఆయనకు దగ్గరగా రాగలము, దీని ద్వారా ఇశ్రాయేలు దేవునిగా, విశ్వప్రభునిగా, చరిత్రకు, పవిత్రతకు, దయకు, ప్రేమకు విశ్వాసం కలిగిన వాడిగా గుర్తించవచ్చును. చిన్న పిల్లలను చూచి ఆనందించడం (లూకా మత్తయి 11:25), తన స్నేహితుడైన లాజరుకు పునర్జీవము ఇవ్వటం (యోహాను 11:41-42), శిష్యుల ఐక్యత కొరకు విన్నపము, భవిష్యత్తు సంఘము కొరకు (యోహాను 17). ఆయన బాధలు (మార్కు 14:36). ఆయన విలాపము (మార్కు 15:34). శిలువపై ఉండడం (లూకా 23:46). ఇంకా ద్రవించిన హృదయముతో చేసిన అనేక రకమైన క్రీస్తు ప్రార్థనలు. ఆయన శిష్యులు వాటిని శ్రద్ధతో సేకరించి, వాటికి సజీవ సాక్షులుగా ప్రతీ క్రైస్తవ ప్రార్థనలో చేర్చారు. ఈ సందర్భాలు మరియు ఇతర ప్రార్థనా సందర్భాలు ఒక సత్యాన్ని తెలియజేస్తాయి. అదేమిటంటే యేసు ఇదంతా తనంతట తాను గాక తన తండ్రితో అతనికున్న సన్నిహిత సంబంధం వలననే చేయగలిగాడు.

## 3. యేసుని అంతిమ లక్ష్యం - దాని పర్యవసానం

యేసుప్రభువు యొక్క గమ్యాన్ని అర్థం చేసుకోవడానికి, సువార్తల్లో అత్యంత కీలకమైన భాగాన్ని పరిగణలోనికి తీసుకోవడం అవసరం: అవి అతని శ్రమలు మరియు మరణము. సువార్తలను వ్రాయడానికి ఇవే ప్రారంభ సంఘటనలు. ఆయన శ్రమలు, మరణం గురించి వ్రాసిన తరువవాతే ఆయన మాటలు, క్రియలను జతచేసారు. "ఆయన అందరిని స్వస్థపరుస్తు, అందరికి మంచి చేయసాగాడు అని" (అపో 10:38). యేసు యొక్క జీవితానికి ఈ 'అన్యాయమైన తీర్పు' ఇవ్వాలని మనం ప్రేరేపించబడవచ్చు - మన ఎంపికను సరళీకృతం చేయటం ద్వారా ఇది దైవీక కార్యంగాను లేదా మానవీయ కార్యంగాను చెప్పుతాము. యేసు ఎందుకు ఇంత దారుణముగా చనిపోయారు? అయితే ఇటువంటి తటస్థ ప్రశ్నలకు ఒక సులభమైన జవాబును చెప్పలేము.

చారిత్రక స్థాయిలో, మనము పునరావృతమయ్యే అనేక సన్నివేశాలను పరిశీలిస్తున్నాము; విశ్వాస వివరణ స్థాయిలో, అపోస్తలుడైన పౌలు సూత్రీకరించిన ఒక ప్రాథమిక జవాబు ఉంది: “లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మరణించెను (1 కొరింతీ 15:3). ఇప్పుడే మనము ఈ రెండు స్థాయిలను కలిపే అంశమును ఊహించగలము: యేసు నిజముగా “దుష్టుల చేతిలో సిలువకు వ్రేలాడదీయబడ్డాడు” (అపో 2:23). కానీ దీనికన్నా ముఖ్యమైనది ఏమిటంటే, ఈ విధ్వంసక ఉద్దేశమును ఆయన తన జీవితంలో ఉచిత ప్రేమ బహుమానంగా ఇవ్వగల అవకాశంగా మార్చుకున్నారు: “ఇది ఎవరూ నా నుండి తీసుకోలేరు, కాని దీనిని నేను నా స్వతహగా ఇస్తున్నాను” (యోహాను 10:18) మరియు తండ్రి తన కుమారున్ని ప్రపంచానికి ఇస్తున్నారు (యోహాను 3:16). యేసు ఈ ఆశ్చర్యకరమైన మరియు మర్మమైన ప్రతికూల పరిస్థితికి ఉద్దేశం లేకుండా కాదు, లేదా అంతిమ అమరికై నిర్భంధించబడడం ద్వారా కాదు, కాని ‘పూర్తి అవగాహనతో’ వచ్చారు.

యేసుప్రభువు జీవితం చివరి దశలో జరిగిన ప్రధాన అంశాలను మరల పరిశీలిద్దాము. ఎందుకంటే ఆ సంఘటనలు ఆయన జీవితంలో సూత్రాధారం: చెప్పిన అన్ని విషయాలు జరిగినప్పుడు, సువార్తల యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఆయన మరణానికి కారకులైన వారిని దోషులుగా పరిగణించడం కాదు కాని భవిష్యత్తు వైపు చూడడమే, ఆయన మరణము యొక్క ప్రయోజనం ఏంటి అని చెప్పడమే. అప్పుడు ‘ఎందుకు’ అనే ప్రశ్న చెల్లుబాటు అయ్యేదిగా ఉంటుంది: ఎందుకంటే, ఆయన శ్రమలు మరణం ఒక సాధారణ కారణాలుగానే కాకుండ (ఎక్కడ నుంచి? ఎవరి వల్ల?) ఒక తుది విలువను కలిగి ఉన్నాయి (ఎందుకోసం? ఏ గమ్యం కోసం?).

## సిలువపై మరణానికి సైతం ‘సై’

యేసు తను సమకాలీనులలో ఏర్పరచుకున్న అత్యంత సంక్లిష్టమైన సంబంధం ఎవరితో అంటే, యిస్రాయేలు యొక్క మతపరమైన అధికారులతో. ఆ సంబంధం విజయవంతం కాలేదు అని నిస్సందేహంగా చెప్పగలము. దేవాలయాల

అధికారులతో, పరిసయ్యులతో, సద్దూకయ్యులతో, యాజకులతో, వేదాంత పండితులతో ఆయనకు ఉన్న సంబంధంలో ఆయన వారితో గంటలు తరబడి మాట్లాడాడు. సుదీర్ఘ చర్చలు మరియు తీవ్రమైన వాగ్వివాదాలు జరిపాడు. కొందరు, నీకొదేము మరియ అరిమత్తయి అగు యోసేపు (యోహాను 19:38–39) వంటి వారు గౌరవప్రదమైన సంబంధం ఆయనతో పెట్టుకోవటంలో విజయవంతు లయ్యారు – కాని అనేకమందితో ఆ సంబంధం సంగ్రహమునకు దారి తీసింది. మరియు ఆయన మరణ శిక్షకు కారణమైంది.

క్రీస్తుప్రభుని, మతపెద్దలు, అధికారులు తమ విశ్వాసానికి ప్రమాదకరమైన వ్యక్తిగా పరిగణించారు. ఎందుకంటే ప్రజలలో తమపై ఉన్న విశ్వాసము క్షీణించిపోతుందని భావించారు. కాబట్టి క్రీస్తుప్రభుని అపాయకరమైన వ్యక్తిగా చూసారు. క్రీస్తుప్రభువు బోధనలు, విశ్వాసం కార్యరూపం దాల్చడం వలన, ఒక ఉద్రిక్తత పెరిగిపోతుంది. గొడవలు కూడా జరుగుతాయి. అందువలననే, క్రీస్తుప్రభువు దైవరాజ్యం గురించి బోధించినప్పుడు, ధర్మశాస్త్రాన్ని పునరుద్ధరించినప్పుడు, పూర్వుల సంప్రదాయాలను లెక్కచేయలేదు (మార్కు 7:5) అని వారు నినదించారు. మనిషి ఎదుగుదల గురించి క్రీస్తుప్రభువు క్రొత్తగా ఆలోచించి 'విశ్రాంతి దినము మానవుల కొరకే కాని.. మానవులు విశ్రాంతి దినము కొరకు కాదు' అని పలికాడు. వారు ఆయన నూతన చట్టాన్ని నిరాకరించారు. లేవియకాండము బోధించిన ప్రకారముగా కాదుగాని, "మనుష్యుని మలినపరచునది నోటి నుండి వెలువడునదేగాని, నోటిలోనికి పోవునది కాదు" అని బోధించాడు. మనిషి యొక్క అంతరంగికమే తన జీవిత ఎదుగుదలకు మూలం అని నేర్పించాడు. ఇవన్నీ వారికి మింగుడుపడని సత్యాలుగానే మిగిలిపోయాయి. ధర్మశాస్త్రమును గురించి ప్రభువు బోధించిన విషయాలు మత పెద్దలకు ఒక ప్రశ్నగా మారింది. విశ్రాంతి దినము మనిషి పూర్తి మంచితనమును గురించి ఆలోచించాలని గాని మనిషి నాశనం గురించి కాదు. క్రీస్తుప్రభువు పండుగలలో సంపూర్ణముగా పాలుపంచుకున్నాడు. క్రీస్తుప్రభువు తన సంప్రదాయం గురించి చర్చించడం జరిగింది. పరిసయ్యులు, ధర్మశాస్త్రమును వివరిస్తున్నట్లు లేవు, వాటిని వ్యతిరేఖిస్తున్నట్లున్నాయని తలంచారు కాని నిజానికి యేసుప్రభువు

ధర్మశాస్త్రాన్ని రద్దు చేయడానికి రాలేదు, దానిని పరిపూర్తి చేయడానికి వచ్చియున్నాడు (మత్తయి 5:17).

కొన్ని ఉదాహరణలు తీసుకుంటే, పరిసయ్యుడు సుంకరి దేవాలయానికి ప్రార్థనకు వెళ్లినప్పుడు యేసుప్రభువు వారి ఉద్దేశాలను వెలుగులోనికి తీసుకు వస్తాడు (లూకా 18:9-14), వంచకులైన ధర్మశాస్త్ర బోధకులారా! పరిసయ్యులారా! మీరు మనుష్యుల యెదుట పరలోక ద్వారమును మూసివేయుచున్నారు (మత్తయి 23:13). విశ్రాంతి దినమున ప్రార్థన మందిరము వద్ద ఉన్న ఊచ చేయి గల వానిని స్వస్థపరచుట (లూకా 6:1-11). యేసుప్రభువు దేవాలయమును శుభ్రపరచుటను గురించి మరియు దేవాలయము పతనమును గురించి ప్రవచించడం చూసిరి (మార్కు 11:58). నాలుగవ సువార్తలో క్రీస్తుప్రభువు లాజరును సమాధి నుండి జీవముతో లేపుటను (యోహాను 11:53). ఇప్పటి వరకు ఏదైతే స్థిమితముగా ఉందో, ఆ అద్భుతమును చూసి అర్థం చేసుకోలేక భయముగా మారిపోయింది. ధర్మశాస్త్రము నెరవేర్చబడి, దేవాలయము పతనమైతే, సమస్తము మారగలదు.

క్రీస్తు ప్రభువు యెరూషలేమునకు తరుచుగ వెళ్లుచుండేవాడు. అక్కడ ప్రజలు చెట్టు రెమ్మలను పట్టుకొని పిల్లలు, ప్రజలు, మట్టిమార్గంలో వారు ప్రభువును పవిత్ర నగరం వైపు మార్గం చూపుతూ ఉండేవారు. ఒక పెద్ద మనిషి కొండ మీద ముందుగా కూర్చున్నట్లుగా విక్రమ రాజు నడుస్తున్నట్టుగా, తమ శిష్యులలో ఉత్తేజాన్ని నింపుతు ప్రజలు జయజయ నాదములు పాడారు (మత్తయి 21:12). ప్రభువు ఎందుకు పాస్కా పండుగకు వచ్చారో వారికి తెలియదు. క్రీస్తుప్రభుని గురించి విన్న విషయాలు, చివరకు ఆయనను చూడడం ఆ ప్రజలలో ఎంతో ఆనందాన్ని నింపాయి. యేసుప్రభువు తను మత విశ్వాసం గురించి ఇశ్రాయేలు మత పెద్దలకు చెప్పి వారితో సఖ్యపడడానికి వచ్చారా? లేదా తనకున్న జనాదరణను చూపి తన శత్రువులతో ఎదురుదాడి చేయడానికి వచ్చారా? ఆయనను అక్కడకు వెళితే తప్పకుండ బంధిస్తారని తెలిసి కూడా అక్కడికి ఎందుకు వచ్చారు? ఆయన నిత్యము బోధించే దేవుని రాజ్యము, అప్పటికే ఏర్పాటు చేయబడ్డ బోధనలకు వ్యతిరేకంగా లేదా?

క్రీస్తు ప్రభువు యెరుషలేముకు పట్టబోయే దుర్గతిని ముందుగానే చూసి విలపిస్తున్నారు (లూకా 19:41-44). కాని ఇప్పుడైతె అక్కడకు వెళ్లారు, దానిని ప్రేమించడం కొనసాగించడానికి, చెదరిన వారిని చెంతకు చేర్చడానికి, దాని శిధిలాల నుండి పుట్టబోయే ప్రజలను సమీకరించడానికి వెళ్లారు. పరిశుద్ధ నగరంలో యావె ప్రభువు యొక్క అద్భుతక్రియలను గుర్తు చేసుకున్నారు: ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించుట, మరణ శిక్ష విధించు దూత నుండి తొలుచూలు పిల్లలను కాపాడుట, మరియు పవిత్ర భూమికి నడిపించుట. యేసు ప్రభువు కూడ తన "నిర్గమనమును యెరుషలేము నుండి మొదలుపెట్టాలని కోరుకుంటున్నారు – ఆయన దాని గురించి మోషే ఎలిషాలతో దివ్యరూపధారణ సమయంలో మాట్లాడారు (లూకా 9:31) – చివరకు అది నెరవేరబోతుంది. తన చుట్టూ ఉన్నవారు ఆనందముగ కీర్తనలు పాడుతు, మహిమ పాడుతు, శాంతిని ప్రకటించు పండుగ వాతావరణంలో ఉన్నారు. కాని వారికి తెలియని విషయమేమిటంటే అతి త్వరలో వారే ఆయనను, వారి మనస్సులో ఆలోచనలో తృణీకరించబోతున్నారు.

అయితే యేసుప్రభువు తన చివరి పాస్కా పండుగకు యెరుషలేముకు వెళ్లాలనుకున్నపుడు ఆయనలో ఉద్రిక్తత ఎంతో ఎత్తులో ఉండి ఉంటుంది. ఎందుకంటే ప్రభువుకి యెరుషలేంలో ఏం జరుగుతోందో ముందుగానే తెలుసు. మరి అక్కడకు ఎందుకు వెళ్ళారు? ఆయన గమ్యానికి ఒక అర్థం ఇవ్వడానికా లేదా వారి కుట్ర నుండి తప్పించుకోవడం అసాధ్యమని తెలుసుకొని వెళ్ళాడా? ఇటువంటి ప్రశ్నలు యేసుప్రభువు యొక్క స్వీయ జ్ఞానం గురించి, తన విషాదభరితమైన అంతం గురించిన తన అవగాహన గురించి ప్రశ్నిస్తున్నాయి. యేసు ప్రభువుని గురించిన మన జ్ఞానం వేరేవారి సాక్షాలమీద ఆధారపడి ఉంది. కాబట్టి ఆయన అంతర్గత ఉద్దేశాను అర్థం చేసుకోవడం చాలా కష్టం. కాని యేసుప్రభువు యొక్క బోధనలు మరియు కొన్ని క్రియలను పరిశీలించడం ద్వారా ఆయన లోతైన ఉద్దేశాలను గుర్తించగలం. ఇలా ఆయన ఉద్దేశాలను కనుగొనలేకపోతే, సువార్తీకుల వివరణ పూర్తిగా ఏక పక్షంగా ఉంటుంది అని

మరియు యేసుప్రభువు గురించి చారిత్రక లేదా విశ్వాస విషయాలను వ్యర్థములుగా మిగిలిపోతాయి.

యేసు యొక్క స్వీయ జ్ఞానం గురించి మరింతగా తెలుసుకోడానికి – "క్రీస్తు మెస్సియ", "మనుష్య కుమారుడు" మరియు ప్రధానంగా "కుమారుడు" వంటి శీర్షికలను విశేషించడం ఉపయోగకరమైనది. ఈ శీర్షికలు యేసు నోటి నుండి వచ్చాయా లేక వేరే వారి నోటి నుండి వచ్చాయా అని విషదీకరిస్తే, యేసు యొక్క నిజమైన ఉద్దేశాలను తెలుసుకోడానికి అస్కారం ఉంది:

– ఆయన దేవుని కుమారుడని మరియు ద్రాక్ష తోటలోనికి పంపబడ్డాడని ఆయనకు తెలుసు (మార్కు 12:1–9).

– ఆయన అనేకుల విమోచనార్ధం తన జీవితం ఇవ్వాలని వచ్చారు (మార్కు 10:45).

– తండ్రి ఆయనను పంపించారు (యోహాను 6:44, 8:16), అందువలన

– ఆయన శ్రమలు అనే పాన పాత్రము నుండి పానము చేయడానికి సిద్ధంగా ఉన్నారు (మార్కు 10:38–39, 14:36).

ఒకవైపు మరణమును గురించిన ప్రస్తావించుకుంటు మరణాన్ని గురించిన ప్రతి చిన్న విషయాన్ని వివరిస్తుంది. ఎందుకంటే ఆ సంఘటనను ఉత్థానం తరువాతి సంఘం తెలియజేస్తుంది (మార్కు 8:31–33, 9:30, 10:32). ఆయన చివరి పాస్క భోజనమే ఆయనను స్వీయ సమర్పణ మరియు ఆయన మరణం దగ్గరలో ఉంది అని మనకు తెలియజేస్తుంది. ఆయన యూదుల పాస్క భోజనమును జరుపుకోలేదు. ఆ పాస్క భోజనానికి క్రొత్త అర్థాన్ని ఆయన ఇచ్చారు. అందుకనే ఆయన పాస్క ఆచారాన్ని ఆచరించకుండ తన చివరి పాస్కను జరుపుకున్నారు. పాత దాన్ని పూర్తిగా తిరస్కరించకుండా, దానిని క్రొత్త అర్థంతో క్రొత్తగా నెరవేర్చారు. ఈ విధంగా యేసు తన క్రూరమైన మరణాన్ని జ్ఞాపకార్థాన్ని విందు రూపంలో, తన ప్రేమ ఆనందాన్ని మనతో పంచుకోవాలని కోరుకున్నారు. అలాగే

మనము ఈ పాస్కాను జరుపుకున్నప్పుడెల్ల ఆయన రాకకై ఎదురుచూడాలని, సిలువ నీడలో, పునరుత్థాన వెలుగులో దీనిని జరుపుకోవాలని ఆయన అభిలషించాడు.

**ఆయన క్రియలు మరియు బోధనలు**

– రొట్టెను ఆశీర్వదించి, రొట్టె విరుచుట ద్వారా యేసు తన హింసాత్మకమైన మరణాన్ని ఇతరులకు ఉచిత బహుమానముగా మలచి తనను తాను సమర్పించుకున్నారు.

– పానపాత్ర మీద ఆయన పలికిన పలుకుల ద్వారా మనుష్యులందరిని తన విధేయతలోనికి పిలుచుకునే ఉద్దేశాన్ని ప్రకటించారు. తద్వారా ఒక నిర్దిష్టమైన, శాశ్వతమైన ఒడంబడికను ఏర్పాటు చేసారు.

– చివరగా, ఈ చర్యను పునరావృతం చేయాలని ఆదేశిస్తారు – “నా జ్ఞాపకార్థం దీనిని చేయుడు (లూకా 22:19). తొలినాటి శ్రీసభ దీనిని బలపరిచింది. ఈ చర్య యూదుల పాస్కా భోజనానికి సూచన కాదు గాని యేసు యొక్క పాస్కా భోజన సమయంలోని క్రొత్త చర్యలను సూచిస్తుంది. అందరిని ఆయన వైపు ఆకర్షిస్తుంది.

ఆ సమయం ఇప్పుడు వచ్చింది (యోహాను 17:1). శ్రమల పానపాత్రమును తన నుండి తొలగించుమని కుమారుడు తండ్రిని అడగడమే మిగిలింది. ప్రేమ చివరి అంతస్తుకు చేరుకున్నపుడు తనను తాను త్యజించుకోవడం అవసరం (మార్కు 14:36). యూదా పెదవుల నుండి యేసు చెవులకు మనకు వినిపించని మాటలు వెళ్ళాయి. అప్పుడు యేసు “స్నేహితుడా” అని ప్రత్యుత్తరం ఇచ్చారు (లూకా 22:47-48). ఎవరైతే యేసుతో కలిసి ఒకే బల్ల నుండి భోజనం చేస్తారో, ఆ వ్యక్తి ద్వారానే ఆయనకు మొదటి దెబ్బ తగిలింది (యోహాను 13:26). ఇస్రాయేలు సైనికులకు ఎవరిని వెతుకుతున్నారో వారికి తెలియదు. అప్పుడు యేసుప్రభువు తనను తాను వారికి సమర్పించుకుంటు, “నేనే ఆయనను” అని వారికి సమాధానమిచ్చాడు. అది వినగానే వారు వెనుకకు తగ్గి, నేలమీద పడిపోయిరి. మరల తిరిగిలేచి యేసును పట్టుకొని, బంధించి తీసుకొనిపోయిరి

(యోహాను 18:6,12). తన రక్తం తప్ప వేరే వారి రక్తం చిందింపబడకూడదని యేసు తలంచారు. అందుకే వెంటనే శిష్యునిచే గాయపడిన మాల్కుసు అను సైనికున్ని స్వస్థపరిచాడు (యోహాను 18:10; లూకా 22:51). యేసు యొక్క చివరి అద్భుతం అన్ని కాలాల శిష్యులకు ఎంతో విలువైనది. యుద్ధాలు అనర్థం; కత్తి ఎన్నడు పట్టకూడదు (మత్తయి 26:52). ఆయన అందమైన ముఖముపై మొదటి దెబ్బ పడినప్పుడు, మరియతల్లి ప్రేమానురాగాలు ఆయన గుర్తు చేసుకున్నారు. అలాగే ఆమె యొక్క అవసరం ఆయనకు ఇంకా ఉంది అని, ఆయన ముఖం రక్తంతో తడిసినప్పుడు, ఆయన కళ్లు మూతపడినప్పుడు, ఆమె అవసరం ఉంటుంది అని తలంచాడు.

పేతురు ఏం జరుగబోతుందోనని తెలుసుకోవాలనుకుంటాడు, కాని ఇంకా తాను తన పాత్రను అంగీకరించడానికి సిద్ధముగా లేడు. రాజ భవనములోని గదుల్లో మరియు ఆవరణల్లో చర్చలు జరుగుతున్నాయి. లోపల ఉన్న యేసు తనను తాను వ్యక్తపరచకుంటున్నాడు, తనను తాను అప్పగించుకుంటున్నాడు. వెలుపల నున్న పేతురు తనను తాను దాచిపెట్టుకుంటున్నాడు మూడుసార్లు బొంకుతున్నాడు. అసంఘటితమైన వేకువ ప్రకటించిన పాట, ప్రపంచంలో అతి పొడవైన రాత్రిలో నిద్రలో నడుచువారిని మేల్కొలుపుతుంది. చేదు మాధుర్యం గల కన్నీరు పేతురు ముఖమును కడిగివేసాయి (మత్తయి 26:69-75). అంతిమ బహుమానముగా ఆయన పాదాలు కడిగిన వ్యక్తిని పట్టు వదలకుండా చూసుకోలేక పోయాడు (యోహాను 13:6-9).

పవిత్ర గదుల నుండి లౌకిక గదులకు, యేసు ఎటువంటి ప్రతిఘటన లేకుండా దూరంగా నెట్టబడ్డాడు (మార్కు 15:1). మతపరమైన దైవదూషణ ఆరోపణ, 'తానే రాజుగా' చెప్పుకున్నాడనే రాజకీయ రూపంగా మారింది; దైవదూషణ ఒక నేరస్థుల గందరగోళం అయింది. సీజర్ వేరు దేవుడు వేరు అని చూపాలనే వ్యక్తి (మార్కు 12:17), చివరకు దైవదూషకుడిగా మరియు చక్రవర్తిని దూషించిన వ్యక్తిగా నిందింపబడ్డాడు (లూకా 23:12). ఇప్పుడు అది తన సమస్య కాదు కాని ఎవరి తలపై అమాయక రక్తము చిందించబడుతుందని నిర్ణయించే సమయం

(మత్తయి 27:25). మరియు తన ప్రశంసనీయమైన ఫలితమును పొందగలవారు ఆయనను వదిలివేసారు. కొన్ని పదాలు: క్రింద నుండి రాజ్యం పైనుండి రాజ్యం (యోహాను 18:36). సత్యం ఏది? (యోహాను 18:38) ఇవి అలాగే మిగిలిపోయాయి.

మరొక మార్గం ఉంది: ఒకసారి ప్రజల మాట విందాం, బహుశా వారు మనల్ని గందరగోళం నుండి బయటపడేస్తారేమో, అయితే వారు యేసుకు బదులుగా హంతకుడైన బరబ్బాను విడుదల చేయాలని కోరుకుంటారు, అడగని మేలును పొందుకున్న మొదటి వ్యక్తి బరబ్బా (మార్కు 15:7–15). ఇప్పుడు ఆయన శరీరం మీద కరడా దెబ్బలు మాత్రమే మిగిలాయి. కనీసం ప్రజలైనా కరుణ చూపుతారేమో అని ఆశించాం (యోహాను 19:1). వాస్తవానికి ప్రజలు అతన్ని చంపడాన్ని నిరోధిస్తారు. కాని వారు అతనిని సిలువ వేయాలని కోరినట్లయితే, వారి రాజు, వారు సరిగ్గా పనిచేసారు అని భావిస్తారని అలా చేసారు. ప్రధానముగా, యేసు తనను కాపాడాలని కోరుకోవట్లేదు. రక్తపు మడుగులో తడిసి ముద్ద అయిన యేసును చూచి ఆ హంతకుడైన బరబ్బా తన అంతరంగంలో ఈ ప్రత్యామ్నాయంకు కృతజ్ఞతలు తెలుపుకొని ఉంటాడు. ఒక చేదు ప్రవచనం నెరవేరింది 'ఒక రాజ్యం నశించకుండా, రాజ్యం కోసం ఒక వ్యక్తి నశించడం మించిది' (యోహాను 11:50). చివరకు, సత్యం, న్యాయం శక్తి సరిపోదు: శాంతిని ఎంచుకోవడం సౌకర్యంగా ఉంటుంది. దాని వెల ఒక అమాయకుని రక్తము (మత్తయి 27:24). యేసు సిలువ మోసే సమయంలో ఆయన బట్టలు తొలగించలేదు. ఇది ఆయన చివరి మరియు ఊహించని సౌకర్యం. కాని అది సాధారణ విషయమే. కురెనీయ సీమోను, యెరుషలేము స్త్రీలు (లూకా 23:26–27). ముగ్గురు మరియలు (యోహాను 19:25), ఇద్దరు దొంగలు (లూకా 23:32), ఇలా శిష్యులు తప్ప అనేకులు ఆయనను చుట్టుముట్టారు. తన తల్లి మాత్రమే తనకు మద్ధతునిచ్చారు (యోహాను 19:26–27). అయితే చిన్నతనంలో పడిపోయినప్పుడు లేపినట్లుగా, ఆమె యేసు భుజముపై పడిన సిలువను లేపలేకపోయింది.

చివరిసారిగా, అతని కళ్ళు ప్రతి రోజులానే సామాన్యమైన విషయాలు చూడగలుగుతున్నాయి. ఎన్నడులేని విధముగా ఇప్పుడు విలువైనవిగా కనబడుతున్నాయి. రాళ్ళు, భూమి, మొక్కలు, రెమ్మలు, కీటకాలు. అందరి పాదాల క్రింద ఉండేది ఆయన పెదవులకు సమీపంలోనికి వచ్చాయి.

కొండ దగ్గరకు చేరుకుంటాడు యేసు. ఆయన 'రాజునా, కాదా' అనే దాని గురించి చర్చ జరుగుతుంది (యోహాను 19:21-22). అదే సమయంలో అతని దుస్తుల కోసం చీట్లు వేసుకుంటారు. యేసు తన మరణానికి ఒక చాలా మనోహరమైన వస్త్రాన్ని, కుట్టు లేకుండ నేయబడిన వస్త్రాన్ని ధరించాడు (యోహాను 19:23). మానవ జాతితో తన అనుబంధానికి గుర్తుగా ఈ వస్త్రంతో మరణానికి నడిపించబడతాడు – "ఇది గొర్రెపిల్ల యొక్క వివాహం" అని ఇంకొక శిష్యుడు వ్రాస్తాడు (దర్శన 19:7). ఆయన శరీరంలో ఇనుము, చేతులపై తాళ్ళు మరియు అందరు చూసే విధముగా లేవనెత్తబడడం ఒక ఆనవాలు (యోహాను 19:37). ఆయన దాహంతో ఉన్నాడు. కాని అతను స్వంతగా త్రాగలేడు (మార్కు 15:23). ఇది త్వరగా ముగియబోతుంది. అతని ఆత్మ తండ్రికి మరియు లోకానికి ఇవ్వబడుతుంది (లూకా 23:46; యోహాను 19:30). ఆయన తనకు తాను ఏమి మిగుల్చుకోలేదు, శరీరాన్ని కాని ఆత్మను కాని, దేనిని దాచుకోలేదు. తనను తాను పూర్తిగా సమర్పించుకున్నాడు. ఇప్పుడు ప్రపంచం దాహంతో ఉంది. ఆయన మరణంలో, ఆయన ప్రక్కల నుండి నీరు మరియు రక్తము అందరి కోసం ఇవ్వబడింది (యోహాను 19:34).

సిలువ వేయబడిన ఆయన, చివరి నిట్టూర్పు, ఊపిరి పీల్చుకోడానికి ఆయన పడుతున్న ఇబ్బంది, ఇంత కష్టం ఆయన కోసం కాదు, మన కోసమే. ఆయన మరణం నుండే మనకు జీవం, తన ముగింపు నుండే మనకు క్రొత్త ప్రారంభం. సిలువ నుండి క్రిందికి రాకుండా, తనను తాను మరణానికి సమర్పించుకున్నాడు. ఆయన చీకటి అగాధంలోకి పడిపోయాడు. అక్కడ నుండే తండ్రి ఆయనను మన కంటికి కనబడకుండా ఆహ్వానించాడు, స్వీకరించాడు. అప్పుడు భూమి

కంపించింది. ఎందుకంటే తనను సృష్టించిన వ్యక్తినే తాను జీవంలేని వానిగా స్వీకరించవలసి వస్తుందని భూమి అసలు ఊహించలేకపోయింది.

సైనికులు, స్త్రీలు, పిలాతు, ప్రజాధిపతులు, అరిమత్తయి అను యోసేపు ఇలా ఆయన మరణము చుట్టు ఉన్న ఒక్కొక్కరిలో ఒక్కో విధమైన ఆలోచనలు మెదలుతున్నాయి. ఆయన స్నేహితులు భయపడి దూరంగా పారిపోయారు. సిలువపై మరణించిన వ్యక్తిని భూస్థాపితం చేయాలి. అయినా అతడు ప్రమాదంగా మారుతాడేమోనని సందేహం. ఆయనను భూమిలో సురక్షితముగా ఉంచాలి. కాపలాదారులను పెట్టాలి. ఆయన మరణం ఎవరిని ప్రశాంతముగా ఉండనీయలేదు. అంత సమాప్తమైనది, పరిపూర్తి అయింది. మరియ యొక్క దు:ఖం, ప్రియ శిష్యుని యొక్క దు:ఖం, అరిమత్తయి యోసేపు యొక్క దు:ఖం, సిలువ నుండి సమాధి వరకు వెంబడించిన స్త్రీల దు:ఖం, ఆయన మరణం నుండి పునరుత్థానం అవుతారు అనే ఒక ఆలోచనతో నిండి ఉంది.

## చనిపోయిన వారి నుండి ఉత్థానం అగుట

ఒక తీవ్రమైన నష్టం నుండి ఒక ఆశ్చర్యకరమైన సంఘటనను వారు చూసారు. ఆయన ఉత్థానం శిష్యుల హృదయాలను మరియు జీవితాలను ఒక గందరగోళంలో పడేసాయి. ఎందుకంటే ఆయన మరణించడం, ఉత్థానమవ్వడం కొన్ని గంటల వ్యవధిలో జరిగిపోయింది. మూడు రోజులని లేఖనములు చెబుతున్నాయి (1 కొరింతి 15:4). పరిశుద్ధుడైన ప్రభువు ఇకపై సమాధిలో ఉండలేడు. ఇకపై మరణం యొక్క నీడ ఏనాటికి ఆయనను తాకలేదు. జీవముగల దేవుని మరణపు గొలుసులు ఇక ఏనాటికి బంధించలేవు (కీర్తన 16:10).

చరిత్ర మరియు విశ్వాసం మధ్యలో సన్నని సరిహద్దు మాత్రమే ఉంది కావున, మన దృష్టిని యేసు యొక్క పునరుత్థాన సంఘటన వైపు మరల్చి దానిని గురించి పరిశీలిద్దాం. ఆ సంఘటన ద్వారా ఆయన ఎంతోమందిని ఆకర్షించాడు. మరియ మగ్దలీనలాగ మనం కూడా ప్రభువు యొక్క ముఖాన్ని వెతుకుతూ, ఆయన మనల్ని పేరుపెట్టి పిలిచి ఆశ్చర్యపరుస్తారని ఎదురుచూద్దాం. మన చేతులు ఇక ఆయనను తాకలేవు. మన విశ్వాసం మాత్రమే ఆయన లక్షణాలను మనకు తెలియజేస్తుంది.

కాబట్టి ఇకపై యేసుప్రభువు జీవితులకు, మృతులకు ప్రభువు, మానవాళికి ప్రభువు, మరియు భూదిగంతములకు ప్రభువు.

మగ్దలీనమ్మ యేసు శరీరంపై వాలి శోకించే అవకాశం కోల్పోయి నట్లయింది. ఇది ఆమెకు బాధ మీద మరో బాధ జోడించినట్లయింది. ఆమెతో ఎవరు మాట్లాడుతున్నారో ఆమెకు తెలియదు; కన్నీళ్లు ఆమె దృష్టిని అస్పష్టం చేశాయి (యోహాను 20:11-18). "ఆయనను ఎక్కడ ఉంచావు? చెప్పుము; నేను వెళ్లి ఆయనను తీసుకొని పోయెదను" (యోహాను 20:15). మగ్దలీనమ్మ కోరుకున్నది ఇదే; కాని ప్రభువు వేరొకటి చేస్తున్నాడు. మరియా! ఎక్కడ ఉన్నావు? నా శిష్యులు ఎక్కడ ఉన్నారు? మీరు ఎక్కడ వున్నా, నేను మిమ్ము తీసుకొని వెళ్లడానికి వస్తాను. "నేను వెళ్లి మరల మీ యొద్దకు వత్తును" (యోహాను 14:28). ఇది గుర్తుంచుకోవలసిన సమయము మరియు ఇది విశ్వసించవలసిన సమయము.

ఇదంతా చాలా త్వరగా జరిగిపోయింది. ఆ సంఘటనలను అర్థం చేసుకునే సమయం కూడా దొరకనంత తొందరగా ముగిసిపోయాయి. శిష్యులకు ఆయన మరణంలో, బాధలలో పాలుపంచుకునే సమయం కూడా లేదు. సాధారణంగా ఒక విషాదకరమైన మరియు ఊహించని రీతిలో పోగొట్టుకున్న నిజమైన స్నేహితుని మరణం వారిని బాధించాలి. ఒక ప్రియమైన వ్యక్తి మరణం ద్వారా మనకు దూరమయ్యాడని, మనం కూర్చొని ఆ బాధను అనుభవించాలి. శిష్యులకు ఆ అనుభవం కూడా ఇవ్వబడలేదు. బహుశా వేగవంతమైన సంఘటనల ద్వారా వారు ఈ బాధను కూడా పూర్తిగా అనుభవించలేకపోయారు. "ప్రొద్దు వాలిపోయింది. సంధ్యావేళ అగుచున్నది మాతో ఉండుడు" అని శిష్యులు ఆయనను బలవంతము చేసిరి (లూకా 24:29). ఈ అనుభవానికి కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుకంటే తన శిష్యులు మరణం గురించిన భయము నుండి విముక్తులవుతారు. ఏర్పడిన ఈ శూన్యతను దీర్ఘంగా అర్థం చేసుకునే సమయం లేదు. నిజమైన శూన్యత-సమాధి, ఒక వినూతన ఉనికితో త్వరగా నింపబడింది. చరిత్రలో ఈ ఒక్కసారే "శూన్యత" భయముతో కాకుండ "ఆశ"తో నింపబడింది.

శ్రమలు మరియు మరణంలో కూరుకుపోయిన ప్రేమ యొక్క బలం, ఒక నూతనమైన రూపాన్ని ధరించుకుంది. పునరుత్థానుడైన క్రీస్తు తన శిష్యులకు తనను తాను ప్రయాణంలో సహచరుడిగా, యెరుషలేములో అపరిచితుడిగా (లూకా 24:18), తోట సంరక్షకుడిగా (యోహాను 20:15) ఎరుకపరచుకున్నాడు. యేసు తన స్నేహితుల వద్దకు తిరిగి వచ్చాడు. ఇంతకు ముందుకంటే ఎక్కువగా యేసు వారి దగ్గరకు, వారి మధ్యకు వచ్చారు. "పవిత్రాత్మను స్వీకరించండి" (యోహాను 20:22). ఇప్పుడు ఒక ఆదరణకర్త వస్తాడు. ఆయన మిమ్మల్ని మీ బలహీనతల్లో బలవంతులుగా మారుస్తారు. విచారమునకు బదులుగా సంతోషాన్ని, అవిశ్వాసానికి బదులుగా విశ్వాసాన్ని దయచేస్తాడు.

ఆయన మరణించి సమాధి చేయబడిన తరువాత ఉత్థానమై మహిమపరచబడిన క్రొత్త రూపంలో శిష్యులకు ఆయన దర్శనమిచ్చాడు (1 కొరింథీ 15:5-8). ఆయన తన క్రొత్తరూపాన్ని యెరుషలేము పెద్దలకు కాదు, దేవాలయాధికారులకు కాదు, పిలాతుని ఎదుట కాదు కాని, తను ఎవరికి తెలియజేయాలని కోరుకున్నారో, ఎవరిని తిరిగి తన వద్దకు పిలుచుకోవాలను కున్నారో వారికే తెలియజేసాడు. మూసివున్న గదిలోనికి రావటం, ఆయన చేతిమీద, ప్రక్కలో గాయలు, నది తీరంలో ఆయన తీసుకున్న భోజనం - ఇవన్నీ ఆయన మరణించి ఉత్థానుడైనాడు అను వాస్తవానికి సూచనలు. ఆయన జీవితమంత "మనలాగే" (హెబ్రీ 4:15). మరణం తరువాత కూడా మనలాగే కాని ఊహించిన దానికి భిన్నముగా ఉన్నాడు. ఆయన పరమ రహస్యం క్రొత్త రూపంలో కొనసాగుతుంది.

**వివిధ సాంప్రదాయాల్లో నుండి మనకు నాలుగు అంశాలు గోచరమవుతున్నాయి:**

1. పునరుత్థానమైన క్రీస్తు ప్రభువుని చూడకుండా, ఎవడైనా అపోస్తులుడిగా గుర్తింపు పొందడం సాధ్యం కాదు (అపో.చ. 1:22; 1 కొరింథీ 9:1).
2. పునరుత్థానమైన యేసుని శిష్యులు వెంటనే గుర్తించలేదు (లూకా 24:16, 20:14-15,21:4).
3. పునరుత్థానమైన యేసు ప్రభువు ప్రతి ఒక్కరికి ఒక ప్రత్యేకమైన పనిని అప్పగిస్తాడు (మత్తయి 28:10; యోహాను 20:17; లూకా 24:31-35).
4. వారములోని మొదటి రోజున శిష్యులు ఉత్థాన క్రీస్తుని మహిమను చూస్తారు. ఆదివారము రోజును ప్రభువు దినముగా పరిగణిస్తాము.

ఖాళీగా ఉన్న సమాధిని శిష్యులు వెళ్ళి దర్శించడం మరియు అదే శిష్యులకు వారి మధ్యలో ఉత్థాన క్రీస్తు కనబడడం – ఇది చరిత్ర మనకు అందించిన ఆనవాళ్ళు. ఈ ఆనవాళ్ళ ఆధారంగా, పొందిన రక్షణను, విశ్వాసాన్ని వారు తరువాత ప్రపంచ నలుమూలల విస్తరింపచేస్తారు, వారి విశ్వాసానికి సాక్షులుగా నిలుస్తారు. వారి విశ్వాసాన్ని బట్టి, జీవిత విధానాన్ని బట్టి ఎంతోమంది విశ్వసించారు.

పునరుత్థానము 'ఒక చరిత్ర మరియు ఒక విశ్వాసము' అనే ఈ రెండు అంశాలు ఒక దానికి ఒకటి దూరంగా ఉండటం కాదుగాని, వివిధ మార్గాలలో మార్గాలలో అవి ఉత్థాన సత్యాన్ని తెలియజేస్తాయి. చారిత్రకంగా – యేసు అదృశ్యం అయినాడు అనే దానిని సరిగా పరిశీలించినట్లయితే "ఆయన ఇక్కడ లేడు" (మార్కు 16:6) అని తెలుస్తుంది. 'ఆయన ఇక్కడ లేడు' అంటే ఈ భూమిమీద లేడు అని అర్థము, పరలోకంలో ఉన్నాడు (అపో 1:11) అని అర్థము. ఒక స్త్రీ నుండి జన్మించిన "కుమారుడు" భూమిమీద లేడు, మరి దాని అర్థం పరలోకంలో ఉన్నాడని. ఎందుకనగా యేసుప్రభువు మానవుడు, దేవుడు. మానవుడైన దేవుడు, దేవుడైన మానవుడు. దైవత్వం మానవ శరీరంలో ఉంది (కొలొస్సి 2:9).

ఆదిలో దేవునితో ఉన్న వ్యక్తి, మన మధ్యలో నివసించి, తిరిగి దేవుని యొద్దకు చేరుకున్నాడు (యోహాను 1:1–8). కుమారుడు ఈ లోకానికి వచ్చి, "దేవుడు ప్రేమస్వరూపి" (1 యోహాను 4:16) అని తెలియజేసారు. తనను తాను మనకు సమర్పించి, ఆత్మద్వారా మనతో నివసిస్తున్నారు. ఆయన తన స్నేహితుల ద్వారా పొతుకున్న గాయాలతో (జెకర్యా 13:6). తిరిగి తండ్రి చెంతకు చేరుకున్నాడు. మనము ఈ విధముగ దేవుడు క్రీస్తును శరీరంతో తీసుకుపోవడం ద్వారా మానవత్వంతో సమృద్ధిగా ఉన్నాడని చెప్పగలం.

చివరిగా, దేవుడు మొదటి నుండి చివరి వారి కోసం ప్రతిఒక్కరి కోసం ఏమి చేసాడో మనం మరచిపోకూడదు; ఆయనకు సంబంధించినంత వరకు మన రక్షణ పరిశుద్ధాత్మతో, ఆయన శరీరమైన శ్రీసభ ద్వారా మనకు ఖచ్చితంగా వస్తుంది. తత్ఫలితంగా, అతను మనతో ఒకప్పుడు ఉన్నాడు. కాని ఇప్పుడు మన

దగ్గర నుండి దూరంగా వెళ్ళిపోయాడు అని ఆలోచిస్తాం. అయితే వాస్తవానికి, మనం ఆయనను కలుసుకునే రోజు కోసం ఆశతో ఎదురు చూడాలి. ఆయనను ఎన్నడును చూడకపోయినా, ఆయనను ప్రేమిస్తున్న మనము (1 పేతురు 1:8), భవిష్యత్తులో ఆయనను కలుసుకుంటాం అనే ఆశతో జీవించాలి.

## పునరుత్థానము యొక్క అర్థము దాని ప్రాముఖ్యత

యేసు మరణించిన కొంతకాలం తరువాత, అతని దగ్గర అనుచరులు ఆయన మరణం నుండి లేచాడని, ఆయన మునుపటికంటే నూతనమైన మరియు శక్తివంతమైన రీతిలో వారి మధ్యలో నివసించాడని వారు పూర్తిగా విశ్వసించారు. పునరుత్థానపు అనుభవం ఆధారంగా శిష్యులు యేసు జీవితాన్ని మరణాన్ని పూర్తిగా క్రొత్త వెలుగులో చూస్తారు. దీని మూలంగా యేసు వారితో చెప్పింది, చేసింది వారు మరల క్రొత్త కోణంలో చూపించడానికి శాయశక్తులు ప్రయత్నిస్తారు. క్రొత్త నిబంధన యొక్క సారాంశం ఎప్పుడు పునరుత్థానం కోసమే ఉంటుంది.

– "ఇశ్రాయేలు ప్రజలారా! ఈ మాటలనాలకింపుడు. నజరేయుడైన యేసును అద్భుతముల ద్వారా మహత్కార్యముల ద్వారా, సూచకక్రియల ద్వారా దేవుడు రూఢి ఒనర్చెను. ఇది మీకై మీరు గ్రహించునట్లుగా దేవుడు వానిని ఆయన ద్వారా మీ మధ్యనే చేసెను. దేవుని సంకల్పమును అనుసరింపబడిన ఈ యేసును మీరు న్యాయరహితుల చేతుల గుండా సిలువ వేయించి చంపించితిరి. మరణము ఆయనను బంధించి ఉంచుట అసాధ్యము కనుక, దేవుడు మరణ వేదనలను తొలగించి, ఆయనను మృతులలో నుండి లేపెను. ఈ యేసును దేవుడు సమాధి నుండి లేపెను. జరిగిన ఈ విషయమును మేమందరము సాక్షులము" (అపో. 2:32). ఇంకా,

– "మీరు సిలువపై చంపిన ఈ యేసునే, దేవుడు ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించెను, కనుక దీనిని ఇశ్రాయేలు జనులందరు తప్ప సరిగా తెలిసికొనవలయును అని చెప్పెను" (అపో. 2:36).

– "మరి క్రీస్తే లేవనెత్తబడనిచో మా బోధన వ్యర్థమే, మీ విశ్వాసమును వ్యర్థమే" (1 కొరింతీ 15:14).

యేసు జీవితం, మరణం చుట్టూ ఉన్న అస్పష్టత ఇప్పుడు అదృశ్యమవుతుంది. పునరుత్థానం యొక్క ప్రాభవం క్రింద ప్రతిదీ జరుగుతుంది. మొట్టమొదటి సారిగా అపోస్తులులు యేసు యొక్క ప్రతిబింబాన్ని విశ్వాసంలో ఆత్మ గౌరవంతో చూశారు. తండ్రితో యేసుని సంబంధం మునుపటి కంటె స్పష్టంగా ఉంది. యేసు నిజంగా క్రీస్తు, అభిషిక్తుడు. యేసు మనుష్యకుమారుడు, బాధమయుడైన సేవకుడు, దేవుని కుమారుడు, దావీదు వంశస్థుడు, ఒక వాక్కు.

మొదట అటువంటి బిరుదులు క్రియాత్మకమైనవి అనగా అవి యేసు ఏమి చేసాడో అవి వివరించాయి. తరువాత వాటిని ఒప్పుకోవడం జరిగింది. అనగా అవి ప్రార్థనకు, ఆరాధనకు ఉపయోగించబడ్డాయి. ఒక క్రైస్తవుడిగా ఉండడం అంటే యేసును ప్రభువుగా ఒప్పుకోవడం అని పేర్కొన్నాడు. చివరికి బిరుదులు ఒక భౌతిక మరియు వేదాంతపరమైన పాత్రను పోషించడానికి అనుకూలంగా మారాయి, అంటే అవి యేసుక్రీస్తు యొక్క అంతర్గత, వాస్తవికతను పరిశోధించడానికి మేధో సాధనాలుగా మారుతాయి: ఆయన వ్యక్తిత్వం, ఆయన స్వభావం, మరియు వాటి సంబంధాల గురించి అవి తెలియజేస్తాయి.

## నూతన నిబంధనలోని వ్యాఖ్యానాల రకాలు

పాలస్తీనా క్రీస్తుశాస్త్రానికి ప్రధానమైనది, ముఖ్యంగా యేసు మెస్సయ్య అని ఒప్పుకోవడం (అపో.3:20 లేదా అభిషిక్తుడు). ఎందుకంటే యేసు మెస్సయ్య, మరియు దావీదు పుత్రుడుగా చూడబడ్డాడు (దర్శన గ్రంథం 3:7; 5:5) దైవపుత్రుడు (లూకా 1:32) ఇతడు రెండవ రాకడలో కనిపిస్తాడు. ఇది మత్తయి, లూకా గారు వ్రాసిన సువిశేషంలో యేసు వంశావళిని ఎందుకు పొందుపరచారో వివరిస్తుంది (మత్తయి 1:1-17, లూకా 3:23-38). యేసు దావీదు వంశంలో పుట్టడం ఎంత అయిన అవసరం ఎందుకంటే మెస్సయ్య దావీదు వంశం నుండి ఉద్భవిస్తాడు అని ముందుగానే ప్రవచించబడింది అది దేవుని ప్రణాళిక (మార్కు 11:10).

దైవపుత్రుడు అనే బిరుదు, యేసుకు, దేవునికి ఉన్న దగ్గర సంబంధాన్ని తెలియజేస్తుంది. పాత నిబంధనలో చాలామంది వ్యక్తులు లేదా సమూహాలు దైవపుత్రులుగా పిలువబడినవారిగా చూడడం గురించి ఉదాహరణలు మనకు ఉన్నాయి. ఉదా: నిర్గమకాండం 4:22-23, హోషేయ 11:1, యెషయా 1:2, యిర్మీయా 3:19. తరువాత ఈ బిరుదులు మెస్సయ్య అని అర్థంలో వచ్చాయి. కాని వచ్చేటప్పటికి ఆ బిరుదుకాస్త దైవత్వాన్ని సంతరించుకుంది.

యూద గ్రీకు సంఘం అంటే గ్రీకు మాట్లాడే క్రైస్తవత్వంలోనికి మారిన యూదులు, పాలస్తీన ప్రజలు ఇచ్చిన బిరుదు 'ప్రవక్త'. అపో.కా. 3:22-24, 'సేవకుడు' అపొ.కా. 3:26, చివరికి 'క్రీస్తు' అని బిరుదు ప్రధానమైనదిగా నిలిచింది.

యూద గ్రీకు సంఘం అంటే గ్రీకు మాట్లాడే క్రైస్తవత్వంలోనికి మారిన యూదులు పాలస్తీన జ్ఞానాన్ని అర్ధవంతమైన గ్రీకులోనికి తర్జుమా చేయవలసి వచ్చింది. రెండవ రాకడ ఆలస్యం కావడంతో దైవశాస్త్రంలో మార్పు వచ్చింది, అది రెండవ రాకడ నుండి ప్రస్తుతం క్రీస్తుని స్తుతించే స్థితి వరకు దారి తీసింది. యేసు ఒక ప్రభువు మరియు క్రీస్తు (అపో 2:36). ఎందుకంటే అతను ఇప్పుడు కూడా దేవుని కుడివైపున స్తుతింపబడుచున్నాడు (2:33). నిజానికి అది విశ్వాస వ్యక్తీకరణకు పునాది. యేసుక్రీస్తు ప్రభువు (ఫిలిప్పీ 2:11; అపో 11:2; 16:31). యేసుక్రీస్తు నామమున క్రైస్తవులు బాప్తిస్మం పొందుచున్నారు. (అపో 8:16, 19:5) "ప్రభు" బిరుదుని ఉపయోగించడం వలన గ్రీకు మాట్లాడే యూదులు దైవాంశాన్ని యేసుకు జోడించారు. ఎందుకంటే గ్రీకు పాత నిబంధనలోనికి తర్జుమా అయిన హీబ్రూ యావే, ప్రభువుకు సమానం. యేసు విశిష్టంగా, నూతనంగా పొగడుటకు ఎన్నో పాలస్తీనా బిరుదులు వెలుగులోనికి వచ్చాయి. క్రీస్తు, దేవుని కుమారుడు, దావీదు పుత్రుడు, మానవ పుత్రుడు (అపో 2:36; 11:17; రోమీ 1:3-4). తర్వాత తరాలలో యూదా గ్రీకు దేవాలయాలు ఈ బిరుదులను యేసు ధరణిపై జీవితానికి ఉపయోగించారు.

పౌలు - యోహాను దైవశాస్త్ర కేంద్రాలు సువార్త క్రియల ప్రభావం వలన క్రీస్తుశాస్త్ర చివరి స్థితులు గ్రీకు-యూదా సంఘాలలో అభివృద్ధి చెందాయి. శ్రీసభ పూర్తిగా

గ్రీకు దేశాల భాద విశిష్టలతో నింపుకుంది. క్రీస్తుశాస్త్ర శైలి ఫిలిప్పీ2:5-11 స్తుతి గీతంలో ఉంది.. అది పరలోక, భూలోక, పాతాళ లోకం అనే మూడు గ్రీకు విశ్వ విషయశాస్త్రంలో పూర్తి అయింది (వ.10). అదే విధంగా అక్కడ యేసు ఉనికిని మూడు రకాలుగా విభజించారు. అతని అనాది జీవితం (వ.6) మానవ జీవితం (వచనములు 7-8) మరియు అతని మరణ పునరుత్థానాలు (వచనములు 9-11). ఈ మూడు రకాల శైలిలో మార్పులు, కొలొస్సీ 1:15-20 మరియు యోహాను సువార్త తొలి పలుకులు (1:1-14) లో కనుగొంటాం.

ఆదిలో క్రీస్తుశాస్త్రం సభ్యుల చేత ఇవ్వబడిన బిరుదులు పున:వివరణ గావింపబడ్డాయి. 'మనుష్య కుమారుడు' పరలోకం నుండి దిగివచ్చిన వ్యక్తిగా (యోహాను 3:13) ఆరోహణమైనపుడు ఎచ్చటి నుండి వచ్చాడో అక్కడ వెళ్లిన వ్యక్తిగా చిత్రీకరించబడింది (6:62). అన్ని ప్రయోగాత్మకమైన ప్రణాళికలో 'క్రీస్తు' అనే బిరుదు యేసుకు సరైన నామంగా గావించబడింది. దైవకుమారుడు అన్నది పాత నిబంధన కంటే ఎక్కువ అర్ధాన్ని తీసుకుని, "ప్రభువు" పూర్తి మూలంగా మారింది.

ఆ విధంగా గ్రీకు అన్యుల సంఘాలకు దేవుడు ఇంకా ప్రభువుగా, ఉత్థానుడై, స్తుతింపబడుతున్న యేసుక్రీస్తు ద్వారా విశ్వాన్ని పరిపాలిస్తున్నారు.

**ఉత్థాన రక్షణ ఫలాలు**

క్రీస్తు పూర్తిగా దైవకుమారుడు, మనుష్య కుమారునిగా మారినపుడు ఉత్థానం ఒక రక్షణ క్రియ. మృతుల నుండి లేచిన వారిలో ప్రధమ పుత్రుడు (కొలొస్సీ 1:18), మన పాపమునకుగాను ఆయన మరణమునకు అప్పగింపబడెను. "మనలను దేవునకు అంగీకారయోగ్యులుగా ఒనర్చుటకుగాను ఆయన లేవనెత్తబడెను" (రోమా 4:25). ఆయనతో మరణించి, సమాధి చేయబడినవారును, ఆయనతో నూతన జీవంలోనికి లేపబడతారు (6:3-11). మృతుల నుండి లేవనెత్తబడిన క్రీస్తుకు మీరు చెందియున్నారు (7:4). ఎవడైనను క్రీస్తునందు ఉన్న యెడల అతడు నూతన సృష్టి (2 కొరింతీ 5:17). మృతులలో నుండి యేసుక్రీస్తును ఆయన పునరుత్థాన మొనరించి, దాని మూలమున మనకు నూత్న జీవితమును

ప్రసాదించెను (1 పేతురు 1:3). నిజానికి యేసు మహిమను పొందనందున ఆత్మ ఇంకను ఒసగబడలేదు (యోహాను 7:39; 16:7). శిష్యులకు కనిపించగనే మూసియున్న గదిలో ఆయన చేసిన మొదటి పని ఆత్మను వారిపైకి ఊదారు (20:19–23). మనం కలిగియున్న ఆత్మలో మన శరీరాలు జీవం పొందాయి (రోమీ 8:11).

పునరుత్థానం నూతన జీవితానికి మూలము. యేసును లేపిన తండ్రి మనలను పైకి లేపును (2 కొరింతీ 4:14). క్రీస్తుతో మరణించినవారు అతనితో జీవింతురు (2 తిమోతి 2:11). యేసు ఉత్థానం మరియు జీవం. అతనిని విశ్వసించువారు చివరి దినమున లేపబడుదురు (యోహాను 11:25–26; 6:39–44,54; ఫిలిప్పీ 3:20–21; దర్శన 21:1–22:5).

"క్రీస్తు ఉత్థానం లేకపోతే మీ విశ్వాసం వ్యర్థం మరియు ఇంకా మీరు పాపంలో ఉన్నట్లే" అని 1 కొరింతీ 15 లో చెప్పబడింది. కాని క్రీస్తు లేచాడు. ఏలయన ఒక మనుష్యుని మూలమున మరణము ప్రవేశించినట్లే, మృతుల పునరుత్థానము కూడా ఒక మనుష్యుని మూలముననే వచ్చినది. ఆదామునందు అందరూ ఎట్లు మృతి చెందుచున్నారో, అటులనే క్రీస్తునందు అందరు బ్రతికియుందురు (వచనములు 21–22).

❊ ❊ ❊ ❊

మూడవ అధ్యాయము

# క్రీస్తుతత్త్వం - క్రైస్తవత్వం

## 1. సంస్కృతితో - విశ్వాస సంభాషణ

క్రైస్తవ మతం యూదా మతం యొక్క యదార్థ స్థలమైన హెలెనిస్టిక్ ప్రపంచంలోకి విస్తరించడం ప్రారంభమయినపుడు రోమను సామ్రాజ్యం, గ్రీకు - రోమాను ప్రపంచ ఆలోచనా విధానంలో యేసుక్రీస్తు పై విశ్వాసం వ్యక్తం చేయడానికి ఒక సవాలు ఎదుర్కొంది. హెల్లెనిస్టిక్ తత్వశాస్త్రం ఉపయోగకరమైనదిగా నిరూపించబడింది. అయితే ఇది భిన్నమైన సంస్కృతి మరియు మతపరమైన ప్రపంచ క్రమంలో ఉన్న భాష కాబట్టి ఇది కూడా ముప్పును సూచిస్తుంది. శ్రీసభ ఎదుర్కొన్న సవాలు కేవలం ఒక కొత్త సంస్కృతి యొక్క తాత్విక భాషను దాని విశ్వాసాన్ని "హేళన" చేయకుండా (బదులుగా పరస్పర సంబంధాన్ని) స్వీకరించింది.

యేసుక్రీస్తులో దేవుని రక్షణ అనేది యూదులకు మత్రమేకాక యూదాయేతరులకు కూడా మంచి వార్త అని మొదటి క్రైస్తవ తరం చివరి నాటికి చాలా మందికి స్పష్టమైంది. పౌలు లేఖలు కూడా ఈ ధర్మాన్నే నేర్పుతాయి. అన్యజనులకు తన స్వంత పరిచర్యను ఒక "సయోధ్య మంత్రిత్వ శాఖ" (గలతీ 1:16;2:9, 2 కొరింతీ 5:18)గా చూశాడు. యూదా మతం నుండి ఖచ్చితమైన మరియు భాధాకరమైన విభజన గణనీయంగా తరువాత వచ్చినప్పటికి, క్రీస్తు సంఘటన యొక్క సార్వత్రిక ప్రాముఖ్యత శ్రీసభలో ప్రారంభమైంది. క్రైస్తవ మతం యొక్క క్రొత్త ఇల్లుగా మారిన రోమన్ సామ్రాజ్యం యొక్క పౌరులు నజరేయుడైన యేసును లేఖనములను వాగ్ధానమును నెరవేర్చువానిగా చూశారు. తత్ఫలితంగా ఆయనను

గౌరవించి, ప్రభువు, క్రీస్తు, దేవుని కుమారుడని పిలిచారు. సామ్రాజ్యంలో వున్న విద్యావంతులు హెలెనిస్టిక్ సంస్కృతి మరియు ఆలోచనల ద్వారా వేరొక దృష్టికోణాన్ని కలిగి వున్నారు. ఈ క్రైస్తవులు తమ చుట్టూ వున్న సంస్కృతితో క్రైస్తవ మతం మంచి సంభాషణలను జరిపించి దాని విశ్వాస విమర్శకుల నుండి కాపాడుకోగలిగారు, అదేవిధంగా తాత్విక అవగాహనలకు అభినందనలు తెలిపారు.

**2. క్రీస్తుశాస్త్రం – మూడు సవాళ్ళు**

శాస్త్రీయ దశలో (2 నుండి 7వ శతాబ్ధం వరకు) క్రీస్తు శాస్త్ర అధ్యయనములో మూడు సవాళ్ళను శ్రీసభ ఎదుర్కొంది.

1. బైబిల్ పదాల నుండి మరియు ఆలోచనా విధానాలకు హెలెనిస్టిక్ ప్రపంచమునకు, క్రొత్త భాషలోకి అనువదించటం. ఈ సమస్య ముందునుండే క్రీస్తు శాస్త్రంలో వుంది. పౌలు ఎక్కువగా యూదా జాతి నేపథ్యం నుండి వచ్చిన వ్యక్తులకు వ్రాస్తూ, అవిశ్వాస *(Gnostic)* ధోరణులను ఎదుర్కొని మరియు వాటిని హెలెనిస్టిక్ పరిసరాలలో వుంచడం జరిగింది. యేసు సందేశానికి పూర్తిగా విశ్వాసపాత్రంగా ఉంటూనే యోహాను పాలస్తీనా సాంస్కృతికతను కాపాడుతూ, గ్నోస్టిసిజం నుండి ఉత్పన్నమయ్యే సవాళ్లకు ప్రతిస్పందనగా యేసుక్రీస్తు యొక్క మర్మమును బోధించాడు. మార్పు సందేశంలో లేదు, కానీ అతని ద్వారా తీసుకొన్న ప్రతి పదం (కాంతి–చీకటి యొక్క రూపకాలు) జీవితం, సత్యానికి ఒక క్రొత్త అర్థం ఇవ్వబడింది. ఈ ప్రక్రియ చాలా తరచుగా అంతర్లీనంగా కొనసాగింది. ఈ క్రొత్త భాష, మార్పును మరియు నిజమైన సందేశాన్ని కూడా నాశనము చేసే ప్రమాదం ఉంది (ఉదా: ఏరియుస్).

2. క్రైస్తవ సందేశాన్ని వ్యక్త పరచుటకు, ఎటువంటి ప్రబలమైన తత్తశాస్త్రం మరియు ఏమత పరమైన ఆలోచన రూపంలో ఏ భావన కనుగొనబడలేదు. క్రీస్తు సంఘనను దాని పూర్తి భావాన్ని వ్యక్త పరచుటకు బైబిల్ ప్రపంచంలోనే కాకు, పూర్వ నిబంధన నుండి వచ్చిన భాషలో కూడా ఎటువంటి పదము కనుగొనబడలేదు. అందుకే యేసు కూడా ఈ బిరుదులకు సౌకర్యంగా లేడు. ఎందుకంటే అవి తప్పుగా అర్థం చేసుకొనుటకు దోహదపడుతున్నాయి, కాని

ఎటువంటి ప్రత్యామ్నయాలు లేవు. అతడు తన ప్రేషితకార్యమునకై పాటుపడి, దానిని అక్కడ వుండే భాష ద్వారా, సంస్కృతి దానిని వ్యక్తపరిచాడు. క్రొత్త నిబంధన వ్రాయుటకు ముందే వివిధ క్రైస్తవ శాస్త్రాలు అభివృద్ధి చెందాయి. ప్రతి ఒక్కరూ కూడా క్రీస్తు రహస్యాన్ని దానిని చారిత్రక సందర్భంలో వ్యక్త పరుచటకు ప్రయత్నించారు. “క్రైస్తవ సందేశానికి చెందిన అసలు సందర్భం నుండి భిన్నమైన క్రైస్తవ విశ్వాసం ఒక హెలెనిస్టెక్ సంస్కృతిలో (తరువాత ఇతర సంస్కృతులలో) వ్యక్తం చేయబడటానికి మరియు సమర్పించాల్సిన సమయంలో తరువాత శతాబ్దాల్లో గందరగోళం ఎక్కువ అయ్యింది. అందుకనే, ప్రారంభంలోనే, క్రైస్తవ వేదాంత భాష సృజనాత్మకంగా ఉండాలి. లేకపోతే ఇది తప్పనిసరిగా అపార్ధానికి, ఘర్షణలకు మరియు మత విరోధమైన సిద్ధాంతాలకు దారితీస్తుంది.

3. క్రీస్తు సంబంధమైన విషయాలు అన్ని, సత్య స్థిరీకరణ ప్రబలమైన తాత్విక ఆలోచన రూపాలను నియంత్రించాయి. భావన అనేది ఒక విశ్వాస – అనుభవ సత్యం కంటే ఇరుకుగా వుంటుంది. ఈ పదం భావన కంటే ఇరుకుగా కన్పిస్తుంది. క్రైస్తవ భాష స్థిరత్వం పూర్తిగా అవసరమైనప్పటికి, క్రీస్తు సంఘటన వాస్తవికతను సరళీకృతం చేసే ప్రమాదం వుండి మరియు దాని ఔనత్యాన్ని కొల్పోయే విధంగా చేస్తుంది. పవిత్ర గ్రంథములో వున్నట్లు క్రీస్తు యొక్క వాస్తవికతకు వ్యతిరేకంగా ప్రతి క్రైస్తవ సూత్రాన్ని/ఆలోచనను కొలిచేందుకు అవసరమవుతుంది. ఇది వివిధ మత సంబంధమైన సందార్భాలను ఎదుర్కొనేటప్పుడు, అన్ని క్రైస్తవ ఆలోచనా విధానాల్లో సాధారణ చట్టాలు.

### 3. క్రీస్తుశాస్త్రం – గ్రీకు తర్కశాస్త్ర సవాళ్ళు

**ద్వివిధ తర్కశాస్త్రం (Dualism):** ప్రాధమికంగా గ్రీకు తర్కశాస్త్రం ద్వివిధమైన అర్ధాలు గల శాస్త్రం. లౌకికంపై అలౌకికం, మారుదానిపై మారనిది, ఆధిపత్యం చేసే విధంగా ఉంటుంది ఈ శాస్త్రం. ప్లేటో ఆలోచనలు అత్యున్నత వాస్తవిక వంటి సామాన్యమైన సార్వత్రిక స్వభావం కలవి. దైవీకమును అచంచలమైనదిగా, నిరాకారమైనదిగా, వాంఛలకు లొంగనిదిగా, అన్నిటికి అతీతమైనదిగా అభివర్ణించారు. మానవ ఆత్మ భౌతిక శరీరంలో ఖైదు చేయబడిందని, దాని నుండి బయటకు రావటమే రక్షణ అని నమ్ముతారు.

**విజ్ఞాన వాదము (Gnosticism):**
జ్ఞాన వాదము సింక్రటిక్ యొక్క మత ఉద్యమం. ఇది రోమను సామ్రాజ్యంలో అత్యంత ప్రబలంగా ఉన్న క్రైస్తవ మతానికి ముందున్న ఒక తర్కశాస్త్రానికి చెందిన మతం. చివరికి దీనికి అవసరమైన మత వనరులను హెలెనిజం, యూదా మతం మరియు క్రైస్తవ మతం నుండి గ్రహించుకుంది. కొంతమంది క్రైస్తవులు కూడా ఈ జ్ఞాన వాదపు ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని అనుసరించిన వాళ్ళు ఉన్నారు. ఈ తర్కవాదులు పునీత థామస్ సువార్తను రచించారు. గ్రీకు తర్కంలా జ్ఞానోదయవాదం ద్వంద్వమైనది. దీని ప్రకారము రక్షణ ఈ లోకంలో కాదు, కానీ ప్రపంచపు ఆకర్షణలు తప్పించుకోవడంలో, శరీర మరియు భౌతిక ఉనికి నుండి ఆత్మ విముక్తి కావించబడటంలో ఉంది. ఈ జ్ఞానవాదము రెండు రకాలు ఉన్నాయి.

**ముక్తిదాత జ్ఞానోదయం :** మానవ రూపంలో భూమిపైకి, పరలోక నుండి దిగి వచ్చిన వక్తిని విశ్వసించి, ఆ రహస్యన్ని ఎంచుకున్న కొంత మందికి ఎరుకపరచటం.

**అముక్తిదాత జ్ఞానోదయం :** రక్షణ జ్ఞానాన్ని ఎంపిక చేసిన వారికి జ్ఞానవంతులు తెలియజేస్తారని అది నమ్ముతుంది. క్రీస్తు శాస్త్రంలో ముక్తిదాత జ్ఞానోదయం క్రీస్తు యొక్క నిజమైన మానవ రూపమును నిరాకరిస్తుంది. అముక్తిదాత జ్ఞానోదయం క్రీస్తు యొక్క దైవ రూపాన్ని నిరాకరిస్తుంది.

**4. క్రీస్తుశాస్త్రం – మూడు మతవిరోధ సిద్ధాంతాలు**
రెండవ శతాబ్ధంలో, క్రైస్తవ మతం యేసుక్రీస్తు యొక్క మర్మము గురించి మూడు వేర్వేరు అర్ధరహిత వివరణలతో (వేదాంతరహిత వివరణలు) సవాలు చేయబడింది. ఇవి క్రీస్తు యొక్క దైవత్వాన్ని ఖండించాయి. అయితే మూడవది, డొసెటిజం ఆయన నిజమైన మానవత్వమును ఖండించింది.

**ఎబియోనిజం (Ebionism) :** యేసు మరణ శిక్షి విధించడం అనేది యూదులకు ఉహించదగనిది, కష్టమైనది. ఒక మానవ వ్యక్తి నిజంగా దేవుని యొక్క అద్వితీయ కుమారుడు ఎలా అవుతాడో అని నమ్మడానికి వెనకాడింది. 'ఇబియోన్' అనే

హీబ్రూపదం నుండి ఎబియోనిజం ఉద్భవించింది. దీని అర్థం 'పేద పురుషులు', వారు యేసుక్రీస్తు మెస్సీయ అనుకున్నారు. అయితే తన బప్తిస్మం సమయంలో దేవుని ఆత్మతో నిండిన ఒక మానవుడు. అందుకే వారు ఆయన దైవీక పుత్రత్వమును నిరాకరించారు.

**అడాప్షనిజం (Adoptionism) :** క్రీ॥శ॥ 2వ శతాబ్దం నాటికి థియోడోటుస్ అనే వ్యాపారవేత్త రోము నగరానికి వచ్చి, "క్రీస్తు పవిత్రమూర్తి, ఒక కన్య ద్వారా జన్మించాడు కాని తాను బప్తిస్మమము పొందినప్పటి నుండి మాత్రమే దైవశక్తితో నింపబడ్డాడు" అని బోధించాడు. యేసుక్రీస్తు కేవలం మానవుడే. అయితే దేవుడు ఆయనను దత్తత తీసుకొని తన అనుగ్రహంతో నింపాడు. దైవత్వ స్థితి ఆయన తన బప్తిస్మ సమయములో చేరుకున్నారు. అంతేకాని, ఆయన ఎన్నటికిని దేవుడు కాడు. ఇది మనుష్యావతార రహస్యమునకు విరుద్ధమైన ఆలోచన.

**డోసెటిసమ్ (Docetism):** 'డొసెటిసమ్' అనే పదం గ్రీకు భాషలోని 'డొకెయిన్' అనే పదం నుండి వెలువడింది. 'డొకెయిన్' అనగా 'అలా కనిపించడం' లేదా 'అలా అనిపించడం' అని అర్థము. ఇది క్రీస్తుశాస్త్రానికి సంబంధించిన ఒక వ్యతిరేఖవాదము. క్రీస్తు వ్యక్తిత్వమును అభివర్ణించే సమయంలో కొంతమంది దైవశాస్త్రవేత్తలు మాత్రం "క్రీస్తు మానవుడుగా కనిపించినప్పటికి, ఆయన దేవుడు మాత్రమే, మానవుడు కాదు? అని వ్యతిరేఖ వాదనను లేవనేత్తారు వారికి క్రీస్తు మానవత్వం ఒక ఊహగానంగానే మిగిలిపోతుంది. క్రీస్తు అనుభవించిన శ్రమలు నిజం కాదు అని వాదించారు''. ఇది క్రీస్తుని నిజమైన మానవత్వాన్ని నిరాకరించింది.

### 5. క్రీస్తుశాస్త్ర క్రమము – మొదటి అధ్యయనము

పైన పేర్కొన్న సంప్రదాయ విరుద్ధమైన క్రీస్తుశాస్త్రములకు సమాధానంగా, మొదటి శ్రీసభ పితరులు, ముఖ్యంగా అంటియోకు ఇన్యాసి, లియోన్సు ఇరేనియస్ మరియు తెర్తూలియన్ మొదలైన వారు చాలా ముఖ్యమైన అంశములను స్పష్టంగా వివరించారు. మనుష్యావతారశాస్త్రం, క్రీస్తు ప్రభుజీవిత పరమ రహస్యములైన

ఆయన దైవ, మానవ స్వభావాల శాస్త్రములతో సరియైన సత్యవిచారముగల క్రీస్తుశాస్త్రమునకు పునాది వేసి, రక్షణ శాస్త్రమునకు చక్కని అర్థమును సంతరింపచేసారు.

**అంటియోకు ఇన్యాసివారు**

ఇన్యాసివారు క్రీస్తు ప్రభు ద్వంద్వ స్వభావంపైన ఐక్యతను క్లుప్తంగా వివరించారు. ఈ విషయంపైనే పునీత పౌలు, తన లేఖ (ఎఫెసీ 8:2) లో క్రీస్తు ప్రభు పాపం నుండి, విభజన నుండి రక్షించే ఒక వైద్యుడు అని వివరించారు. ఈ అంశమునే ఇన్యాసివారు కూడా వర్ణించారు. ఈ పాపము, విభజన సృష్టి ఆరంభము నుండి ఆదాము పాపం వలన ఏర్పడింది. అటువంటి సృష్టిలో నూతనత్వం క్రీస్తు నిజదేవునిగా, నిజ మానవునిగా ఉండటంలో ఇమిడి ఉందని ఇన్యాసివారు పేర్కొన్నారు. ఈ అంశమును ఇన్యాసివారు క్రింది సాదృశ్యము ద్వారా వివరించారు. ఒకే ఒక పరమ వైద్యుడు క్రీస్తు, ఒకే సమయంలో రెండు విధాలుగా ఉన్నారు. ఆయన, అనగా క్రీస్తు,

| | | |
|---|---|---|
| శరీరం కలిగియున్నవాడు | అయినా | ఆత్మైక జీవి |
| ఇలలో జన్మించినవాడు | అయినా | మార్పులేనివాడు |
| మనిషిగా అవతరించినవాడు | అయినా | దేవుడు |
| మరణంనకు విధేయుడైనవాడు | అయినా | నిజనిత్య జీవితుడు |
| మరియమ్మ నుండి | అదేవిధంగా | దేవుని నుండి జన్మించినవాడు |
| గోచరమైనవాడు | అలాగే | అగోచరంగా ఉండువాడు |

ఇన్యాసివారి పుస్తకంలో, క్రీస్తు ప్రభు "దైవత్వంను" "ఆత్మైకజీవి" అనే పదజాలంతో వివరించాడు. క్రీస్తు ఆత్మతో నింపబడిన ఉనికిని, ఆయనలోని దైవజీవితం ప్రపంచంలోనికి చొచ్చుకొని వచ్చింది (కొరింతీ 3:17).

**జస్టిన్, తత్వవేత్త మరియు వేదసాక్షి (100–165)**

"క్రీస్తుశాస్త్ర పునరాలోచనను" జస్టిన్ పెద్ద ఎత్తున గ్రీకు సంస్కృతికి రోమన్ సామ్రాజ్యంలోనికి విస్తరింపజేశాడు. ఈయన క్రైస్తవ విశ్వాస అంశమును యూదులతో చర్చిస్తూ, గ్రీకు ఆలోచనలోకి ప్రవేశింపజేశాడు. "భగవద్వాక్యం"

అనేది యోహాను నుండి తీసికొనబడింది. ఈ “దైవవాక్కు” పదం యొక్క మూలాలు జ్ఞానగ్రంథాలలో ప్లేటో, స్టావో తత్త్వాలలో కనిపిస్తాయి. ‘భగవద్వాక్యం’ అనగా జస్టిన్ ప్రకారం –

1. జగత్తును కలిగించే సృజనాత్మక వాక్కు
2. విజ్ఞాన పరిధిలో జ్ఞానమునకు, సత్యమునకు పునాది
3. నైతిక పరిధిలో నైతిక దర్శమైన ఆత్మ (నీమోస్)
4. రక్షణా ప్రణాళిక చరిత్రలో ఇది ఆవిర్భావము మరియు రక్షణ మధ్యవర్తి

ఈ విధంగా భగవద్వాక్యంలో సమస్తం సృష్టంపబడింది. ఈ భగవద్వాక్యమే సమస్త మావన జాతిని వెలుగిస్తుంది. దీనిని ముందుగానీ, తరువాతగాని ఆలకించువారు, క్రీస్తు రక్షణము పొందెెందురు, లేనిచో నశించెదరు. “ఈ వాక్కునందు జీవించిన వారే క్రీస్తు అనుచరులు. వారు అస్థిత్వవాదులుగా పరిగణించబడినప్పటికి గ్రీకు సోక్రటీస్, హెరక్లటస్ మొదలైనవారు చాలా మంది ఉన్నారు. దేవుని మాట వలన జీవించని వారు నిరుపయోగులు, క్రీస్తు శత్రువులు మరియు క్రీస్తు అనుచరులను చంపే హంతకులు. వాక్కు వలన జీవించినవారు మాత్రమే క్రైస్తవులు, భయములేనివారు, బాధపడనివారు (1 అపో 46:1–4).

ఈ భగవద్వాక్యమును చాలామంది తత్వవేత్తలు, నీతిమంతులు కొంత వరకే అర్థం చేసికొని, భాగ్యస్తులైనారు. అందుకే ఇక్కడ కొంత విరుద్ధత వచ్చింది. ప్లేటో బోధనలు క్రీస్తు అనుచరులకు తెలియనిదికాదు కాని అన్ని కోణాల్లో ఒకే విధంగా ఈ బోధనల వివరణ లేదు. ఇతర రచయితలు, కవులు, చరిత్రాకారులు అందరు కూడా కొంతవరకే ఈ దైవవాక్కుకు దగ్గర సంబంధం కలిగియున్నారు. వారి వ్యతిరేక భావాల వలన వారు పూర్తిగా వివేకంను జ్ఞానంను కలిగినవారు కాదని వెల్లడించుకున్నారు.

ఏదైనగానీ, యేసుక్రీస్తులో దైవవాక్కు పరిపూర్ణత మనకు వెల్లడైనది. మన క్రైస్తవ బోధన చాలా ప్రాముఖ్యతను గాంచింది. కారణం, ఆయన మన కోసం శరీరధారై, దేవుని కుమారుడుగా, ఆత్మను ధరించారు. ఇది సమస్త మానవ బోధనలను

మించింది. ఈ తత్వవేత్తలు గొప్పవ్యక్తులు, చాలా వరకు క్రీస్తుగూర్చిన అంశాలు కనుగొన్నారు. కాని వారికి పూర్తిగా క్రీస్తును గూర్చిన జ్ఞానం తెలియదు కాబట్టి వారు తరుచూ వారి భావనలు వారే చూపే వివరణకు విరుద్ధంగా ఉంటుంది. అందువలన ప్రపంచంలో ఎక్కడైతే సత్యం, నీతి ఉంటుందో అక్కడ యేసుప్రభువు సంపూర్ణంగా (భగవద్వాక్యం) ఉంటుందని క్రైస్తవులు అంటారు. దీని అర్ధం క్రీస్తుకు విధేయులైనవారు తక్కిన వారికంటె గొప్ప వారనికాదు గాని క్రీస్తుమనయందు ఉండుట వలన క్రైస్తవులు గొప్పవారు అవుతారు.

ప్రపంచంలో అందరు ఉచ్ఛరించిన హక్కును క్రైస్తవులు ఆస్థిగా భావిస్తారు. కారణం వారు నిజమైన దేవుని కుమారుడిని, సృష్టింపబడనివానిని, అసాధారణ దేవుని ఆరాధిస్తున్నారు. ఆయన మన కోసమే మానవుడైనాడు కారణం మానవుని బాధలను పంచుకుంటూ, మనకు విముక్తిని తీసుకుని వచ్చారు.

ఈ విధంగా జస్టిస్‌గారు క్రీస్తుప్రభుని కేంద్రంగా చేసికొని, ఆయన గూర్చి ఒక సమగ్రమైన, అర్ధవంతమైన, మతానుబంధమైన, సంస్కృతికి, తత్వంనకు అనుకూలంగా ఒక రూపంను ఇచ్చారు. అందరు ఈ భగవద్వాక్యంలో భాగమైఆయన స్వభావ బీజాలను పంచుకుంటారు. క్రీస్తుప్రభువు మాత్రము ఈ విత్తనమును మించిన సంపూర్ణ వాస్తవం". ఇటువంటి ఒక శక్తివంతమైన పవిత్ర గ్రంధ సమాచారం ప్రస్తుత ప్రపంచమునకు అదే విధంగా రానున్న తరాలకు ఆదర్శవంతము. అలాగే కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి. అవి తరువాత బయటపడ్డాయి. 1.జస్టిస్ గారి ఆలోచన, భగవద్వాక్యమైన క్రీస్తును, తండ్రి దేవునికంటే తక్కువ వానిగా అంచనా వేస్తుంది. ఏరియుస్ ఈ ఆలోచనతో ప్రభావితుడై క్రీస్తుని దైవత్వంను నిరాకరించాడు. 2.అలెగ్జాండ్రియా క్రీస్తుశాస్త్రం పరిస్థితి కోణంలో క్రీస్తు మానవ స్వభావంను తగ్గించింది. జస్టిస్ గారిని ఈ తప్పులకు నిందింపకూడదు కారణం ఈ ప్రమాదాలు ఆయన తరువాత తరము యొక్క పొరపాట్లు.

**లియోపురి ఇరేనియస్‌గారు (103-200)**

ఇరేనియస్ "భగవద్వాక్యం" దైవశాస్త్రంను రక్షణ చరిత్ర కోణంలో చెబుతూ సృష్టిని మరియు రక్షణని క్రీస్తుప్రభుని తుది ఘట్టములుగా వివరించారు. ఆయన

అసలైన సిద్ధాంతం: దేవుడు తన అగోచరమైన స్వభావమును క్రీస్తుప్రభుని మనుష్యావతార రహస్యములో వెల్లడి చేశాడు. ఈ ప్రణాళిక సృష్టి ఆరంభము నుండి జరుగుతూనే ఉంది.

తండ్రి తనను తాను తన కుమారుడైన క్రీస్తుప్రభువు ద్వారా అందరికి విధితం చేసుకున్నారు. సృష్టి ఆరంభం నుండి, అందరును ఆయన చూసిన విధంగా వాక్కు, తండ్రి దేవుడైన సృష్టికర్తను లోకంనకు చూపించాడు. సృష్టిలో సమస్త సమతుల్యమునకు తండ్రి కారకుడు. అగోచరమైన తండ్రి, గోచరమైన కుమారునిలో కనిపించారు. మరియతల్లి క్రీస్తుప్రభుకి జన్మనివ్వక మునుపే, కుమారుడు తండ్రితో అన్ని కాలములలో ఉన్నాడు. తండ్రి కుమారుని లోకమునకు పంపించ చిత్తగించబడినప్పుడు కుమారుడు లోకమునకు వచ్చాడు.

యేసుప్రభు, పాత నిబంధనలో ప్రవక్త ద్వారా ప్రబోధనలు జరుగకమునుపే, తానే స్వయంగా మానవజాతిని పునర్నిర్మించటానికి వచ్చుటకు సిద్ధపడ్డారు. 1. ఆదాము పాపం వలన కలిగిన దూరమును, మలినస్థితిని, తన విధేయత వలన తొలగించి సమస్తమును నూత్నీకరింప సిద్ధపడ్డాడు. 2.క్రీస్తుప్రభు నిజదేవుడు – నిజమానవుడుగా సర్వసృష్టిని ఒకటిగా ఏకం చేసెను. మొదటి సృష్టిలో ఆదాము అవిధేయత వలన స్వేచ్ఛాస్థితిని కోల్పోయిన దానిని, క్రీస్తు తన విధేయత ద్వారా అదే సృష్టిని విడుదల గావింప, దానిని సృష్టి ఆదిమ స్థితి కొనసాగింపుగా జరిగించెను.

ఇరేనియస్, క్రీస్తుప్రభుని నిజదేవుడు, నిజమనిషిగా గుర్తించి రక్షణార్థమును వివరించాడు. క్రీస్తుప్రభు దేవుడు కారణం దేవుడు మాత్రమే రక్షణను తెచ్చి, మానవ జాతిని బాగుచేసే శక్తి కలిగియున్నాడు. ఆయన మానవుడు, కారణం మానవుడే తన బాధ్యతగా తక్కిన వారి అపరాధములను పరిహారం చేయగలడు. క్రీస్తు ఒక మధ్యవర్తిగా దేవుని, మానవుని మధ్య సఖ్యతను నెలకొల్పాడు. క్రీస్తు రక్షణ గూర్చి, సత్యసంవాదమైన క్రీస్తు గూర్చి, ఆయన ఎవరు, ఆయన ఉనికి, స్థితి వివరించవలసి వచ్చింది. మరియతల్లి అనే స్త్రీ, క్రీస్తుప్రభువునకు జన్మను ఇచ్చారు. ఆయన శరీరం ఆమె నుండి వచ్చింది. తల్లి నుండి క్రీస్తు రావటంలో

అర్ధం "పోయిన దానిని పునర్మించటానికి" ఆయన వచ్చారు. ఆదాము అవిదేయత మూలంగా పోగొట్టుకున్న స్వతంత్ర స్థితిని, మానవజాతిని యధాస్థితికి తీసుకురావాల్సి ఉంది కనుక క్రీస్తు జన్మించాడు.

ఇరేనియస్‌గారు, "క్రీస్తుప్రభువు నిజమానవ, నిజదైవ స్వభావాలను కలిగిఉన్నవారు, ఆయనే ఐక్యతకు చిహ్నం" గా ఉచ్ఛరించాడు. విజ్ఞానవాదము (గ్నోస్టిసిజమ్) వ్యతిరేకంగా మరియు యేసుక్రీస్తు దేవుడే, మానవుడు కాదు అన్న వారికి వ్యతిరేకంగా ఇరేనియస్ సరియైన జవాబు ఇచ్చాడు. "యేసుక్రీస్తు ఒక్కడే, ఒకే విధంగా ఉండువాడే". ఇరేనియస్ మత సిద్ధాంతం: "పున:శ్చరణ పరిణామం". ఇది మనుష్యావతార పరమ రహస్యంను దేవుని రక్షణ ప్రణాళికకు కేంద్రంగా ఉంచుతుంది. పున:శ్చరణ అర్ధం "గతంలో పోయిన దానిని, నూతనంగా చేయుట, మానవజాతి అంతటిని ఒకటిగా చేయుట, ఒక నాయకుని పాత్ర పోషించారు ప్రభువు. ఆదాము ఆవిర్భావం వలన కలిగి ప్రపంచంను, క్రీస్తు తన మనుష్యావతారం ద్వారా నూతన సృష్టిగా చేసారు. ఇదే సర్వసృష్టిని పరిపూర్తి చేయుటం. ఈ వాక్కు ద్వారా సమస్తం తయారు చేయబడింది, ఈ వాక్కు అన్ని కాలాలలో, మానవుల మధ్య ఉంటూ, అన్నింటిని తనలో ఐక్యపరిచింది. తండ్రిదేవుడు ఆజ్ఞను జారీ చేయు సమయం నుండి సృష్టికి రూపమును ఇచ్చారు. ఆయన సృజానాత్మకశక్తి వలన మానవరూపియైన వాక్కు మానవ జాతి చరిత్రను ఒకటిగా చేసి, దేవుని రక్షణను తన మానవ స్వభావములో విలీనం చేసుకుంది. ఈ విధంగా యేసుక్రీస్తు సర్వమానవ జాతి విధికి పున:రూపం నిచ్చారు. ఈ విధంగా ఇరేనియస్‌గారు క్రీస్తు మనుష్యావతారశాస్త్రంనకు ఒక భూగోళిక అర్ధంను ఇచ్చారు. అయినను పదజాల పరిమితి వలన కొంత కొరత ఈ తత్వశాస్త్రంలో కనిపిస్తుంది.

**తెర్తూలియన్ (160-220)**

క్రీస్తు నిజంగా మానవ శరీర, ఆత్మలను కలిగియున్నారు అని 'క్రీస్తు దేహము మానవ దేహం కాదు' అన్న వారికి తెర్తూలియన్ గట్టి సత్యమును వెల్లడించారు. మానవ స్వభావం శరీర, ఆత్మల సముదాయంగా క్రీస్తులో ఉన్నాయి. ఆత్మ ఆత్మగానే,

శరీరం శరీరంగానే క్రీస్తులో ఉన్నాయి. తెర్తూలియన్, పరమ రహస్యమైన క్రీస్తును అర్థం చేసుకొనుటకు త్రిత్వైక దేవుని కోణం అర్థం చేసుకొనుటకు ప్రయత్నించారు. అందువలనే వాక్కుయైన దేవుడు తండ్రికాదు, తండ్రి ఒకటిగా ఉన్నప్పటికి, ఒక స్వభావం ఉన్నను క్రీస్తు క్రీస్తే, అని తెర్తుతూలియన్ క్రీస్తుశాస్త్రంను వివరించారు.

క్రీస్తు దైవ, మానవ స్వభావాలను కలిగి ఉన్నాడు. ఒకే వ్యక్తిలో మానవుడు దేవుడైన యేసు ఐక్యమై ఉన్నారు. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు. ఈ ద్వివిధ వైరుధ్యంలో క్రీస్తు స్వభావాలు భద్రపరచబడ్డాయి. దీని అర్థం రెండు స్వభావాలు కలిసినప్పుడు మూడో వ్యక్తిత్వం వస్తుందని కాదు. తెర్తూలియన్ క్రీస్తుశాస్త్రంలో ప్రత్యేకత ఇదే: ఒకే దేవుడు కాని రెండు స్వభావాలు క్రీస్తునందు ఉన్నాయని. ద్వంద్వత్వం ఉన్నను ఒకే వ్యక్తి. ఈ వ్యక్తి నిత్యజీవ వాక్కుయైన దేవుడు. తండ్రి కాదు. అందుకే క్రీస్తు రెండు స్వభావాల సమ్మేళనం.

ఈ అంశమును తరువాత చాల్లెస్డన్ సమావేశం దత్తత తీసుకుంది. ఈ వివరణ తరువాత వచ్చే నెస్టోరియనిజమ్, మోనోఫిజిటిజం వ్యతిరేకంగా ఉంటూ, జవాబుగా నిలిచింది, ఈ అంశము. ఏదైనాగాని మన వ్యక్తిగతంగా క్రీస్తుతో సంబంధం కలిగి ఉన్నపుడే ఆయనను ఎక్కువగా అర్థం చేసుకోగలము, వేదాంతంగా ఆలోచన ఎక్కువ చేస్తే తప్పుదారి పట్టే అవకాశం ఉంది అని తెర్తుతూలియన్ గారు పలికారు.

## 6. అలెగ్జాండ్రియా – క్రీస్తుశాస్త్రము

### అలెగ్జాండ్రియపుర క్లెమెంట్ (150–215)

క్లెమెంట్, జస్టిన్ మరియు ఇరేనియస్‌ల యొక్క "మానవ చరిత్ర ఆద్యంతం శాశ్వత భగవద్వాక్కు (లోగోస్) సార్వత్రికమైన ఉనికి" అను ఆలోచనను ఆధారంగా చేసుకున్నాడు. భగవద్వాక్కు (లోగోస్) తనను తాను చాలా వరకు గ్రీకుల యొక్క తత్వశాస్త్రాల ద్వారా వ్యక్తపరచుకున్నారు. అయితే పూర్వనిబంధనలో మాత్రం దేవుడు చట్టం ద్వారా మాట్లాడారు అని క్లెమెంట్ వక్కాణించాడు.

దేవుని ఆగమనమునకు ముందు నీతి/ధార్మికత కోసం గ్రీకులకు తత్వశాస్త్రం ఆవశ్యకమైనది. కాని ఇప్పుడు దైవభక్తికి అది తోడ్పడుతుంది. నిదర్శనమైన

విశ్వాససాధనలో అది ఒక సన్నాహకంగా ఉంటుంది. దేవుడు అన్ని మంచికార్యాలకు/విషయాలకు పరిణామాలకు మూలము మరియు కారణం; కాని కొందరికి ప్రధానంగా పాత్ర మరియు నూతన నిబంధనలోలాగా, ఇంకొందరికి పర్యావసానం/ఫలితం ద్వారా మరియు తత్వశాస్త్రంలో మాదిరిగా, ఒకవేళ దేవుడు గ్రీకులను నేరుగా మరియు ప్రధానంగా పిలిచేవరకు, తత్వశాస్త్రం వారికి ఇవ్వబడినదికావచ్చు. హెబ్రీయుల చట్టాన్ని క్రీస్తు చెంతకు తీసుకురాబడిన విధంగా గ్రీకు తత్వాన్ని క్రీస్తు చెంతకు తీసుకురాడానికి ఒక పాఠశాల అధ్యాపకుడు ఉండేవాడు. ఈ తత్వశాస్త్రం, పరిపూర్ణుడైన క్రీస్తుకు, ఒక సిద్ధపాటుగా ఆయనకు మార్గం సుగమం చేసింది. కనుక సత్యం యొక్క మార్గం ఒక్కటే. కాని అది ఒక శాశ్వతమైనది, కాని అందులోని ప్రభావం అన్ని వైపుల నుండి ప్రవహిస్తుంది". (జెడుపియస్, టువార్డ్ ఎక్రిస్టియన్ థియాలజి ఆఫ్ రిలిజియస్ పూర్ణలిజమ్ (న్యూయార్క్ మేరీనాల్ 1997, పేజి. 67).

క్లెమెంట్‌కు మానవాళి యొక్క నిజమైన మార్గదర్శకులు ప్రాచీన/పురాతన తత్వవేత్తలు (జ్ఞానం కలిగిన పురుషులు మరియు స్త్రీలు) ఎందుకనగా నిజముగా వారు దైవస్ఫూర్తిని పొంది, వాక్కు (లొగోస్) నడిపించిన విధానంలో నడుచుకొని, దేశ విదేశాల్లో దైవిక సత్యాలు ప్రకటించారు/నేర్పించారు. క్లెమెంట్ గ్రీకుల గూర్చియే కాక భారతీయ జ్ఞానులు/ఋషులు, సన్యాసులు/తపస్వీలు మరియు గ్రీకేతర తత్వవేత్తలు కూడా సంఖ్యాకులే. ఇందులో రెండు వర్గాలు ఉన్నాయి. కొందరు సార్మనేలుగా మరికొందరు బ్రహ్మణులుగా పిలువబడ్డారు. ఇంకొందరు బుద్ధుని సూత్రాలకు లోబడి జీవిస్తుంటారు. ఆయన అసాధారణ పవిత్రత కారణంగా, వారు దైవకీర్తిని పెంచుకున్నారు. యేసుక్రీస్తు మానవులకు మన కొరకు, మన దృష్టికి దేవుని రహస్యాన్ని తెలియజేయాలనే ఉద్దేశ్యంతో భగవద్వాక్కు (లొగోస్) నుండి దిగివచ్చారు, అని క్లెమెంట్ ప్రబోధించారు. "వాక్కు మానవుడాయెను కనుక ఆ వాక్కు ద్వారా (మానవుని ద్వారా) దేవునిగా మారాలని నేర్చుకోవాలి" అని వక్కాణించాడు. ఆయన డొసెటిసమ్‌కు (క్రీస్తు దేహం, మానవ దేశమ కాదు అనే వాదనకు) వ్యతిరేకంగా, మనుష్యావతారంను విశ్వసించాడు. కాని యేసు జీవితం అంతాకూడా భగవద్వాక్కు (లొగోస్) ఆధిపత్యం కొనసాగిందని ఆయన

భావన. యేసుక్రీస్తు శారీరక బాధ అనుభవించినప్పటికి, మనస్సు యొక్క కోరికలు ఆయనలో కలుగలేదు. ఎందుకనగా అవి వాక్కుపై (లొగోస్) ఆధిపత్యం చేయలేవు. యేసుని మానవ ఆలోచన పూర్తిగా వాక్కు ఆధిపత్యంలో ఉంది. తద్వారా క్లెమెంట్ ప్రకారం, యేసుక్రీస్తు మానవ ఆత్మ, దాని యొక్క మానవ అనుభూతి మరియు స్వేచ్ఛ వలన దాని ప్రాముఖ్యతను కోల్పోతుంది.

**ఆరిజెన్ (185–254)**

ఆయన స్వతంత్ర, ఆలోచనాపరుడు. అతని క్రీస్తుతత్వం/క్రీస్తుశాస్త్రంను ఒక యోచన/పథకంలోని కుదించలేము. ఆరిజెన్‌కు, యేసుక్రీస్తు దైవిక మరియు మానవ లక్షణాలు కలిగి ఉన్న వ్యక్తి. "ఆయన దేవుడు, దేవుని కుమారుడు, వాక్కు మరియు రక్షకుడు, వైద్యుడు, మరియు మృతుల నుండి (చినిపోయిన) తొలుత జన్మించినవాడు".

**ఆరిజెన్ ఆలోచనలలో ఈ క్రింది విషయాలు ముఖ్యమైనవి:**

– ఆరిజెన్, యేసు యొక్క సంపూర్ణ మానవతత్వాన్ని నొక్కి వక్కాణించాడు. అలాగే తన స్వభావం యొక్క మూడు భాగాలు కలిగిన వ్యక్తి, శరీరం–ఆత్మ– ప్రాణము ఈ మూడు కూడా వాక్కు (లోగోస్) లో ఐక్యమై ఉన్నవి.

– సాంప్రదాయ మూల సిద్ధాంతంను రూపొందించిన మొదటి వ్యక్తి. "సంపూర్ణ/ పరిపూర్ణ మానవత్వాన్ని పొందని వ్యక్తి, పరిపూర్ణ మానవుని రక్షింపలేడు.

– మరోవైపు ఆరిజెన్, యోగసిద్ధి అనే మార్గం ద్వారా యేసు యొక్క మానవతత్వం మరియు దైవత్వంతో ఏకమైనది/ఐక్యమైనది అని ప్రతిపాదించాడు. యోగ సిద్ధి అను పరిపూర్ణ భక్తి ద్వారా యేసు పూర్తి జీవితం వాక్కు ద్వారా రూపాంతరం చెందింది అని ప్రతిపాదించాడు.

"దేవుడు–మానవుడు" అనే క్రీస్తుతత్వ బిరుదు మొట్టమొదటిగా ఆరిజెన్ రచనలలో కనుగొనబడింది. ఈ బిరుదు యేసు యొక్క దైవీక మరియు మానవ స్వభావాన్ని వ్యక్తపరుస్తుంది. కాని యేసు యొక్క మానవ మరియు దైవస్వభావాల సమ్మేళనాన్ని

వాస్తవీయంగా వివరించుటలో విఫలమైంది. ఈ యోగ సిద్ధి అంతస్తులో భిన్నమైనది, కాని దేవునితో ధ్యానంతో పొందే ఐక్యతతో పోలిస్తే ఇది ఒక్కటే మార్గం కాదు.

**ఏరియుస్ (250–336) ఏరియనిజమ్**

ఇతను లిబియా గురువు మరియు వేదాంతి; ఇతను ఆంటియోకియన్ పాఠశాలకు చెందినవాడు. ఇతను ప్రచారం చేసిన క్రీస్తుతత్వం కతోలిక సిద్ధాంత వ్యతిరేతను, ఏరియనిజం అంటారు. ఇది యేసుక్రీస్తు, నిజమైన దేవుడు లేదా నిజమైన మానవుడు కాదు కాని కాలగర్భంలో సృష్టింపబడిన ఒక మధ్యవర్తి అని నొక్కి చెబుతుంది. అతను మిగిలిన సృష్టికి (సృష్టికన్నా) ఉన్నతమైనవాడు కాని దేవునికి సరిసమానం సహా శాశ్వతం కాదు. ఏరియస్ ఈ విధంగా అంటాడు, “వాక్కు లేని ఒక సమయం ఉంది”. తన క్రీస్తుశాస్త్రంలో/క్రీస్తుతత్త్వంలో ఏరియస్, అలెగ్జాండ్రియన్ పాఠశాల యొక్క క్రీస్తుత్వం అయిన “వాక్కు – శరీరం” యొక్క తీవ్ర స్థానానికి చేరుకున్నాడు. ఏరియుస్, శాశ్వతమైన భగవద్వాక్కు ప్రత్యక్షంగా క్రీస్తు మానవ శరీరానికి సంబంధం కలిగి, క్రీస్తు మానవ ఆత్మకు ఎలాంటి సంబంధం లేకుండా ఉంటుందని పేర్కొన్నాడు. అందుకే యేసు నిజమైన మానవ జీవితం కలిగి ఉండలేదు అని పేర్కొన్నాడు. ఏరియుస్ వివాదానికి సంబంధించిన విషయంలో శ్రీసభ మొత్తం శ్రద్ధ మరియు దృష్టి అతను ప్రతిపాదించిన త్రిత్వైక–దోషం మీద కేంద్రీకృతమైనది. అయితే క్రీస్తుతత్త్వ దోషం గుర్తించబడలేదు. ఏరియుస్ వివాదం ప్రధానంగా అనగా త్రిత్వైక సిద్ధాంతం, తండ్రి మరియు కుమారుని యొక్క సమానత్వం గురించి, అని గోచరమవుతుంది.

అయితే యేసుక్రీస్తు దైవత్వాన్ని తిరస్కరించినపుడు, క్రీస్తుతత్త్వం యొక్క పునాదులు కూడా ఏరియయుస్ నాశం చేశాడు. ఏరియనిజం ఈజిప్టు, సిరియా మరియు ఆసియా మైనర్ యొక్క అనేక భాగాలలో వ్యాపించింది. క్రీ.శ. 325లో నైసియన్ మహాసభ–1 ఏరియనిజం ఖండించింది మరియు కుమారుడు, తండ్రి వలె ఒకే స్వభావం కలిగిన వ్యక్తి అని ప్రతిపాదించింది. ఏరియనిజమ్‌కు వ్యతిరేకంగా నైసీయన్ ప్రమాణం “మేము ఒకే సర్వేశ్వరుని విశ్వసించుచున్నాము. సర్వేశ్వరుని

జనితైక పుత్రుడును, ఒకే ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించుచున్నాము. ఇతను యుగయుగములకు పూర్వమే పిత నుండి జన్మించెను. దేవుని నుండి దేవునిగాను, జ్యోతినుండి జ్యోతిగాను, నిజదేవుని నుండి నిజదేవునిగా జన్మించెను. జన్మించినవాడు సృష్టింబడినవాడు కాడు. పితతో ఏక స్వభావము కలవాడు. ఇతని ద్వారా సమస్తము సృష్టింపబడెను. మానవులమగు మన కొరకు, మన రక్షణము కొరకును, పరలోకము నుండి దిగివచ్చెను. పవిత్రాత్మ ప్రభావము వలన కన్యమరియమ్మ ద్వారా, శరీరమును ధరించి, మానవుడాయెను".

4వ శతాబ్ధంలో హోమోసియస్ క్రీస్తుతత్త్వంగా పిలువబడే నైసియన్ క్రీస్తుతత్వం యొక్క గొప్ప సంరక్షకుడు పునీత అతనాసియస్ (క్రీ.శ.373) గొప్ప గ్రీకు వేదాంతి మరియు అలెగ్జాంఢ్రియా పితరుడు. ఇతను అలెగ్జాంఢ్రియా పాఠశాలను అనుసరించాడు; యేసులో దైవ సూత్రాధిపతి వాక్కు అని ఆయన ప్రతిపాదించాడు; "ఆయన ఏదీ కలిగి ఉండనందున మరియు అతడు తండ్రితో పూర్తిగా ఉనికిలో ఉన్నందున, అతను మానవ శరీరంలో కూడా ఉన్నాడు. జీవం ఇస్తున్నాడు. కావున అన్ని జీవుల, అందరి వ్యక్తుల కదలికలు, క్రీస్తు ద్వారా క్రీస్తులో జరుగుతున్నాయి". కాబట్టి, క్రీస్తు శరీరం వాక్కు యొక్క జీవం ఇవ్వడం చర్య యొక్క పరికరం/సాధనం; క్రీస్తు శరీరం వాక్కు ద్వారా విస్తరించబడింది.

**పునీత అతనాసియస్ క్రీస్తుశాస్త్ర ఉన్నత భావం:**
**యేసుక్రీస్తు దేవుని ఆవిష్కరణము, మానవుని రక్షణము**

కానీ యేసు మానవ స్వభావాన్ని నిర్లక్ష్యం చేసాడు. ఈ సమయంలో క్రీస్తులో మానవ ఆత్మని అంగీకరించినట్లు కనబడదు. క్రీస్తు గెత్సెమని తోటలో ఆవేదన గురించి మాట్లాడేటప్పుడు శరీర బాధల గూర్చి మాత్రమే ప్రస్తావిస్తాడు. "శరీరం బాధపడి కన్నీటిని కార్చింది, కాని తనకు అలా బాధలుపడగల స్వభావం లేదు. సువార్తీకులు, ఆయనే బాధలు అనుభవించినట్లు చూపించారు/ప్రస్తావించారు. కాని అలెగ్జాంఢ్రియా యొక్క సమాఖ్య సదస్సులో లాడొసియా యొక్క పీఠాధిపతి అపోల్లొనారిస్ ఖండించిన తర్వాత అతనాసియస్ తన ఆలోచనను మార్చుకున్నాడు.

**అపొల్లినారిస్ (310-390)**

అపొల్లినారిస్ అలెగ్జాండ్రియన్ క్రీస్తుతత్త్వమును అధికముగా అంటిపెట్టుకున్నాడు. ఇదే మోనోఫిటిజం లేదా అపొల్లినారియనిజంగా గుర్తింపు పొందింది/పిలువబడింది. ఇది యేసుక్రీస్తు నిజంగా దేవుడని, నిజమానవుడు కాదు అని వాదిస్తుంది. ఈ ఆలోచనను వివరించడానికి అపొల్లినారిస్ ప్లేటో యొక్క మానవ శాస్త్రాన్ని అనుసరించాడు. ఇతని ప్రకారం మానవుడు భౌతిక శరీరం, జీవిత సూత్రం మరియు మార్గదర్శక ఆధ్యాత్మిక సూత్రం/హేతుబద్ధమైన ఆత్మ ద్వారా తయారుచేయబడ్డాడు. అలాగే మనుష్యావతార సమయంలో క్రీస్తుయొక్క ఆత్మ, దైవిక వాక్కుచే భర్తి చేయబడింది; అందువల్ల అతడు పూర్తిగా దైవీకరణం చేయబడ్డాడు, కనుక అతనికి ఒకే ఒక స్వభావమున్నది, అది దైవస్వభావం అని ప్రతిపాదించాడు అపోల్లినారిస్‌కు, ఈ క్రీస్తు వ్యక్తి యొక్క ఐక్యత మరియు పాపం నుండి అతని సంపూర్ణ రక్షణ నిర్ధారించడానికి ఇది అవసరం అనిపించింది. క్రీ.శ.362లో అలెగ్జాండ్రియాలోని ఒక సదస్సు మోనోఫిటిజంను ఖండించింది. క్రీస్తుయొక్క నిజమైన మానవాళి గురించి పునరుద్ఘాటించుటకు, సభ నైసియన్ ప్రమాణంను జత చేసింది. “మానవులమగు మన కొరకు, మన రక్షణము కొరకును పరలోకం నుండి దిగివచ్చెను పవిత్రాత్మ ప్రభావము వలన కన్యమరియమ్మ ద్వారా, శరీరమును ధరించి మానవుడాయెను”. అలెగ్జాండ్రియన్ ఆలోచన/స్థానము - ఒకే పక్షపాతము, కేవలం ఒక తాత్విక సమస్య కాదని గమనించాలి. మోనోఫిటిజం కంటే ఎక్కువ ఖండిస్తు అది సరిదిద్దబడలేదు. దాని యొక్క లోపము అంతర్గతంగా యేసుక్రీస్తు గూర్చి ఏకపక్ష అవగాహన కలిగి ఉండటము. దేవుని దివ్యమైన రహస్యాన్ని వెల్లడించుటకు యేసుక్రీస్తు కేవలం మధ్యమం లేదా సాధనం మాత్రమే కాదు. కాని అతడు దేవుడిగా ఉండి మానవుడయినాడు. దైవరహస్యం, చారిత్రాత్మక మరియు పూర్తి శరీరధారియైన/మానవుడైన, స్వేచ్ఛ కలిగిన యేసుక్రీస్తు ద్వారా ఆవిష్కృతమౌతుంది. అలెగ్జాండ్రియన్ లోపాన్ని అడ్డుకోవడానికి, అంటియోకియన్ పాఠశాల దాని క్రీస్తుశాస్త్రాన్ని/తత్త్వాన్ని అభివృద్ధి చేసింది, క్రీస్తు యొక్క మానవ స్వభావానికి సమాన ప్రాముఖ్యతను ఇచ్చింది.

## 7. అంతియోకియా – క్రీస్తుశాస్త్రము

### అంతియోకు యుస్థాతియూసు (+377)

యుస్థాతియూసు అంతియోకు పాఠశాలలో ఒక గొప్ప పేరుగాంచిన వేదపండితుడు మరియు అంతియోకునకు పీఠాధిపతి. ఇతను నైసియా విశ్వాస ప్రమాణమును దృఢముగా సమ్మతిస్తూ ఏరియన్ సిద్ధాంతమునకు వ్యతిరేకంగా పాటుపడిన వ్యక్తి. ఇతడు క్రీస్తులో "అభిషేకించిన దేవునికి" మరియు "అభిషేకింపబడిన మానవునికి" మధ్య వ్యత్యాసాన్ని చాలా క్షుణ్ణంగా తెలియజేసారు. మానవుడిగా శ్రమల పొందిన అతని మానవ స్వభావము మరియు మూడవ రోజున లేపబడి మహిమపరుపబడిన అతని దైవత్వం అనే రెండు విలక్షణమైన స్వభావాలని చెబుతారు. క్రీస్తుతత్త్వాన్ని గూర్చిన అతని బోధన(వాదన) ముఖ్యంగా ఆ రెండు స్వభావాల సంయోగం మరియు వ్యత్యాసంపై ఆధారపడి ఉంటుంది. యుస్థాతియూస్‌గారు లోగోస్ – వాక్కు, ఆన్‌త్రొపోస్ – మానవియ క్రిస్టాలజి అనే సిద్ధాంతాన్ని మొట్టమొదటిగా ప్రవేవపెట్టిన వ్యక్తిగా పేరుగాంచారు. ఈ సిద్ధాంతమే అంతియోకు క్రీస్తుశాస్త్రంగా (అంటియోకియన్ క్రిస్టాలజి)గా ఖ్యాతి గాంచి తద్వారా అలెగ్జాండ్రియా పాఠశాలకు చెందిన లోగోస్ – సార్క్స్ (వాక్కు – శరీరము) క్రిస్టాలజి సిద్ధాంతమునకు పూర్తి ఆకారాన్ని, పరిపూర్ణ అర్థాన్ని ఇచ్చింది.

### డియడోర్, తార్సు పీఠాధిపతి

డియడోర్ ఒక తత్వవేత్త, వేదపండితుడు మరియు తార్సుకు పీఠాధిపతి. ఎథెన్సు నగరంలో లౌకిక చదువులను అభ్యసించారు. మొదటి కాన్‌స్టాన్‌టినోపుల్ సమావేశము (క్రీ.శ. 381) నందు కీలకపాత్ర పోషించారు. అపొల్లినారియనిజమ్, మోనోఫిజిటిజమ్ అను సిద్ధాంతాలను తీవ్రంగా ఖండించిన వ్యక్తి. ఏకస్వభావ వాదము (మోనోఫిజిటిజమ్)ను వ్యతిరేకిస్తు, డియడోర్ 'దేవుని కుమారునకు, మరియ కుమారునకు' గల వ్యత్యాసాలను నొక్కి వక్కాణించారు. అంతేకాకుండా దేవుని కుమారుడు అనేది క్రీస్తు దైవత్వానికి చెందినదిగా, మరియ కుమారుడు అనేది అతని మానవత్వానికి చెందినదిగా చెప్పారు. క్రీస్తునందు ఉన్న రెండు స్వభావాల ఐక్యత మరియు బేధవ్యత్యాసాలు చెప్పడానికై డియడోర్ సంబంధ భాష

ఉపయోగించారు. క్రీస్తుప్రభువు మరియమాత కడుపులో పడినప్పటి నుండియు అతడు ఆత్మపూరితుడై ఉన్నాడని మరియు క్రీస్తుకు, ప్రవక్తలకు తేడా ఉంది అని అన్నారు. క్రీస్తు యొక్క మానవ స్వభావం పరిపూర్తిగా గుర్తించాలన్న ఆయన బోధనలో ఆయన గొప్పతనం దాగి ఉంది.

## తియడోర్ (క్రీ.శ. 350-428)

ఈయన అంతియోకు నగరంలో జన్మించాడు. వాక్చాతుర్యంలో అగ్రగణ్యుడు మరియు ప్రత్యేకత కలిగిన వ్యక్తి. సిసిలియాలోని మోప్సుయస్తియాకు పీఠాధిపతిగా ఎన్నుకోబడ్డాడు. డియడోర్ శిష్యుడు మరియు పునీత జాన్ క్రిస్టోస్టమ్‌గారి సహచరుడు. ఇతనిని అంతియోకు క్రీస్తుశాస్త్రంలో పేరుగాంచిన గొప్ప వ్యక్తిగా చెప్పవచ్చు. అలెగ్జాంద్రియా గురుపితరుడైన పునీత సిరిల్‌గారు తియడోర్‌ను నెస్టోరియస్ సిద్ధాంతమునకు పితామహులుగా పేర్కొన్నారు. తియడోర్ ముఖ్యంగా క్రీస్తుని రెండు స్వభావాలు, అతని మానవ స్వేచ్ఛ మరియు జ్ఞానముపై ఎక్కువగా పట్టు బిగించాడు. ఇతను క్రీస్తును "వాక్కుగా మరియు మానవరూపం ధరించినవాడు"గా చిత్రీకరించాడు. ఈ రెండింటిలో వాక్కు క్రీస్తుని నిజ దైవత్వాన్ని మరియు శరీరము క్రీస్తుని నజమానవత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెబుతూ ఈ రెండు స్వభావాలు ఒకే దైవపురుషునిలో ఏకమయ్యాయి కాబట్టి ఈ స్వభావాలు రెండు అయినప్పటికీ ఒకే కుమారునిగా, ఒకే దేవునితో రూపొందాయని చెబుతారు.

క్రీస్తుతత్వాన్ని గూర్చిన అతని భావము క్రీస్తుని రెండు స్వభావాల మీద పూర్తిగా ఆధారపడి ఉంది. దేవుడు కాబట్టి మానవ స్వభావం ధరించియున్నా అతని నుండి మానవ బలహీనతలను తీసివేయడానికి దైవ స్వభావం మరియు మానవ స్వభావాల మధ్య తారతమ్యాన్ని గూర్చి చెప్పారు. ఈ క్రమములోనే తియడోరు అలెగ్జాంద్రియా పాఠశాల వారి "వాక్కు మరియు మానవ సహజ కలయిక" సిద్ధాంతమునకు వ్యతిరేకించారు. ఈ క్రింది కారణాల వలన ఆయన ఈ సిద్ధాంతాన్ని వ్యతిరేకించారు.

1. ఈ సహజ కలయిక దేవుని శరీరాన్ని మరణం లేనిదిగా చేస్తుంది.
2. కేవలం మానవ శరీరం మాత్రమే కాకుండా ఆత్మ కూడా రక్షింపబడాలి. అందుచేత ఆత్మ కూడా భాగమవుతుంది.

3. రక్షణ యొక్క ప్రధాన ఉద్దేశం/లక్ష్యం: నిశ్చలత, ప్రశాంతత కనుక అది సహజముగా ఆత్మకు సంబంధించినదే కానీ శరీరానికి కాదు.
4. మానవ కార్యాల ద్వారానే మానవులు రక్షింపబడతారు కనుక క్రీస్తుకు నిజమానవ స్వభావం ఎంతో అవసరం.
5. ఈ మానవకార్యాలు మానవ స్థితిలోనే వినయవిధేయతలతో కొనసాగించాలి. కాబట్టి క్రీస్తు మహిమపరచబడాలంటే క్రీస్తు తప్పనిసరిగా మానవునిగా శోధింపబడాలి. కనుక యేసు దేవుడు మరియు మానవుడై ఉన్నాడు. “అతడు కేవలం దేవుడో లేదో కేవలం మానవుడో కాకుండా తన స్వభావాన దేవుడు మరియు మానవుడై ఉన్నాడు.

వాక్కు అయిన దైవకుమారుని దైవత్వంలో సంయోగం వలన దేవుని మానవ స్వభావానికి ఘనత మరియు మహిమ చేకూరి ఆ దైవత్వంలో ఒకటిగా ఏకమై కడను ఒక “వ్యక్తి” (ప్రొసపన్) గా ఉంటున్నాడని చెబుతారు. తియడోర్ ప్రకారం ఈ ప్రొసపన్ అంటే ఏమిటి? తియడోర్ రోజులలోని త్రిత్వపు భాషలో చెప్పాలంటే ఈ ప్రొసపన్ అనేది “భిన్నతత్వ సంయోగ (హిపొస్టాటికల్ యూనియన్) మనకు ప్రత్యార్థము. అనగా ఒక అఖండమైన వ్యక్తి అని భావం. అయినప్పటికీ ఆ దినాలలో క్రీస్తుశాస్త్రంలో ప్రొసపన్ అనేది యేసుని యొక్క దేవుని మరియు మానవుని సమకాలిన వ్యక్తిత్వాన్ని గురించి తెలిపింది.

కాబట్టి తియడోర్ “దేవుని కుమారుడు” మరియు “మరియ కుమారుడు” ఒకటే నన్న భావనతో ఏకీభవించలేదని తెలుస్తుంది. అలెగ్జాండ్రియా పాఠశాల వారి క్రీస్తుశాస్త్రములో నైసియా ప్రమాణము వారి తర్కవాదనతో వ్యతిరేకించినందువలనే తియడోర్ ఇటువంటి కఠినమైన భావనను చెప్పారు. “ఇందువల్ల వాదోపవాదాలు పెరిగాయి. క్రీస్తుని గూర్చిన దైవ మానవ స్వభావాల గూర్చిన వారి భావనల వలనే ఈ వాదోపవాదాలు పెరిగాయి.

## నెస్టోరియసు (+451) నెస్టోరియను సిద్ధాంతము

నెస్టోరియను అనే సిరియా మత సన్యాసి తియడోర్ యొక్క శిష్యుడు. ఇతడు గొప్ప వేదపండితుడు. 428లో కాన్‌స్టాన్‌టినోపుల్ పీఠమునకు పితరుడుగా

ఎన్నుకోబడ్డాడు. ఇతను వేద సంస్కరణకు శ్రీకారం చుట్టి ఏరియన్ సంఘాలను మూసివేసి దబ్బర సిద్ధాంతికులను అక్కడి నుండి తరిమి వేశారు. అంతియోకు క్రీస్తుశాస్త్రము యొక్క దృఢమైన అనుచరుడిగా, నెస్టోరియసు అరిస్టాటిల్ తత్వశాస్త్రాన్ని క్రీస్తును అర్థం చేసుకోడానికై అన్వయించారు. అరిస్టాటిల్ ప్రకారం ఒక వ్యక్తి స్వయంగా విభిన్నం మరియు ఇతరుల నుండి విశిష్టత కలిగి ఉండడం. వ్యక్తి స్వయంగా జీవిస్తాడు. ప్రతి సంపూర్ణ స్వభావం ఒక సంపూర్ణ వ్యక్తి. అరిస్టాటిల్ ఆలోచన ప్రకారం "అవసరమైన స్వభావం" మరియు "జీవనము" అనేవి మార్చలేనటువంటివి. తద్వారా మానవ స్వభావంతో ఉన్న మానవుడు ఖచ్చితంగా వ్యక్తిగత మానవునిగా నిలిచి ఉంటాడు. అదే మానవ వ్యక్తి.

నెస్టోరియసు ప్రతిపాదించిన నెస్టోరియనిజమ్ అనేది అంతియోకు క్రీస్తుశాస్త్రము యొక్క తీవ్రరూపం దాల్చిందని చెప్పవచ్చు. ఈ సిద్ధాంతం ప్రకారం దైవకుమారుని పూర్ణ మానవ స్వభావం. ఆయన పూర్ణ మానవ జీవితాన్ని సూచిస్తుంది. కాబట్టి క్రీస్తు సంపూర్ణ మానవుడు మరియు ఈ సంపూర్ణ మానవత్వంలో దైవసంభూతమైన వాక్కు కలయికతో క్రీస్తు స్వతంత్ర వ్యక్తిత్వం ఏర్పడింది. ఈ కలయిక మహత్తరమైనది అయినప్పటికీ ఈ కలయికను ఇద్దరు వ్యక్తుల నైతిక కలయికగా గుర్తించలేమని చెబుతాడు. ఈ విధంగా నెస్టోరియనిజమ్ అనేది క్రీస్తు రెండు వ్యక్తుల కలయిక అని బోధించింది. అదే దైవకుమారుడు మరియు మానవ వ్యక్తి (మరియ కుమారుడు). ఈ రెండు వ్యక్తుల కలయికే క్రీస్తు. దేవుడు నిజమైన మానవ వ్యక్తి కాలేడు అనేదే దీని ప్రత్యార్థం.

క్రీస్తుతత్వాన్ని గురించి నెస్టోరియసు వైరుధ్య వాదన బోధనలు క్రమేనా మరియను గూర్చిన వైరుధ్య వాదానికి దారి తీసింది. తన ప్రసంగాలలో నెస్టోరియసు ముఖ్యంగా మరియ "దేవుని యొక్క మాతయా?" లేదా "మనుష్యుడైన యేసుని యొక్క మాతయా?" అన్న దానిపైన దృష్టి పెట్టారు. ఆయన ఈ రెండూ కాకుండా "క్రీస్తుని యొక్క మాత" అనే పేరును ప్రతిపాదించారు. కారణం ఈ విధంగా నెస్టోరియసు క్రీస్తును మానవుడు మరియు దేవుడు అనే రెండు వ్యక్తుల కలయికగా వర్ణించాడు. ఈ సృష్టిలో ఏ ప్రాణికూడా దేవునికి జన్మనివ్వలేదు. మరియ

సాధారణంగా ఒక మనుష్యునికి జన్మనిచ్చింది. ఈ మనుష్యుడు క్రమేనా దేవుని సాధనంగా మారాడు అని వాదించాడు.

నెస్టోరియసు మరియమాతను ''దేవుని యొక్క మాత''గా పిలవడానికి తిరస్కరించాడు. మరియను అలా పిలవడం ద్వారా ఆమెను దేవునితో సమానంగా ఒక దేవతలా భావించే అపాయం ఉంది అని, అదే విధంగా గ్రీసు దేశంలో అన్యులు కొలిచే ఎఫెసీ అర్తెమీసు దేవతలా మరియను అదే కోణంలో చూపు అపాయం ఉందని భావించాడు.

ఈ నెస్టోరియసు తిరస్కరణ ద్వారా వేదపండితులలో ప్రకంపన ఏర్పడింది. నెస్టోరియసు ప్రసంగం సంగ్రహమును అలెగ్జాండ్రియా పీఠాధిపతి అయిన సిరిల్‌కు పంపబడింది. వాటికి ప్రత్యుత్తరముగా సిరిల్‌గారు "మరియ దేవుని యొక్క మాత" అన్న సత్యాన్ని ఒప్పుకోవలసిందిగా జాబు వ్రాశారు. అదే సమయంలో కాన్‌స్టాంటినోపుల్‌లో ఉన్న మతసన్యాసులతో నెస్టోరియస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయమని వారిని పురికొల్పారు. చివరకు ఇద్దరూ వారి వారి వాదాలతో అప్పటి సెలెస్టైన్ పాపుగారికి లేఖ వ్రాశారు. పోపుగారు సిరిల్‌గారి వాదనకు మద్దతిస్తూ నెస్టోరియసు బోధనలు ఆపివేసి సిరిల్ చెబుతున్న వేదాన్నే అనుసరించవలసిందిగా మందలించారు.

సిరిల్‌గారు నెస్టోరియసుకు క్రీస్తుశాస్త్ర సంగ్రహాన్ని మరియు 12 ఖండనలను లేఖలో జతపరచి అందు సంతకం పెట్టవలసిందిగా ఆదేశించారు. ఈ విధంగా వారి మధ్య బేధాభిప్రాయాలు మరింత పెరిగి సఖ్యత పడటానికి వీలు లేకుండా అలెగ్జాండ్రియా మరియు అంతియోకు పీఠాలు మారాయి.

## 8. ఎఫెసులో మొదటిసభ (431)

క్రీ.శ.431వ సంవత్సరములో శ్రీసభలో శాంతిని పునరుద్ధరించటానికి, తియోడోసియుస్ చక్రవర్తి మొదటి ఎఫెసు సభకు పిలుపునిచ్చారు. ఈ సభకు నెస్టోరియుస్ మరియు సిరిల్‌తో పాటు 200 మంది మేత్రాణులు హాజరైనారు. అంతియోకు నుండి నెస్టోరియస్‌కు మద్దతుదారుడు యోహాను మరియు రోము

నగర ప్రతినిధి బృందం ఇంకను రావలసి ఉండెను. సిరిల్‌గారు నెస్టోరియన్‌కు వ్రాసిన రెండవ లేఖతో పాటు నైసియా విశ్వాస సంగ్రహమును సమర్పించాడు. ఈ సభ సిరిల్ వ్రాసిన లేఖ నైసియా విశ్వాస ప్రమాణానికి అనుగుణంగా ఉందని అంగీకరించి, నెస్టోరియస్ బోధనలను ఖండించి తొలగించినది. మరియ సుతుడు, దేవుని కుమారుడు వేరు వేరు కాదు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తే మరియ కుమారునిగా జన్మించెను అని రూఢిగా చెప్పడం ఈ సభ యొక్క ప్రాముఖ్యత. కావున మరియను దేవుని తల్లిగా పిలువడం వేదాంతపరంగా సరియైనది. అనేక రాజకీయ సంక్షోభాల మధ్య క్రీస్తు సంబంధ సమస్య ఒకే రోజులో పరిష్కరింపబడినప్పటికి, మిగిలిన లోతైన వేదాంత సమస్యలన్నీ పరిష్కరింపబడలేదు. వాస్తవానికి ఇంకా పని చేయవలసి ఉన్నది. కొన్ని రోజుల తరువాత అంతియోకీయులు వచ్చి సిరిల్‌ను బహిష్కరించారు. ఈ సమయంలో పాపుగారి రోము ప్రతినిధి బృందం నెస్టోరియస్‌ను ఖండించడాన్ని ఆమోదించింది. ఈ గందరగోళానికి ముగింపు పెట్టడానికి, చక్రవర్తి సభను మూసివేసి, సిరిల్ మరియు నెస్టోరియస్‌లను చెరసాలలో వేయించారు. కాని కొన్ని నెలల తర్వాత సిరిల్ తిరిగి అలెగ్జాండ్రియాకు వచ్చాడు, నెస్టోరియస్ అంతియోకులోని తన మఠమునకు ప్రవాసం వెళ్లాడు. నేడు నెస్టోరియుస్ సాంప్రదాయక సిద్ధాంతం, యేసు మానవుడు మరియు వాక్కుల మధ్య ఉన్న నైతిక కలయికను బహిరంగముగా తిరస్కరించాడేకాని వ్యక్తిలో కాదు అని గుర్తించారు. నేడు పండితులు కూడా యేసుక్రీస్తు యొక్క దైవిక మరియు మానవ స్వభావాల మధ్య నిజమైన వ్యత్యాసాన్ని అవి మానవునిగా అవతరించిన దేవుని కుమారునిలో ఎలా కలిసి వున్నాయి అని స్పష్టంగా వివరించడంలో సిరిల్ కూడా విఫలమైనాడు అని గుర్తించారు.

## మొదటి ఎఫెసు సభ తర్వాత సంక్షోభం

ఆ తరువాత సంవత్సరాలలో అలెగ్జాండ్రియా మరియు అంతియోకుల మధ్య సఖ్యతను నెలకొల్పుటకు వేదాంత మరియు రాజకీయ ప్రయత్నాలు జరిగాయి. అంతియోకియులు 433వ సంవత్సరములో సఖ్యత సూత్రమును ప్రతిపాదించారు. సిరిల్ వారి ప్రతిపాదనను అంగీకరించాడు. దీని ఫలితముగా సిరిల్ క్రీస్తులో ఒక్క దైవ స్వభావం మాత్రమే ఉంది అనే తన పూర్వ నిర్ణయాన్ని మార్చుకొని,

యేసుక్రీస్తులో మానవ స్వభావము మరియు దైవస్వభావము పరిపూర్తిగా ఉన్నాయి అని ఒప్పుకున్నాడు. సిరిల్ తన తరువాతి (చివరి దశలో) జీవితములో రెండు సరిహద్దుల మీద పోరాడాడు: 1. నెస్టోరియనజానికి పితామహులుగా పరిగణింపబడిన డియోడర్ మరియు థియోడర్‌లతో నిరంతర పోరాటం, 2. తాను, ఒకే దైవిక వ్యక్తిలో రెండు స్వభావాలు ఉన్నాయి అని అంగీకరించడం వలన ఎఫెసులోని తన మద్దతుదారులే తీవ్ర వ్యతిరేకులు కావడం.

ఏదిఏమైనప్పటికి, అలెగ్జాంఢ్రియులకు మరియు అంతియోకియులకు మధ్య ఉన్న అనిశ్చిత సఖ్యతను, కాన్‌స్టాంటినోపుల్‌కు చెందిన అలెగ్జాంఢ్రియన్ సన్యాసి అయిన యుటికెస్, సఖ్యత సూత్రాన్ని తిరస్కరించి, సఖ్యతను విచ్ఛిన్నం చేశాడు. దీనికి బదులు యుటికెస్, క్రీస్తు మానవునిగా జన్మింపక మునుపు అతనిలో ద్వంద్వ స్వభావాలు కలవు, కాని మానవునిగ జన్మించిన తరువాత తనలో కేవలం దైవ స్వభావం మాత్రమే వున్నది అని బోధించాడు. దీనినే యుటికెనిమ్ అంటారు. కాన్‌స్టాంటినోపుల్‌కు ఆధారభూతుడైన ఫ్లావియన్, యుటికెస్‌ను ఖండించాడు. కాని అలెగ్జాంఢ్రియాకు ఆధారభూతుడైన డిస్కోరస్ అతనిని తిరిగి తీసుకొని వచ్చాడు. అలెగ్జాంఢ్రియులు వారికి వున్న పలుకుబడితో థియోడోసియస్ చక్రవర్తిని ప్రభావితం చేసి 449వ సంవత్సరములో ఎఫెసులో సమైఖ్య సదస్సుకు పిలుపునివ్వడంలో విజయవంతులైనారు. ఈ సమైఖ్య సదస్సు నందు మేత్రానులపై ఒత్తిడి తీసుకొని రావడం వలన వారు స్వతహాగా, నిష్పక్షపాతముగా వారికి ఇష్టం వచ్చిన వారిని ఎన్నుకోవడంలో విఫలమైనారు. దీని ప్రతిఫలముగా యుటికెనిజమ్ సమైక్య సదస్సు సమ్మతిని పొందింది. మరియు కాన్‌స్టాంటినోపుల్‌కు ఆధారభూతుడైన ఫ్లావియన్‌ను మరియు అంతియోకు మేత్రాణులను ఈ సదస్సు తృణీకరించింది. లియో ద గ్రేట్ పాపుగారు ఈ సదస్సును ఖండించి దీనిని దోపిడిగాంఢ్రుల సదస్సుగా పేర్కొన్నారు.

## 9. చాల్సెడన్ మొదటి మహాసభ (451)

లియో ద గ్రేట్ పాపుగారి అభ్యర్ధన ద్వారా మార్సియన్ చక్రవర్తి ఈ సభకు పిలుపునిచ్చారు. ఇది 4వ విశ్వవ్యాప్తమైన సభ. మానవునిగా జన్మించిన దేవుని

కుమారుడైన యేసు యొక్క ద్వంద్వ స్వభావాల రహస్యం గురించి వివిధ సంఘాలలో వున్న భిన్న అభిప్రాయాలను తొలగించి, సిద్ధాంత సామరస్యాన్ని నెలకొల్పి, ఒకే స్పష్టమైన సిద్ధాంతాన్ని బోధించడం ద్వారా సామ్రాజ్యంలో శాంతిని తీసుకొని రావడమే ఈ మహాసభ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. పాపుగారి అపోస్తోలిక విశ్వాస గంభీర లేఖ, ఒక ప్రక్క నెస్టోరియనిజంకు మరో ప్రక్క యుటికెనిజమ్ మరియు మోనోఫిజినిజంనకు వ్యతిరేకముగా క్రీస్తుతత్త్వ పత్రాలను చేయడంలో ఒక మార్గదర్శకముగా ఉపయోగపడుతుంది అని ఈ సభ గురువులు గుర్తించారు. 1. మానవునిగా జన్మించిన దేవుని కుమారుడైన యేసు స్వభావాలను విభజించుటకు ప్రయత్నించిన వారిని మరియు ఇద్దరు వ్యక్తులుగా యేసును బోధించే నెస్టోరియనిజంను ఈ సభ వ్యతిరేకించినది. 2.క్రీస్తు ద్వంద్వ స్వభావాలను ఒకే దైవిక స్వభావంగా కలిపివేసిన మోనోఫిజిసిజంను వ్యతిరేకించినది. 3.మానవునిగా జన్మించినపుడు క్రీస్తు మన స్వభావమునకు భిన్నమైన స్వభావమును పొందాడు అను ఏరియనిజం ప్రతిపాదనలను ఈ సభ ఖండించినది. 4.క్రీస్తు జననమునకు ముందు రెండు స్వభావాలను కలిగి ఉన్నాడు, జన్మించిన తర్వాత కేవలం దైవిక స్వభావం మాత్రమే కలిగియున్నాడు అను ఎంటికానిజమ్ చెప్పే పురాణమును కూడా ఈ సభ నిరాకరించినది.

## చాల్సెడొనియన్ నిర్వచనం

దేవుని కుమారుడును మన ప్రభువైన యేసుక్రీస్తు దైవత్వములో పరిపూర్ణుడు అయినట్లే మానవతత్వంలోను పరిపూర్ణుడు, ఇతడు హేతుబద్ధమైన ఆత్మ శరీరములు కలిగిన నిజదేవుడు మరియు నిజమానవుడు, తండ్రితో దైవత్వములో మరియు మనతో మానవ స్వభావములో వున్నాడు, పాపము మినహా అన్నింటిలో అతడు మనవంటివాడు అని మేము విశ్వసిస్తున్నాము అని మేత్రానులు ఏకగ్రీవముగా బోధించారు. ఇతడు యుగయుగములకు పూర్వమే పిత నుండి దేవునిగా మరియు కడపటి రోజులలో మన కొరకు రక్షణార్థం, దేవుని తల్లి అయిన కన్యమరియ ద్వారా మానవునిగా జన్మించెను.

దేవుని కుమారుడును మన ప్రభువైన యేసుక్రీస్తుని ద్వంద్వ స్వభావాలను ఎటువంటి మార్పులు మరియు విభేదాలు లేకుండా మేము విశ్వసిస్తున్నాము. ఈ రెండు స్వభావాల మధ్య వ్యత్యాసం వారి కలయిక ద్వారా రద్దు చేయబడలేదు కాని ప్రతి స్వభావానికి వ్యక్తిగత గుణం కనిపిస్తుంది. ఆయన ఇద్దరు వ్యక్తులుగా విభజింపబడలేదు. ఈయన దేవుని ఏకైక కుమారుడు, వాక్కు అయిన దేవుడు, గతమున ప్రవక్తలు ఆ తర్వాత స్వయముగా ఆయనే మనకు బోధించిన ప్రభువైన యేసుక్రీస్తు. ఇతడు తండ్రికి చిహ్నంగా మనకు అందజేయబడినాడు.

చాల్సెడొనియన్ నిర్వచనాన్ని సంక్షిప్త రూపంలో చెప్పాలంటే, యేసుక్రీస్తు నిజమైన దేవుడు మరియు నిజమైన మానవుడు. అతని దైవిక మరియు మానవ స్వభావాలు ఒకకే దైవిక వ్యక్తిలో ఎటువంటి బేధ విబేధాలు లేకుండా ఏకమై ఉన్నాయి.

ఈ సమావేశమునకు హాజరైన గురువులు నైసియా విశ్వాస ప్రమాణమును మరియు అపోస్తోలిక విశ్వాసమును పూర్తిగా అర్థం చేసుకొనుటకు తగినదిగా భావించిన కాన్‌స్టాంటినోపుల్‌ను ఆధారముగా తీసుకొని ఈ నిర్వచనమును సిద్ధం చేశారు. ఈ నూతన నిర్వచనాన్ని ప్రవేశపెట్టడానికి గల కారణం: ఇంతకు ముందున్న విశ్వాస ప్రమాణాలను మెరుగుపచుటకు కాదు కానీ మత విరోధ సిద్ధాంతాలను దృష్టియందు ఉంచుకొని నైసిన్-కాన్‌స్టాన్‌టినోపొలిటన్ విశ్వాస ప్రమాణం ప్రకారం క్రీస్తుతత్వ, త్రియేకత్వ మరియు రక్షణ శాస్త్ర అర్థమును స్పష్టం చేయుటకు అతడు శరీరం దాల్చి మానవుడాయెను.

## ఆలోచనల సంధానము

అలెగ్జాండ్రియులలో మరియు అంతియోకియులలో క్రీస్తు తత్త్వమునకు అనుకూలముగా వున్న ఆలోచనలు చాల్సెడొనియన్ నిర్వచనంలో మిళితం చేయబడినవి. మానవునిగా జన్మించిన దేవుని కుమారుని ఏకత్వంను అలెగ్జాండ్రియులు అంతియోకియుల క్రీస్తుతత్త్వమును "ప్రొసొపాన్"గాను మరియు అలెగ్జాండ్రియుల క్రీస్తు భావనను దైవమానవ స్వభావాలను ఐక్యముగా ఈ సభ గురువులు పరిగణించారు.

ఈ విధముగా ఈ సభ దేవుని కుమారుడు మరియు మానవుడు అయిన యేసుక్రీస్తు ఒక్కడే అని తెలియజేసింది. కావున అతడు నిజమైన దేవుడు మరియు నిజమైన మానవుడు. క్రీస్తు ద్వంద్వ స్వభావాలకు అంతియోకీయులు ఇచ్చిన ప్రాధాన్యతను ఈ సభ పునరావృతం చేసినది. దేవుని కుమారుడు (శాశ్వత వాక్కు) యుగయుగములకు పూర్వమే తండ్రి నుండి జన్మించినవాడు (ఇతని స్వభావము దైవికమైనది కావున ఇతడు దేవుడు), కన్యమరియ నుండి మానవ స్వభావములో జన్మించెను (కావున నిజమానవుడు) మొదలగు క్రీస్తు జనన రహస్యముల ద్వారా ఈ ద్వంద్వ స్వభావాల సమస్యలు పుడుతున్నాయి. అనగా యేసుక్రీస్తు తన దైవత్వములో తండ్రితో ఒకటిగా ఉన్నాడు (నిజ దేవుడు), మరియు తన మానవ స్వభావములో మనతో ఏకమైయున్నాడు (నిజ మానవుడు).

క్రీస్తులో ద్వంద్వ స్వభావాలు ఉన్నాయి అన్న వాస్తవం ఎప్పుడు అణచి వేయబడలేదు. చాల్సెడన్ సభకు ముందు, మానవునిగా జన్మించక పూర్వము క్రీస్తుకు రెండు స్వభావాలు వేరువేరుగా ఉన్నాయి. మానవుడిగా జన్మించడములో ఆ రెండు స్వభావాలు ఒకటిగా మిళితం చేయబడినవి అని యుటికెస్ బోధించాడు. యుటికేనిజమ్‌కు వ్యతిరేకముగా ఈ సభ క్రీస్తుని ద్వంద్వ స్వభావాలలో ఎటువంటి మార్పులుకాని, గందరగోళం కాని లేవని ప్రకటించినది. అదే విధంగా నెస్టోరియనిజంకు వ్యతిరేకముగా, ఈ ద్వంద్వ స్వభావాలలో ఎటువంటి విభేదాలు లేవని కూడా ప్రకటించినది. మానవునిగా జన్మించిన దేవుని కుమారుడైన యేసుక్రీస్తు రెండు స్వభావాలు కలిగిన ఒకే దైవిక వ్యక్తి అనునది క్రైస్తవములో ప్రధాన బోధనగా చాల్సెడొనియన్ సభ బోధించినది. ఈ విధంగా క్రీస్తుని గురించి చెప్పడంలో చాల్సెడియన్ సభ తన విలువైన సేవలను అందించినది. ఈ విధంగా చాల్సెడయన్ సభ క్రీస్తును ఒక అధికారిక మరియు ప్రామాణిక పదజాలంతో నిర్వచించినది. తద్వారా క్రీస్తు ఒకే ఒక వ్యక్తి కాని అతనిలో మానవ మరియు దైవ స్వభావాలు వున్నాయి. మానవునిగా అవతరించిన దేవుని కుమారుడైన క్రీస్తు సంపూర్ణముగా మానవుడు, ఎందుకంటే మానవులకు ఉండవలసిన అన్ని ముఖ్యమైన లక్షణాలు అతనిలో ఉన్నాయి. మన మానవజాతిలోనికి అతని ప్రేమ సంపన్నుడు మానవ స్వభావములో అవతరించాడు. అతడు పాపము మినహా అన్నింటను మనవంటివాడే.

ఒకవేళ దేవుని కుమారుడు మానవునిగా అవతరించే సమయంలో తనను తాను కన్య మరియ నుండి జన్మించిన మరో మానవునితో ఐక్యం చేసుకుని ఉంటే, అతడు వాస్తవముగా మానవునిగా జన్మించినట్లు కాదు (యోహాను 1:14). అటువంటి పరిస్థితులలో ఆయన నిజంగా మానవునిగా మారలేదు మరియు మనలాంటి అవకాశములు మరియు పరిమితులు అతనిలో లేవు (ఫిలిప్పీ 2:7–8). మరి దేవుని శాశ్వతపుత్రుడైన దైవిక వ్యక్తిని మరియు మరియ కుమారుడైన మానవుని ఐక్యం చేస్తున్నవి. యోహాను సువార్త 1:14లో చెప్పబడినది ఇది కాదు. ఈ స్థితిలో దేవుని కుమారుడు మరియు మరియ కుమారుడు సమానులు కారు. ఇలా ఇద్దరు కుమారులు అను సిద్ధాంతం బైబిల్ గ్రంథ వాస్తవాలను త్రోసిపుచ్చుతుంది. చాలావరకు అది నెస్టోరియనిజంలాగా క్రీస్తుని, దైవకుమారునికి ఆలయంగానో లేదా దేవుని ఆత్మతో నింపబడిన ఒక వ్యక్తిగానో చూపుతున్నది.

## భిన్నతత్వ సంగమం (*Hypostatic Union)*

మనుష్యవతారం ద్వారా దేవుని యొక్క కుమారుడు మానవ స్వభావాన్ని పొందారు. ఈ కలయికను చాల్సిడన్ సభ భిన్నతత్వ సంగమంగా నిర్వచించింది. దీని అర్థం ఏమిటంటే, ఒకే వ్యక్తిలో ఉన్న రెండు స్వభావాలు మరియు భిన్నతత్వ సంగమం అనే ఈ రెండు అంశాలు సమానార్థకమైనవి. కాబట్టి, ఒక దైవికమైన వ్యక్తికి తన దైవ స్వభావంతో మనుష్యావతారం ద్వారా మానవ స్వభావాన్ని సంతరించుకొనే వ్యక్తిగత కలయికను “భిన్న తత్వ సంగమం” అని అంటారు. ఈ స్వభావాన్ని నిత్యుడైన తన తండ్రి వద్ద నుండి పవిత్రాత్మ నుండి పొంది యున్నాడు. మానవ రూపం దాల్చి దైవ ప్రక్రియగ “భిన్నతత్వ సంగమం” సూచిస్తుంది. ఈ క్రియ దేవుని యొక్క కుమారుడికి మానవ స్వభావాన్ని జతచేసే ఒక సత్యమైన ప్రక్రియకు దారితీసింది. దీని ద్వారా దైవకుమారుడు తన రెండు స్వభావాలతో మానవునిగ జీవింపవచ్చును. మరో విధంగా దీనిని చెప్పాలంటే మనుస్యావతార ప్రక్రియ ద్వారా త్రిత్వంలోని రెండవ వ్యక్తియైన కుమారుడు (శాశ్వతమైన భగవద్వాక్యం) తన స్వభావాన్నే ఒక మానవ రూపంలాగా మలచి కాలానుగుణంగా మనిషిలాగా జీవించారు. కాని తన మానవ స్వభావం మన మాదిరిగా జీవింపదు కాని తన శాశ్వత కుమారుడైన దైవ వ్యక్తిత్వం వల్ల జీవిస్తుంది.

ఆద్యంతము నుండి సంతరించుకున్న దైవస్వరూపంతో పాటు మనిషి యొక్క ఘనమైన స్వభావికములను పొందుకొని మన వలె మనలో ఒకరిలా మారారు, కాని మనకు అభిన్నముగా ఆయన మారలేదు.

“భిన్నతత్వ సంగమం” అనేది ఒక ఇద్దరి వ్యక్తుల మధ్య సంభవించే ఒక నైతిక కలయికగాని, ఆధ్యాత్మిక కలయిక వంటిది గాని కాదు. అదేవిధంగా రెండు సేంద్రీయ స్వభావాల వల్ల వచ్చే సంకర స్వభావం వంటిది కూడా కాదు. జీవకణాల మార్పువల్ల ఉత్పత్తియైన ఫలం వంటిదో లేదా హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ వాయువుల రసాయన చర్య ద్వారా ఉత్పత్తిఅయ్యే నీటి మాలిక్యూల్ వంటిది కాదు. ఈ “భిన్నతత్వ సంగమం” దీనికి భిన్నంగా మనకు తెలియపరచబడింది ఏమిటంటే ‘మనుష్యావతారం ద్వారా దైవ వ్యక్తిత్వం మానవ స్వభావం ఒకటిగా మారాయి” అని. అందుకనే యేసుని మానవ స్వభావంలో దేవుని కుమారుని దైవస్వభావం తన వంటిదై నివసిస్తుంది. మరియు ఈ దైవ కుమారుడే తాను పొందుకున్న ఈ మానవ స్వభావం ద్వారా చారిత్రాత్మకంగా, కాలానుగుణంగా నిజమైన దేవునిలా వుంటూనే, నిజమైన మనిషిగా మారారు.

యేసుప్రభుని మానవత్వం, వ్యక్తిగతంగా, భిన్నతత్వ సంగమంగా దైవకుమారునితో కాలంలోను, మానవపరంగా ఏకమయింది. దీని అర్ధం ఏమిటంటే మానవ స్వేచ్ఛ మరియు మానవ ఆత్మజ్ఞతతో పాటు ఇతర మానవ సుగుణాలతో ప్రభువు నింపబడ్డారు. సాక్షాత్తు యేసుక్రీస్తు దైవకుమారుడే కాబట్టి అతని ద్వారా, అతనిలో, అతని నిండా మానవ స్వభావం నింపబడింది. అయినప్పటికి ఆయన పరిపూర్తిగా మానవుడే. ఈ విధముగానే దేవుడు మనకు అంతుపట్టని రహస్యము ద్వారా తనను తాను సంపూర్తిగా యేసుక్రీస్తు రూపంలో మానవులకు దేవునిగా వ్యక్తపరిచారు. అందుకనే యేసులో మనం దేవుడు ఎవరు? అనేది తెలుసుకొంటాం. ఆయన మానవాళికి దేవుడు, సత్యముగా, సంపూర్తిగా మనతో వాసము చేసేవారు.

### స్వభావాల వినిమయం

మొదటి చాల్సడన్‌సభ ఏర్పరిచిన భిన్నతత్వ సంగమ ఫలితార్ధమే ఈ స్వభావాల వినిమయం. ఇది ఇలా ఉన్నప్పటికి చాల్సడన్ సభకు ముందే నూతన నిబంధన

రచనల ప్రారంభంలోను, దైవార్చన ద్వారా, పిత్రాదుల వేద పాండిత్యంలో క్రీస్తు తత్వానికి చెందిన వివరము మొదలుపెట్టబడింది. ఈ విశ్లేషణలో స్వభావాల వినిమయం, దైవ మానవ స్వభావాల క్రియలు యేసుక్రీస్తుకు అన్వయించబడ్డాయి. ఎందుకంటే క్రీస్తుప్రభువు రెండు స్వభావాల కలయికతో నిజమైన దేవునిగాను, నిజమైన మానవునిగాను ఒకే విధంగా ఒకే మాదిరిగా ఉన్నారు. అందుకనే ప్రభువు గురించి ఇలా చెప్పవచ్చు: దైవకుమారుడు, శ్రమలనుభవించి సిలువ మీద మరణించాడని; దేవుడు ఒక కుమారుడుగా, దైవవాక్కుగా, ఒక బాలునివలె మారాడని, నజరేయుడైన యేసు సాక్షాత్తు దేవుని కుమారుడని, ఈ నజరేతు ప్రవక్త దేవుడే అని, నిత్యుడైన దైవకుమారుడు మరియమాతను తల్లిగా పొందారని, మరియ దేవుని తల్లి అని, చిన్నారి బాలయేసు, దైవకుమారుడు ఒక్కరే మరియు ఒకే విధమైనవారు అని. ఈ విధముగా ప్రామాణికమైన క్రీస్తుతత్వానికి మరియతల్లి దివ్య మాతృత్వాన్ని అంగీకరించడం ఒక సూచికగా మారింది.

## 10. రెండవ కాన్స్టంట్నోపుల్ సభ (క్రీ.శ.533)

అంతియోకు మరియు అలెగ్జాండ్రియా సభల గొప్ప ప్రమాణాలను తీసుకున్నప్పటికి చాల్సడన్ సభ కోరుకున్న ఐకమత్యాన్ని, శాంతిని తిరుసభకు తన రాజ్యానికి తీసుకురాలేకపోయింది. ఈ ప్రయాస సభ తర్వాత కూడ కొనసాగింది. ముఖ్యంగా పీఠాధిపతుల ద్వారా కాకుండా మఠవాసుల ద్వారా కొనసాగుతుంది. మఠవాసులు తర్కించడం ద్వారా కాకుండ స్లొగన్స్ ద్వారా కొనసాగించారు. నెస్టోరియన్లు, రెండు స్వభావాల కలయిక అయిన భిన్నతత్వ సంగమాన్ని భంగపరిచారు. కాని చాల్సడన్ సభ ప్రభోదించిన దైవకుమారుడు, మానవరూపంలో ఏకమైన వ్యక్తిగత సంగమాన్ని వ్యతిరేకించలేదు. ముఖ్యముగా ఏక స్వభావ వాదము క్రీస్తుని మానవ స్వభావాన్ని అంగీకరిస్తూనే, ఆయన మానవ చిత్తాన్ని, మానవ క్రియను నిరాకరించింది. క్రీస్తుకు దైవచిత్తం (ఒకటియే అనువాదము) మరియు దైవచర్య మాత్రమే ఉన్నాయని వీటి ద్వారానే తన నిర్ణయాలు, పనులు దైవికముగా ఉండేవని ఏక స్వభావ వాదము చెప్పింది. ఈ విధమైన ఏక స్వభావ వాదము చాలామంది మన్ననలను పొందింది. ముఖ్యంగా ఏక స్వభావవాదము పట్ల పెరుగుతున్న అమితత్వాన్ని తగ్గించి మరియు నెస్టోరియన్ అభివాదాలకు

వ్యతిరేకంగా యేసుప్రభువు ఏక స్వభావం కలవాడని పిత్రాదుయైన కాన్స్టాంటినోపుల్ యొక్క సెర్జియస్ ఏక స్వభావవాదానికి సమ్మతి ఇచ్చారు. కాబట్టి చాల్సడన్ సభ తరువాత సంభవించిన ఈ ఆంతరాలను సరిచేయడానికి క్రీ.పూ. 533లో జష్టినియన్ చక్రవర్తి రెండవ కాన్స్టంట్నోపుల్ సభను ఏర్పరిచారు. ఈయన ఏకస్వభావ వాదమునకు మద్దతు పలికేవారు. ఈ సభ నెష్టోరియనిజంకున్న వ్యతిరేకతను మరల ప్రతిపాదించింది. సభ యొక్క ప్రతిపాదనలు ఏకస్వభావ వాదమునకు అనుకూలంగా ఉన్నప్పటికి, పాపుగారి ఆలోచనలకు సుముఖంగా లేనప్పటికి, సభ యొక్క అధిక్షేపణలు, సభపూర్తి అయిన తరువాత 554 ఎ.డి.లో రాయబడిన రెండవ రాజ్యాంగం అనే పత్రం ద్వారా విజిలియుస్ పాపుగారు నిర్ధారించారు.

## 11. మూడవ కాన్స్టంట్నోపుల్ సభ (681 సి.ఈ.)

యేసుక్రీస్తుని సంపూర్ణ మానవత్వాన్ని నిర్వచించడంలో మొదటి చాల్సడన్ సభ (451). క్రీస్తుని మానవ సంకల్పాన్ని, పనిని నొక్కి చెప్పినప్పటికి తన తండ్రియైన దేవుని రక్షణ పరిచర్యలో తన్ను తాను అర్పించిన తత్వాన్ని, తన స్వేచ్ఛని సంపూర్తిగా తెలియపరచలేకపోయింది. ఇది ఇలా ఉండగా ఒకటియే అనువాదము మరియు ఏకచర్య అనే కథోలిక సిద్ధాంత వ్యతిరేకులు క్రీస్తుని మానవ స్వేచ్ఛ మానవునిది కాదని తాను స్వతహాగా చేసిన నిర్ణయాలు, పనులు అని వ్యతిరేకతను తెలియజేసాయి. అందుకనే ఆయనలో ఉన్న ఈ మానవ స్వభావ అంశము ఖచ్చితముగా నిర్వచించబడవలసిన అంశముగా మారింది. ఈ పనిని అగాతో పాపుగారి పూర్తి సమ్మతితో నాల్గవ కాన్స్టంటైన్ చక్రవర్తి ఏర్పరచిన మూడవ కాన్స్టంట్నోపుల్ సభలో పరిపూర్తి చేసారు. ఈ సభ ఒక విశ్వాస ప్రమాణాన్ని నిర్ధారించి, ఏక స్వభావ వాదనకు, ఏకచర్యకు వ్యతిరేకంగా ఒక దైవశాపాన్ని పెట్టింది. ఆ ప్రమాణములోని ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా ఇవ్వబడినవి.

“ఈ విధముగ మేము, పిత్రాదుల ప్రభోదాన్ని అనుకరించి, అతనిలో రెండు సహజ సంకల్ప శక్తులు లేదా చిత్తాలు మరియు రెండు సహజ ప్రక్రియలు, విభజన లేకుండ, మార్పులేకుండ, వేరుగా ఉండకుండా, తికమకలు లేకుండా

ఉన్నాయి అని. భక్తిహీనత కల్గిన కతోలిక సిద్ధాంత వ్యతిరిక్తులు చెప్పినట్లు ఈ రెండు సహజ సంకల్పశక్తులు ఏవిధముగన ఒక దానికి ఒకటి వ్యతిరేకం కాదు; కాని ఆయన మానవ సంకల్పం మాత్రం విధేయమయినదేకాని అతని దైవికమైన మరియు శక్తిగల తన సంకల్పానికి సహకరిస్తుందేగాని వ్యతిరేకతను చూపడంగాని అడ్డుపడటంకాని చేయదు".

దేవునికి సంబంధించిన విషయాలను క్లుప్తంగా తెలుపగలవాడు, ప్రజ్ఞుడు అయినటువంటి లియోగారు తెలిపిన విధమున: "రెండు స్వభావాలు కూడా తమ పనిని ఒక దానితో ఒకటి సహవాసం చేస్తూనే నిర్వర్తిస్తాయని", అదే విధంగా సత్యస్వరూపియైన యేసుక్రీస్తులో రెండు సహజ దైవసంకల్పాలు, విభజన లేకుండ, మార్పు లేకుండా, వేరుగా ఉండకుండా, తికమక లేకుండా వున్నామని మనం మహిమోపేతంగా ప్రకటిస్తాం.

క్రీస్తుయొక్క దైవమానవ సంకల్పాలు మరియు క్రియల మధ్య ఉన్న సంబంధాన్ని వివరించడానికి చాల్సడన్ ప్రకటనలో నిర్వచించిన "క్రీస్తుయొక్క దైవమానవ సంబంధం వల్ల కలిగిన గొప్ప సుగుణాలు ఇక్కడ అన్వయించబడ్డాయి. కాని ఇలా ప్రతిపాదించడం యొక్క ఫలితార్ధం "క్రీస్తు యొక్క రెండు స్వభావాలను వేరుచేయడం కాదు. క్రీస్తుని యొక్క మానవ సంకల్పం దైవసంకల్పంతో నైతికముగా దాసోహం అయిందని అవధారణము చేయడమేకాకుండా అతని మానవ సంకల్పం సాక్షాత్తు దైవకుమారుడిదే అని రూఢి చేయబడింది. మానవ సంకల్పం దైవత్వానికి చెందడం ద్వారా క్రీస్తులో ద్వైవిధ్యము, ద్వంద స్వభావాలకు తావులేకుండా చేయబడింది. ఈ ప్రభోదం ద్వారానే, ఈ సభ మానవ స్వేచ్ఛ క్రీస్తు యొక్క మానవ స్వభావంలో అత్యంత ప్రముఖమైంది అని ప్రస్తుత ప్రజలకు తెలియజేసింది. ఈ స్వేచ్ఛే లేకుండా ఉంటే యేసుక్రీస్తు నిజమైన మనిషిని చేసే ఈ తత్వాన్ని కోల్పోయి ఉండేవాడు. అదే విధము స్వతహాగా నిర్ణయాలు తీసుకోవడం, స్వేచ్ఛపరమైన నిర్ణయాల ద్వారా, ప్రబోధము కోల్పోయి ఉండేవాడు. ఇదే కాకుండ, క్రీస్తు యొక్క మానవ సంకల్పాన్ని వివరించడం ద్వారా మూడవ కాన్స్టాంట్నోపుల్ సభ మనకు ఒక సత్తావాద పునాదిని రక్షణ శాస్త్ర ప్రబోధాన్ని అందించింది. ఆ

ప్రభోదం ఏమిటంటే మన రక్షణం దేవుని యొక్క ఉచిత బహుమతి అయినప్పటికి, మానవ జాతి మొత్తం ఒక మానవుని ద్వారా రక్షింపబడిందని, ఇంకా సంక్షిప్తంగా చెప్పాలంటే మనుష్యావతారమెత్తిన దైవకుమారుడైనటువంటి యేసుక్రీస్తు స్వతహాగా చేసిన పనుల ద్వారా మనం రక్షింపబడ్డామని తెలియజేయబడింది. మూడవ కాన్‌స్టంట్‌నోపుల్ సభ ద్వారా ప్రతిపాదించిన ఈ ప్రకటనల వల్ల అత్యంత ముఖ్యమైన క్రీస్తుతో పరమ రహస్యాలు, శ్రేష్టమైన సిద్ధాంత తత్వాన్ని సంతరించుకొని మరియు క్రైస్తవ సంపదగ మారాయి. ఇవన్ని కూడా క్రీస్తుతత్వానికి సంబంధించిన విషయాలు నిర్భంధరణలకు, కతోలిక సిద్ధాంత వ్యతిరిక్తతకు దారితీయకుండా కాపాడే త్రోవచూపే మార్గాలు మరియు మున్ముందు తిరుసభ తన విశ్వాస దృక్పథంతో క్రీస్తు పరమ రహస్యాన్ని లోతుగా అర్థం చేసుకుని ప్రతిపాదించడానికి ఒక దిక్సూచిలా పని చేస్తుంది.

## 12. సంగ్రహమైన ముగింపు

రహస్యమైన మనుష్యావతార ప్రక్రియ ద్వారా, దేవుడు మానవునిగా మారాడు. శాశ్వతుడైన దైవకుమారుడు ఎప్పుడైతె నజరేయుడైన యేసులా మానవ రూపం దాల్చారో దేవునికి మానవజాతితో వున్న పురోగతి సమైక్యత ఒక శ్రేష్టమైన క్రొత్త దశ ప్రారంభమయింది. నజరేయుడైన యేసు కేవలం దేవుని యొక్క మనిషి మాత్రమే లేదా దేవుడు తనలో ఉన్నాడని అనడం సరికాదు అని మనుష్యావతార సిద్ధాంతం తెలియజేస్తుంది. మానవజాతితో దేవునికున్న పరిపూర్తి సమైక్యత అనే తర్కానికి నిజంగా దేవుడు నిజంగా మానవుడు అయినటువంటి యేసులో ఒకే వ్యక్తి ఉన్నాడన్న సంగతి అవసరం. మనవలే, మనకున్న వాటినన్నింటిని దేవుడు తీసుకొనకపోతే దేవుడు మానవజాతితో ఇంతక సంపూర్తి సన్నిహితతో ఉండేవాడు కాదేమో. మానవజాతితో ఇంత సంపూర్తి సన్నిహితతో ఉండేవాడు కాదేమో. మరోప్రక్క, యేసుక్రీస్తు వాస్తవంగ, సంపూర్తిగా దేవుడు కాకపోయుంటే, యేసుక్రీస్తు అర్పించిన ఆత్మర్పణ బలిలో మనం దేవున్ని సంపూర్తిగా పొందుకునేవాళ్లం కాదేమో.

మన రక్షణకు ఈ భిన్నతత్వ సంగమం అనేది ఖచ్చితమైన ఆవశ్యకత. ఎందుకంటే ఈ సంగమం లేకుంటే దేవుడు మనతో ఈ సంపూర్తి సమైఖ్యతను అంగీకరించకపోయి ఉండేవాడేమో లేదా దేవునికి మానవునికి మధ్య ఈ పరిపూర్తి వినిమయం జరిగి ఉండెడిది కాదేమో. అందువల్లనే దేవుడు యేసుప్రభువు ద్వారా తనను తాను సంపూర్తిగా మానవులకు మన విధముననే వ్యక్తపరిచారు. సిలువ వేయబడిన క్రీస్తు, దేవుడైతేనే తప్పా దేవుడు మానవజాతితో సంపూర్తి సమైక్యతను సంతరించుకొని ఉండకపోయేవాడని ఈ భిన్నతత్వ సంగమం తెలియజేస్తుంది. ఎందుకంటే దేవుడు తప్ప మరెవరు కూడా దేవున్ని మానవజాతికి ఎరుకపరచలేరు కాబట్టి. అందుకనే క్రీస్తు దేవుడైఉండాలి మరియు అదే సమయంలో నిజమైన మానవుడైయుండాలి. ఇదియే క్రీస్తు నెరవేర్చిన రక్షణ పరమార్ధం. ఒకే వ్యక్తియైన క్రీస్తుప్రభువు. మనుష్యావారమెత్తిన దైవకుమారుడు, వాస్తవముగా దేవుడు మానవుడు మరియు అతనిలో దేవుని యొక్క ఉనికి మానవ విధమున మన కోసం ఉన్నది. దేవుని యొక్క శాశ్వతమైన వాక్కుయైన ఇతడు తండ్రియైన దేవుని సొంత స్వరూప ప్రతీక. జీవవాక్కు నిత్యవాక్కుయైన దేవుడు. తన స్వభావం ద్వారా తనో తాను ఎప్పుడు ఉండరు, కాని దేవుని నుండి వస్తారు అందుకనే మనం వినతులం కావాలి. యేసుక్రీస్తు అంటే పరుల కోసం, సర్వసృష్టి కోసం అంకితం అని అర్ధం. దీనినే ద్వితీయ వాటికన్ మహాసభ ఈ క్రింది విధంగా ప్రతిపాదించింది: దేవుని వాక్కు వలనే సమస్తము కలిగెను. తన ద్వారా ఆకృతి నొందిన మానవుల రూపురేఖలతో తిరిగి తానే మానవుడిగా అవతరించాడు. తన మనుజావతారం ద్వారానే దైవకుమారుడు, మానవులందరినీ రక్షించగలిగాడు, యావత్ లౌకిక ప్రపంచానికి తానే ఏకైక ప్రతినిధిగా నిలిచాడు. అంతేకాదు మనుజావతారుడైన క్రీస్తుప్రభువే కేంద్రబిందువుగా మానవ చరిత్ర పరిభ్రమిస్తుంటుంది. మానవ చరిత్రకు ఆరంభమూ, అంతిమ గ్యము ఆయనే; మానవాంతరంగాలను ఆనందమయం గావించగలవాడు. తరతరాల మానవుల ఆశలను ఆశయాలను నెరవేర్చగలవాడు – క్రీస్తుప్రభువు ఒక్కడే (జి.యస్.45).

❀ ❀ ❀ ❀

# Bibliography

(Books Consulted)

Ratzinger Joseph Pope Benedict XVI, *Jesus of Nazareth*, 2 volumes (Ignatius Press, San Franciso 2007 & 2011).

Gronchi Maurizio, *Jesus Christ* (Urbaniana University Press, Rome, 2013).

Fulton J. Sheen, *Life of Christ* (Asian Trading Corporation, Bangalore 2009).

John P. Galvin, *Systematic Theology – Roman Catholic Perspective*, 2 volumes (Minneapolis, 1991).

Mark Allan Powel, *Who do you say that I am*? (West Minister, 1999).

Gerhard Lohfink, *Jesus of Nazareth* (Minnesota, 2014)

Article from *International Theological Commission*, 1985 – on "The Consciousness of Christ Concerning Himself and His Mission".

❁ ❁ ❁ ❁

ఈ సంచిక అంశాలను అందించిన వారు

# ద్వితీయ సంవత్సర గురువిద్యార్థులు


బ్రదర్ ఎ. వినోద్ కుమార్


బ్రదర్ ఎ. ప్రణీత్


బ్రదర్ జి. అనుకిరణ్


బ్రదర్ జె. నవీన్


బ్రదర్ కె. రాజశేఖర్


బ్రదర్ కె. ప్రభాకర్


బ్రదర్ యం. శ్రావణ్


బ్రదర్ ఎన్. సురేష్


బ్రదర్ పి. హృదయరాజు


బ్రదర్ యస్. ప్రిన్స్ క్జేవియర్


బ్రదర్ యస్. విమల రాజు


బ్రదర్ యస్. ప్రకాశ్


బ్రదర్ యస్. విన్సంట్ రాజు


బ్రదర్ టి. రాజీవ్


బ్రదర్ వి. బాలరాజు


బ్రదర్ వై. బాలయేసు




**భక్త యోహాను ప్రచురణలు**

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ : 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
www.stjohnseminaryhyd.org

*Holycrossprinters 9848145417*